ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
7-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 97 పేజీలు: 16 వెల: 6.50

ఎన్డీఏతోనే రాష్ట్ర అభివృద్ధి: ప్రధాని 2లో

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగిస్తాం: రాహుల్ 5లో




# అవినీతి ఊబిలో ఆంధ్ర





రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరి గ్రామంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ, సభకు హాజరైన అశేష జనసందోహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 6, ప్రభాతవార్త :** ఐదేళ్ల క్రితం వరకు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అవినీతిలో కూరుకుపోయిందని ప్రధాని మోడీ ఎపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్డీఏ కూటమితో ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరి గ్రామంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో మోడీ పాల్గొని ప్రసంగించారు. ముందుగా ప్రధాని మోడీ నా ఆంధ్రా కుటుంబ సభ్యులకు నమస్కారాలంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్లాలోని ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులతో ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రధాని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుమారు లక్షలాది మంది ప్రజలతో నిండిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా, వైద్య ఇతర మౌలిక రంగాల్లో వేల కోట్ల రూపాయలు అందించామని అయితే వైసిపి ప్రభుత్వం కేంద్ర నిధులను దారి మళ్లించిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని సహజ వనరులను దోచుకున్నారని మూడు రాజధానుల పేరిట ఒక్క రాజధానిని కూడా నిర్మించలేకపోయారని, సంపూర్ణ మద్యనిషేధం పేరుతో వేలకోట్ల రూపాయలు దోచుకు >>2

ఐదేళ్లుగా అందించిన వేలకోట్ల నిధులను దారిమళ్లించిన వైసిపి సర్కార్

పోలవరానికి రూ.15వేల కోట్లు ఇచ్చినా ప్రాజెక్టును ఆపేసిన ప్రభుత్వం

13న రాష్ట్రంలో కొత్త అధ్యాయం మొదలు

రాష్ట్రానికి డబుల్ ఇంజన్ సర్కార్ అవసరం

'నా ఆంధ్ర కుటుంబసభ్యులకు నమస్కారా'లంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని

జూన్ 4 తర్వాత ఎపిలో ఇక సమస్యలుండవు: పవన్



## కొత్త డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా

తక్షణమే విధుల్లో చేరాలని సిఇసి ఆదేశం

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కొత్త డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తాను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది.ఆయన తక్షణం విధుల్లో చేరాలని ఆదేశించింది.ఇందుకు వీలుగా ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి ఆదేశాలను జారీ చేసింది.దీంతో హరీష్‌కుమార్ గుప్తా సోమవారం మధ్యాహ్నామే విధులు చేపట్టారు. ఎన్నికల విధులు, శాంతి భద్రతలకు భంగం కలుగకుండా >>2

## పోలింగ్ అయ్యేదాకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వొద్దు

ప్రభుత్వానికి ఇసి ఆదేశం

**విజయవాడ,మే6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికలు పూర్తయ్యే వరకు రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ నిధులు విడుదల చేయవద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.2023 ఖరీఫ్ సీజన్‌లో కరువు కారణంగా 6,95,897 మందిరైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని వ్యవసాయ ,ఉద్యాన శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదలిచ్చాయి, సీఎస్ జవహర్‌రెడ్డి అధ్యక్షన జరిగిన స్క్రీనింగ్ కమిటీలో ఈ అంశంపై చర్చించి ఇన్‌పుట్ రాయితీ చెల్లించేందుకు ఎన్నికల సంఘం ఆమోదం కోసం పంపారు.ఈ మేరకు ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు ఇన్‌పుట్ రాయితీ నిలుపుదల చేయాలని ఈసీ ఆదేశించింది. 2023-23 ఆర్థిక సంవత్సరానికి రూ.640 కోట్లు విద్యాదీవెన పథకం నిధుల విడుదలపైన స్క్రీనింగ్ కమిటీలో నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు నిధులు విడుదల వాయిదా వేయాలని ఈసీ సూచించింది.నిజానికి ఇన్‌పుడ్ సబ్సీడి ప్రభుత్వం విడుదల చేసింది.ఈ మొత్తాలు వారంలో రైతుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. అయితే రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీని ఇప్పుడువ విడుదల చేయడం వలన ఎన్నికల లబ్ధికి అవకాశం కలుగుతుందంటూ విపక్షాలు ఈసీ ఫిర్యాదు చేసాయి.

దీంతో ఈసీ వివరణ ఇస్తూ నిధులు చెల్లింపు ఈసీని కోరింది.అందుకు ఈసీ అంగీకరించలేదు.ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాతనే రాయితీ చెల్లించాలని స్పష్టం చేసింది.

## నడివేసవిలో వానజల్లులు 6లో



## అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి బదలీ

సిఇసి ఆదేశాలు జారీ

**అనంతపురం, మే 6 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి బదలీ చేస్తూ సోమవారం సిఈసీ ఆదేశాలు జారీ చేసింది. డిఐజి వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తారని ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అందులో భాగంగా డిఐజిని ఎన్నికల కమిషన్ బదిలీ చేయడం జరిగింది. డిఐజి వెంటనే ఎన్నికల విధుల నుంచి తప్పించాలని సిఈసీ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. వెంటనే కిందిస్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా ఎస్పీకి బాధ్యతలు అప్పగించి డిఐజి తన బాధ్యత నుంచి రిలీవ్ అయినట్లు సమాచారం.

# బాబుకు అన్నీ దుష్ట తలపులే

రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రాకుండా ఇసికి ఫిర్యాదు చేశారు: సిఎం జగన్



సోమవారం మచిలీపట్నంలో జరిగిన సిద్ధం సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలను ఇబ్బందులు పాలు చేయాలనే దుష్టతలంపు తప్పించి,మంచి చేయాలని చంద్రబాబుకు లేదని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిడ ఆరోపించారు.రైతులకు ఇన్‌పుట్ సబ్సీడి రాకుండా ఈసీకి ఫిర్యాదులు చేస్తారు.ఇంటింటి పెన్షనులు ఇవ్వనివ్వరు, తప్పులు చేస్తారు.ఇతరుల మీద నెట్టాలని చూస్తారన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.మచిలీపట్టణలలో ఆయన సిద్ధం జైత్రయాత్ర సభలో ఆయనే ఉద్వేగంగా మాట్లాడుతూ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌పై దుష్టచారాన్ని చేస్తున్నారని మండిపడ్డారు.ఎవ్వరి భూములపై వారికి హక్కు కల్పించడమూ ఈ యాక్ట్ ఉద్దేశమన్నారు.భూవివాదాలు పెరిగి కోర్టు చుట్టూ తిరుగుతున్నారన్నారు.వివాదాల పరిష్కా రానికి కోర్టుకు వెళ్ళాల్సిన పరిస్దితి రాకూడదన్నారు. ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వం గ్యారంటీ ఇస్తూ సంస్కరఫ తీసుకురవాలనేది మీ బిడ్డ ఆలోచన అన్నారు.ఈ యాక్ట్ గొప్పదని టీడీపీ నేత పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో చెప్పారన్నారు. మనం తెచ్చిన సంక్షేమ పథకాలు,అమలు చేసిన వాగ్దానాలనే తాను చెస్తానని చంద్రబాబు ప్రజలను నమ్మించాలని ప్రయాసపడుతున్నాడన్నారు. వాస్తవానికి ఆయన ఏమీ ఇస్తానన్నాడో అవన్ని మనం ఎన్నికల నూతన ప్రణాళిక నవరత్నాలు ప్లస్‌లో పొందుపర్చామన్నారు.తాను ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు సాధ్యమైన వన్నారు.వాటిని చేసి చూపిస్తానన్నారు.ఈ ప్రణాళికలో విద్యా,వైద్యం,ఉపాధి,ఉద్యోగ అవకాశాలపై స్పష్టత నిచ్చామన్నారు.గత అయిదేళ్ళలో రాష్ట్రంలో విద్యా,ఉపాధి అవకాశాలు పెంచామన్నారు.భారీ పారిశ్రామిక పెట్టుబడులు. జాతీయ అంతర్జాతీయ స్ధాయిలో తెచ్చామన్నారు. అందుబాటులోకి పోర్టులు,షిపింగ్ హార్బర్లు వస్తున్నాయన్నారు.ఇప్పటికే దగ్గర మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్దలోనే రెండు లక్షల ఉద్యోగాలు,వైద్య రంగంలో 53వేల ఉద్యోగాలు. అధ్యాపకరంగంలో,గ్రూప్ సర్వీస్సులో ఉద్యోగాలు ఇచ్చామన్నారు.ఏ విషయంలోనైనా మనం ఇచ్చిన వాగ్దానం తప్పులేదన్నారు.ఎన్నికల ప్రణా ళికలో లేకుండా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.మనం రూపొం >>2



## మూడో విడత పోలింగ్ నేడే

బరిలో పలువురు మహామహులు

**న్యూఢిల్లీ, మే 6:** మహామహుల పోటీతోమూడో విడత లోక్‌సభ ఎన్నికలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగనున్నాయి. మంగళవారం నాడు జరిగే పోలింగ్‌లో మొత్తం 94 నియోజకవర్గాలున్నాయి. 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలో ఈ పోలింగ్ జరుగుతుంది. 1300 మందికిపైగా అభ్యర్థులు బరిలో నిలిచారు. వారిలో 120 మంది మహిళలుసైతం పోటీకి సై అంటున్నారు. >>2

# పాణ్యం భూకబ్జాదారునికి బుద్ధి చెప్పండి

వైసీపీకి ఒక అవకాశం ఇచ్చి తప్పుచేశారని మరోసారి అవకాశం ఇచ్చి తప్పుచేయెుద్దు: పాణ్యం సభలో చంద్రబాబు నాయుడు



సోమవారం పాణ్యంలో జరిగిన ప్రజాగళం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

**కర్నూలు న్యూసిటి, మే 6, ప్రభాతవార్త:** పాణ్యంలో పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం చూపని వైసీపీ ప్రభుత్వానికి భూకబ్జాదారుని కాటసాని బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. చెన్నమ్మ సర్కిల్ ప్రజాగళం సభలో గౌరిచరితారెడ్డి, బైరెడ్డి శబరిలు పాల్గొన్న సభలో చంద్రబాబు భూహక్కు పత్రాన్ని తగలబెట్టారు. ఇదే యాక్టు అమలులోకి వస్తే ప్రజలు తమ ఆస్తులపై హక్కులు కోల్పోతారని మాజీ అధికారి పివి రమేష్ కూడ టైటిలింగ్ యాక్టుకు ఒక బాధితుడే అని అన్నారు. ఒక ఐఏఎస్ అధికారి పరిస్థితే ఇలా ఉంటే ఒక సామాన్యుని పరిస్థితి ఎలా ఉంటుందో ఉహించలేమని నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు. అలాగే పాణ్యం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరి చరితారెడ్డిని, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని అదరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గౌరు చరితారెడ్డి, బైరెడ్డి శబరిలు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో చంద్రబాబు నాయుడు పరిశ్రమల హబ్ తీసుకువస్తే వైసీపీ ప్రభుత్వం వాటి అభివృద్ధిని పట్టించుకోకుండా పరిశ్రమలు రాకుండా తన్ని >>2

# నేడు,రేపు కూడా పోస్టల్ బ్యాలట్

రాష్ట్ర సిఇసి ముఖేష్‌కుమార్ మీనా



**విజయవాడ,మే6 ప్రభాతవార్తప్రతినిధి:** పోస్టల్ బ్యాలెట్‌కు అర్హత పొందిన ప్రతి ఉద్యోగి,ఉపాధ్యాయులకు ఓటింగ్ అవకాశాన్ని మరో రెండు రోజులు కల్పిస్తున్నట్లుఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకొనేందుకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రకటించారు.ఈ నెల 7,8 తేదీల్లో మరో అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు.ఏపీ ఎన్నికల కమీషన్ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాలు తెలిఎన్నికల విధుల్లో పాల్గొనే విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జాబితాలో పేర్లు లేనివారు, ఓటు కోసం ధరఖాస్తు చేసుకోని వారు సైతం తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్, గుర్తింపు కార్డును సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్‌కు తీసుకువెళ్లి, ఓటు పొందవచ్చునని సూచించారు. ఇలాంటి వారి కోసం రెండురోజుల పాటు అదనంగా ప్రకటించిన తేదీల్లో ఓటు >>2

07-5pg2exHMNWJQE.qxd:07-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1





సోమవారం రాజమహేంద్రవరం సభలో ప్రధాని మోడీతో లోకేష్ కరచాలనం. చిత్రంలో పురందేశ్వరి. ప్రధాని మోడీని సత్కరిస్తున్న పవన్ కళ్యాణ్

# అవినీతి ఊబిలో ఆంధ్ర

>> న్నారని నాణ్యతలేని మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని ఎన్డీఏ అభ్యర్థుల్ని ఆశీర్వదించి గెలిపించాలని కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు ప్రజలు మద్దతు ఇవ్వాలని ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. ఈ నేలపై నుంచే సరికొత్త చరిత్రను లిఖించబోతున్నామన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. మే 13వ తేదీన ఏపిలో కొత్త అధ్యాయం మొదలు కాబోతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో అధికార వైసిపిని ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని చెప్పారు. ఈ వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధి గతి తప్పిందన్నారు. ఇంకా చెప్పాలంటే ఈ వైసిపి ప్రభుత్వం తిరోగమనం బాట పట్టిందని మోడీ విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ఘనత ఈ వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ఏపిలో మద్య నిషేధం అని చెప్పి ఈ వైసిపి అధికారంలోకి వచ్చి .. అనంతరం మద్యం సిండికేట్గా తయారైందని విమర్శించారు. ఈ వైసిపి ప్రభుత్వంలో అవినీతి జెట్ స్పీడ్లో పరిగెత్తిం దన్నారు. మూడు రాజధానుల పేరుతో వైసిపి లూటీ చేసిందని మోడీ ఆరోపించారు.

ఈ వైసిపి ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ తెలియదన్నారు. అయితే వైసిపికి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ మాత్రం అంతగా తెలియదని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర ఖజానాను ఈ వైసిపి ప్రభుత్వం ఖాళీ చేసిందని మండిపడ్డారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు ఇవ్వాలని కేంద్రం భావించిందన్నారు. కాని కేంద్ర నిధులను ఈ వైసిపి సర్కారు అందుకోలేక పోయిందన్నారు.పోలవరానికి కేంద్రం రూ. 15వేల కోట్లు ఇచ్చిందని ఈ సందర్భంగా మోడీ గుర్తు చేశారు. అయితే ఈ వైసిపి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా ఆపేసిందన్నారు. మోడీ గ్యారంటీ.. బాబు నాయకత్వం , పవన్ విశ్వాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని ఈ సందర్భంగా ప్రధాని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిభావంతులైన యువతకు నెలవని మోడీ అభివర్ణించారు. అలాంటి రాష్ట్రంలో వైసిపి పాలనలో అభివృద్ధి సున్నా.. అవినీతి మాత్రం వంద శాతమని మోడీ చమత్కరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే .. డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమన్నారు. కేంద్ర ప్రాజెక్టులను సైతం ఈ వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇక కాంగ్రెస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు మోడీ ఈ సందర్భంగా సూచించారు. కా ంగ్రెస్ పార్టీ తన 10 ఏళ్ల పాలనలో దేశాన్ని అథోగతి పాలు చేసిందని మోడీ గుర్తు చేశారు.. అయితే ఈడీ ఈడీ అంటూ ఇండియా కూటమి ఒకటే గగ్గోలు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద గుట్టల కొద్దీ నగదు బయట పడుతోందన్నారు. కా ంగ్రెస్ పార్టీ నేతల వద్ద దొరికిన నగదు మిషన్లు సైతం లెక్క పెట్టలేకపోతున్నాయన్నారు. ఇక జార్ఖండ్లోని కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద కట్టలకొద్దీ నగదు దొరికిందని మోడీ తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లలోనే ఎందుకు గుట్టలుగా నగదు దొరుకుతోందని ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రశ్నించారు. అయితే ఈ గుట్టలకొద్దీ దొరుకుతున్న నగదుపై ఆ పార్టీ రాకుమారుడు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు దోచుకున్న నగదును పేదలకు ఎలా పంచాలో ఆలోచిస్తున్నామన్నారు. అయోధ్య రాముడి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిందని మోడీ గుర్తు చేశారు. అయితే సమస్యలను అవకాశాలుగా మార్చుకోవచ్చు.. అదే ఓటు ద్వారా మాత్రమే సాధ్యమని ప్రధాని మోడీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మోడీని శాలువా కప్పి పవన్ కళ్యాణ్ సన్మానించారు. ప్రధానికి పాదాభివందనం చేశారు. అలా చేయవద్దని పవన్కు మోడీ సూచించారు. అంతకుముందు మోడీని టిడిపి నేత నారా లోకేష్ సన్మానించారు. ఆయనకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. అనంతరం మోడీ మాట్లాడారు. ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ వైసిపి ప్రభుత్వం పక్కన పెట్టేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం కోసం రూ.15వేల కోట్లు ఇచ్చిందని అయినా వైసిపి ప్రభుత్వం పోలవరం పనులు పూర్తి చేయలేదన్నారు. ఇప్పుడు రైతులు నీళ్ల కోసం తిప్పలు పడుతున్నారన్నారు. పంటకు సరైన మద్దతు ధర కూడా దొరకడం లేదన్నారు.

జూన్ 4 తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో అన్ని సమస్యలను దూరం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీ ఆర్ రాముడి పాత్రను సినిమాల్లో పదే పదే ధరించి ఆ రూపాన్ని ప్రజల్లో తీసుకెళ్లారని గుర్తుచేశారు. ఇటు బిజెపి అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించగలిగిం దన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దాన్ని బహిష్కరించిందన్నారు. ఈసారి ఏపికి మోడీ గ్యారంటీ ఉంది..చంద్రబాబు నాయకత్వముంది. ఇంకా పవన్ కళ్యాణ్ విశ్వాసమూ ఉంది. రాజమండ్రి నుంచి డి.పురందేశ్వరి, నరసాపురం నుంచి భూపతి రాజు శ్రీనివాస వర్మ, కాకినాడ నుంచి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఏలూరు నుంచి పుట్టా మహేష్ యాదవ్, అమలాపురం నుంచి గంటి హరీశ్ మాధుర్ను ఎంపి అభ్యర్థులుగా గెలిపించండి. వీరికి భారీ మెజార్టీతో గెలిపించండి. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను కూడా గెలిపించి ఏపిలో డబుల్ ఇంజిన్ సర్కిల్ పరుగులు పెట్టేలా ఆశీర్వదించండి అంటూ ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, పురందేశ్వరి తదితరులు ఉన్నారు.

# బాబుకు అన్నీ దుష్ట తలపులే

>> దించిన నవరత్నాలు ప్లస్ ఎన్నికల ప్రణాళికలను ప్రజలు దగ్గరకు తీసుకుని వెళ్ళాలన్నారు.మన పట్ల విశ్వసనీయతే.వారిని మనం అండగా నిలువుతుంది.నవరత్నాలు ప్లస్లో మనం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,వాటి లబ్ది మొత్తాన్ని పెంచుతామన్నారు.వీటితో పాటుగా స్పష్టంగా తొమ్మిది హామీలను ఇచ్చామన్నారు.మచిలీపట్టణ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్,బందరు,పెడన,పామర్రు,పెనమలూరు అభ్యర్థులు పేర్ని కిట్టు,ఉప్పులాలు,కైలే అనిల్కుమార్, జోగి రమేష్లను గెలిపించాలని సీఎం జగన్ ప్రజలను అభ్యర్థించారు.

## పాణ్యం భూకబ్జాదారునికి బుద్ధి చెప్పండి

>> తరమేసిందని విమర్శించారు. ఈసమ స్యలన్నింటిని పరిష్కరించాలంటే చంద్రబాబును మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. స్పందించిన చంద్రబాబు మాట్లాడుతూ హాంద్రీనీవా కాల్వ ద్వారా ఓర్వకల్లు మండలానికి నీరు సరఫరా చేసే పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకొని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కల్లూరు అర్బన్ ప్రాంతానికి ఎత్తిపోతల ద్వారా ప్రతి రోజు తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కేజీఎఫ్ సినిమాలాగా ఇక్కడ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి అన్ని రకాల భూములు కబ్జాచేస్తున్నారని వివరించారు. కల్లూరు అర్బన్ 524 సర్వేనం.లో పక్కాభూముల గజ్జల కొండలో అక్రమ గ్రావెల్ను తరలించడంతోపాటు జగన్నాధ గుట్ట భూములు, తాండ్రకేశ్వరస్వామి భూమి,జగ్గిరపల్లి స్థలాలు కబ్జాచేసిన ఘనత కాటసానికే దక్కిందన్నారు. కాటసాని అక్రమా లను వెలికితీసి ప్రమేయ ఉన్న ఈనాడు దినపత్రిక కార్యాలయంపై దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసిన చరిత్ర వైసిపీ నాయకులదే అన్నారు. ఓర్వకల్లు పరిశ్రమల హబ్ను అభివృద్ధిని చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అందుకోసం గత పాలనలో ఓర్వకల్లును పరిశ్రమల హబ్గా ప్రారంభించి ఎన్నోపరిశ్రమలకు భూములు కేటాయించడం జరిగిందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి జాతీయ రహదారికి పక్కనే ఎయిర్ పోర్టు నిర్మించామని తెలిపారు. కానీ ఆ తరువాత వచ్చిన వైసిపీ పరిశ్రమలను రాకుండా చేసిందని వచ్చిన ఆమరరాజ పరిశ్రమను తరిమేసినట్లు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలిసంతకం చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా రని ప్రతి ఏడాది పబ్లిక్ సర్వీసు కమిషన్ను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇంచార్జీ గౌరు వెం కటరెడ్డి, జనసేన నాయకులు చింతా సురేష్బాబు, బిజెపి నాయకులు జిహెచ్ నాగరాజు, టిడిపి అబ్జర్వర్ వైకుంఠం చౌదరి, యువనాయకుడు గౌరు జనార్ధన్రెడ్డి, పెరుగు పురుశోత్తమ్రెడ్డి, ప్రభాకర్యాదవ్, డి రామాం జనేయులు, కల్లూరు, ఓర్వకల్లు,పాణ్యం, గడివే ముల మండలాల నాయకులు, పాల్గొన్నారు.


సోమవారం తాళ్లపాలెంలో జరిగిన ప్రజాగళం సభలో పాల్గొన్న ప్రధాని మోడీ, చంద్రబాబు, సిఎం రమేష్, నాగబాబు తదితరులు

# ఎన్డీఏతోనే రాష్ట్ర అభివృద్ధి

## విశాఖకు రైల్వేజోన్ ఇస్తే రాష్ట్రప్రభుత్వం భూమి కేటాయించలేదు: ప్రధాని మోడీ

**అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్లో అవినీతి తప్ప అభివృద్ది లేదని ప్రధాని మంత్రి నరేంద్రమోదీ అన్నారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం, తాళ్లపాలెంలో కూటమి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన వైసీపీ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అవినీతి మంత్రం మాత్రమే జపించింది తప్ప అభివృద్ది చేయలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో బీజేపీ చేపట్టిన ఘనత కార్యక్రమాలకు వైసీపీ ప్రభుత్వం సహకరించలేదని అన్నారు. రైల్వే జోన్ విశాఖకు కేటాయిస్తే నేటికీ భూమి చూపించలేదని అన్నారు. నిరుపేదల కోసం 21లక్షల మందికి ప్రధాన మంత్రి ఆవాస యోజన అందిస్తే బీజేపీకి మంచిపేరు వస్తుందని సగం మందికి కూడా ఈ స్కీమ్ అందించలేదని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మొదలైంది. దానిని ఆయన తనయుడు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేదని అన్నారు. పోలవరం కోసం తమ ప్రభుత్వం రూ.15వేల కోట్లు అందించినా దానిని పూర్తి చేయలేకపోయారని, ఇది ఈ ప్రభుత్వానికి రైతులపై ఉన్న శ్రద్ధ అని విమర్శించారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్డీయే ప్రభుత్వం తొలిసారిగా మత్స్యకారుల కోసం మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశామని అన్నారు. మత్స్యకార రంగానికి అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ అయినా, కాంగ్రెస్ పార్టీ అయినా అభివృద్ధిపై దృష్టి సారించరని, ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియాపైనే వారు ప్రత్యేక దృష్టి సారిస్తారని అన్నారు.

**కూటమితోనే అభివృద్ధి చంద్రబాబు...** రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యమని తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం సారధ్యంలో అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపవలసి ఉందని అన్నారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో నడవాలనుకుంటున్నానని అన్నారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి సీఎం రమేష్తోనే సాధ్యమని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు ఎంపీ గా పనిచేసిన రమేష్ కేంద్రంలో పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయని అన్నారు. రమేష్ సారధ్యంలో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు నియోజకవర్గాలు మంచి అభివృద్ధి సాధిస్తాయని నమ్మకం తనకు ఉందని అన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ జిల్లా సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని, ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. కేంద్రంలో ఏ కొత్త స్కీం వచ్చినా అనకాపల్లి జిల్లాకు తీసుకువస్తానని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సహకారంతో వెనుక బడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి నాగబాబు, కూటమి ఎంపీ అభ్యర్థులు,సీఎం రమేష్, గీత, అప్పలనాయుడు, అసెంబ్లీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# కొత్త డిజిపిగా హారీష్కుమార్ గుప్తా

>> ఎన్నికల నిర్వహణ తదితరం అంశాలకు సంబంధించిన అన్ని స్థాయిల అధికారులతో ఆయన సమీక్షను చేపడుతున్నారు.ఈ మధ్యాహ్నానికి పూర్వ వరకు డీజీపీగా ఉన్న కేవీ రాజేంద్రనాథ్ పై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ చేసింది.ఆయనను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఆదేశించింది. నూతన డీజీపీ పోస్టులో నియమించేదుకు ముగ్గురు పేర్లతో కూడిన ప్యానెల్ను రాష్ట్ర ప్రభుత్వం ఈసీకి పంపింది. సీనియార్టీ జాబితీలో ఉన్న ఐపీఎస్ అధికారులు ద్వారకా తిరుమలరావు (ఆర్టీసీ ఎండీ), మాదిరెడ్డి ప్రతాప్, హారీశ్ కుమార్ గుప్తా పేర్లను సిఫార్సు చేసింది. వీరిలో ద్వారకా తిరుమలరావు 1990 బ్యాచ్కు చెందిన అధికారి, మాదిరెడ్డి ప్రతాప్ 1991, హారీశ్కు మార్ గుప్తా 1992 బ్యాచ్లకు చెందినవారు. హారీశ్కుమార్ గుప్తా ప్రస్తుతం హోంశాఖ కార్య దర్శిగా ఉన్నారు. ఈ ముగ్గిరిలో ఒకరని డీజీపీగా ఎన్నికల సంఘం ఎంపిక చేసే క్రమం లో సీనియార్టీ రీత్యా. ద్వారకా తిరుమల రావు నియమితులయ్యే అవకాశం ఉందని పోలీసు వర్గాల్లో చర్చ జరుగింది.అయితే సర్వీసులో పలు అంశాల ఆధారంగా హారీష్కుమార్ గుప్తాను డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది.ఆయన ఏపీ పోలీసు పరిధిలోని ఎస్పీ స్థాయి నుంచి వివిధ గుర్తింపు పొందిన బాధ్యతలను నిర్వహించారు.

# నేడు,రేపు కూడా పోస్టల్ బ్యాలట్

>> వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. అన్ని ఫెసిలిటేషన్ సెం టర్లలో కనీస మౌనిక సదుపాయాలను, హెల్ప్ డెస్క్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే రెండు విడతల శిక్షణ పూర్తయ్యిం దన్నారు. వివిధ విభాగాలనుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని, సి-విజిల్ ద్వారా ఎక్కువ ఫిర్యాదుల అందుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు సుమారు 1600లకుపైగా ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో 99 శాతం ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. స్వయంగా తమ కార్యాలయానికే 500 ఫిర్యాదులు అందాయని, వీటిలో 450 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. రూ.450 కోట్ల నగదు, మద్యం, విలువైన పరికరాలు స్వాదీనం. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 450కోట్ల విలువైన నగదు, మద్యం విలువైన పరికరాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 12,400 సున్నిత, అతి సున్నిత పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. రాజకీయంగా సున్నితంగా ఉన్న 14 నియోజకవర్గాల్లో ఎన్నికల పరిశీలకులు సూచనల మేరకు, అదనపు భద్రతా చర్యలు చేపట్టామన్నారు. పోలింగ్ దగ్గర పడుతున్న దశలో ప్రతి జిల్లాలోను పర్యటిస్తున్నామని తెలిపారు.ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ స్టేషన్ల దగ్గర ఏర్పాట్లు,స్ట్రాంగ్ రూమ్లను పరిశీలిస్తున్నామని వివరించారు.

# మూడో విడత పోలింగ్ నేడే

>> 11కోట్లమంది ఓటర్లు మూడోదశ పోలింగ్లోపాల్గొంటున్నారు. పోటీచేస్తున్న ప్రముఖుల్లో కేంద్రమంత్రులు గాంధీనగర్నుంచి అమిత్షా, మధ్యప్రదేశ్లోని గుణనుంచి జ్యోతిరాదిత్యసింధియా, పోర్బందర్నుంచి మన్సుక్మాండవీయ, రాజ్కోట్నుంచి పర్సోత్తం రూపాలా, ధార్వాడ్నుంచి ప్రహ్లాద్జోషి, ఆగ్రానుంచి ఎస్పీసింగ్ బాఘేల్లు బరిలోఉ న్నారు. ఇప్పటికే గుజరాత్లోని సూరత్ నియోజకవర్గంలో పోటీయే లేకుండా బిజెపి గెలిచింది. ప్రధానిమోడీ సొంతరాష్ట్రంలో 25స్థానాలు పోలింగ్కువస్తున్నాయి. మహారాష్ట్రలో 11, ఉత్తరప్రదేవ్లో పది, కర్ణాటకలో 14 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. అదనంగా ఛత్తీస్ఘర్, బీహార్,అస్సాం, పశ్చిమబెంగాల్, గోవా, కేంద్రపాలితప్రాంతం దాద్రా నాగర్ హవేలి, డామన్ దయ్యూ లు కూడా మూడోవిడతపోలింగ్లోనే ఉన్నాయి. ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్షాలు తమ ఓటుహక్కును గుజరాత్లో వినియోగించుకోనున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎంలు శివరాజ్సింగ్చౌహాన్, దిగ్విజయ్సింగ్లు కూడా ఈసారి లోక్సభ ఎన్నికల బరిలోకి వచ్చారు. ఇక మహారాష్ట్రలోని బారామతి నియోజకవర్గంపై ఈసారి అందరి దృష్టిపడింది. ఎన్సీపీ అధినేత శరద్పవార్కుమార్తె సుప్రియా సూలే పోటీచేస్తుంటే రెబెల్ఎన్సీపీ నేత డిప్యూటీసీఎం అజిత్పవార్ భార్య సేనేత్రాపవార్మరోవైపు పోటీలో ఉన్నారు. మహారాష్ట్రలో రాయల్ కుటుంబానికిచెందిన షాహు ఛత్రపతి కాంగ్రెస్నుంచి కోల్హాపూర్లోను, బిజెపిలో ఉదయన్రాజె భోసాలే సతారానుంచి కేంద్రమంత్రి నారాయణ్రాణె రత్నగిరినుంచి పోటీలో ఉన్నారు. మొత్తం 2.09 కోట్లమంది ఇక్కడ పోటీలోఉన్నారు. మూడోదశలో 258 మంది బరిలో ఉన్నారు. ఇక ఉత్తరప్రదేశ్లో అయితే అఖిలేష్ సతీమణి డింపుల్ యాదవ్ మెయిన్పురినుంచి పోటీలోఉన్నారు. ఫిరోజాబాద్నుంచి రామ్గోపాల్యాదవ్తనయుడుఅక్షయ యాదవ్ తన బలంనిరూపించుకోనున్నారు. అలాగే శివ్పాల్ యాదవ్కుమారుడు ఆదిత్యయాదవ్ బదౌన్నుంచి పోటీలోఉంటే కర్ణాటకలో మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై హావేరినుంచి ఎఐఎడిఎఫ్ బద్రుద్దీన్అజ్మల్ అస్సాంలోనిదుబ్రి స్థానంలోను పోటీలో ఉన్నారు.

# టి కాంగ్రెస్లో భగ్గుమన్న వర్గ విభేదాలు

**హైదరబాద్, మే6,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. సోమవారం గాంధీభవన్లో జరిగిన హైదరాబాద్ కోఆర్డినేషన్ సమావేశంలో నేతల మధ్య ఘర్షణ తలెత్తింది. హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిఇ సమీరుల్లాఖాన్ ముందే ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి. కార్యకర్తలు ఒకరినొకరు తోసుకున్నారు. పక్కనే ఉన్ననేతలు వెంటనే అప్రమత్తమై కార్యకర్తలను అదుపు చేయడంతో గొడవ సద్దుమణిగింది. దీంతో గాంధీభవన్లో స్వల్ప ఉద్రికత్త నెలకొంది. స్వయంగా కోఆర్డినేషన్ మీటింగ్లోనే కేడర్ గొడవకు దిగడంతో ఎంపి అభ్యర్థి తీవ్ర అసహనం వ్యక్తం చేశరు. సమీరుల్లాఖాన్ మీటింగ్ మధ్యనుంచి వెళ్ళిపోయారు.

## వారం - వర్జ్యం

తేది : 07-05-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
చతుర్దశి ఉ.11.41, అశ్వని 3.32
వర్జ్యం మ.11.53-1.21,
దు.సా.ఉ.8.21-9.12, రా.11.45-12.36,
శుభసమయం ఉ.5.40-6.09,సా.6.54-9.07
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** బంధుమిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

**కర్కాటకం :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**తుల :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన విరోధాలు తొలగుతాయి. అతిథుల నుండి కీలక సమాచారం తెలుస్తుంది.

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభ సాటిగా సాగుతాయి. వస్త్రాలు కొను గోలు చేస్తారు.వాహన సౌఖ్యం పొందుతారు.

**మకరం :** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి సంతోషంగా గడుపుతారు.

**కుంభం :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు. సోదరులతో ఏర్పడిన కలహాలు తీరతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 682179
2nd Prize Rs.7000/- 17723
3rd Prize Rs.3500/-
02137 02604 11360 12540 52967
62499 64385 74023 80049 92946
4th Prize Rs.200/-
0237 0713 5299 6155 6799 6911 8031
9004 9170 9448
5th Prize Rs.100/-
0418 0488 0642 1585 3269 4125 5129
5885 7377 8186
6th Prize Rs.50/-
0011 1520 2837 4204 6056 7721 9201
0235 1719 2954 4722 6161 7775 9204
0258 1804 3010 4908 6272 7823 9237
0643 1806 3025 4941 6457 7856 9250
0701 2147 3122 4963 6502 7876 9328
0754 2246 3171 5101 6525 7910 9568
0787 2376 3452 5251 6529 8080 9664
0826 2431 3470 5354 6740 8231 9686
1086 2449 3478 5361 6794 8412 9924
1121 2501 3510 5412 7216 8416 9955
1146 2556 3549 5554 7244 8744
1231 2692 3550 5821 7319 8861
1243 2703 3569 5866 7615 8896
1339 2734 3571 5873 7648 9062
1486 2805 3862 6032 7717 9158

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 233834
2nd Prize Rs.7000/- 31698
3rd Prize Rs.3500/-
02245 08220 17900 21881 38235
41215 43395 68684 77057 77184
4th Prize Rs.200/-
0864 0874 1742 2308 3348 3840 6015
6140 7490 8928
5th Prize Rs.100/-
1811 2425 3160 4405 5062 5334 5616
6662 8485 9947
6th Prize Rs.50/-
0070 1464 3114 4497 6097 7123 9110
0100 1554 3115 4560 6122 7168 9504
0238 1624 3319 4574 6237 7375 9510
0274 1695 3694 4593 6252 7578 9558
0306 1876 3698 4665 6278 7624 9579
0382 1942 3811 4677 6305 7705 9591
0410 1983 3901 4970 6312 7836 9891
0711 2007 3943 5049 6438 7896 9917
0717 2564 3971 5071 6482 7936 9936
0757 2640 4181 5436 6699 8520 9989
0995 2686 4207 5441 6702 8525
1269 2833 4286 5450 6796 8638
1343 2852 4378 5524 6808 8714
1423 2955 4403 5546 6929 8805
1433 3070 4415 5555 6933 8976

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 935375
2nd Prize Rs.7000/- 57574
3rd Prize Rs.3500/-
06202 06907 34705 44350 50332
64879 78611 85732 92290 98838
4th Prize Rs.200/-
2010 2921 4428 4714 5275 6473 6970
7516 8659 9031
5th Prize Rs.100/-
1759 2109 2860 3654 4178 4285 5393
5403 7766 9326
6th Prize Rs.50/-
0045 1132 3812 4613 6176 7642 8975
0064 1180 3983 4745 6379 7720 8984
0067 1610 3988 4812 6542 7862 9006
0176 1665 4000 4941 6849 7973 9033
0288 2019 4072 5153 6927 8020 9130
0304 2182 4096 5216 6930 8069 9155
0322 2239 4100 5382 7072 8071 9484
0428 2413 4104 5391 7075 8075 9493
0497 2775 4235 5476 7114 8086 9812
0520 2792 4264 5607 7262 8094 9848
0527 3232 4291 5918 7269 8332
0898 3312 4366 6001 7314 8536
0910 3488 4385 6042 7491 8585
1012 3542 4471 6054 7559 8830
1022 3653 4478 6085 7601 8872

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 449656
2nd Prize Rs.7000/- 03758
3rd Prize Rs.3500/-
03980 21853 29472 30814 32912
45605 67411 73227 79621 81302
4th Prize Rs.200/-
0143 0502 0538 0625 2989 4121 4979
5299 7910 8267
5th Prize Rs.100/-
1205 2342 3517 3572 4071 4997 5504
6765 7991 9854
6th Prize Rs.50/-
0145 1363 3409 4826 5675 7178 8554
0230 1368 3607 5024 5738 7234 8692
0231 1582 3721 5031 5806 7480 8868
0241 1790 3787 5113 5860 7721 8929
0330 1795 4046 5114 5912 7744 8948
0413 1862 4076 5206 5924 7793 8954
0447 2010 4089 5268 6207 7803 9299
0713 2136 4165 5294 6225 7804 9370
0911 2398 4209 5367 6286 7936 9439
0917 2719 4252 5393 6311 8086 9904
0990 2902 4576 5440 6463 8179
1077 2905 4662 5444 6582 8315
1137 2922 4681 5537 6587 8334
1225 3292 4732 5606 6588 8343
1321 3371 4736 5674 7087 8398

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 128341
2nd Prize Rs.7000/- 01307
3rd Prize Rs.3500/-
00670 11796 37130 37936 39911
52668 67007 71578 72601 93773
4th Prize Rs.200/-
2384 2482 4923 5045 5291 5831 8833
9100 9326 9900
5th Prize Rs.100/-
0607 1429 2589 3045 4173 4987 5105
6363 7846 8078
6th Prize Rs.50/-
0013 1556 3124 3877 5139 7323 8852
0029 1574 3298 4017 5314 7571 9177
0093 1779 3313 4030 5459 7603 9309
0151 1785 3463 4083 5641 7798 9410
0239 1868 3502 4213 5658 7830 9529
0250 2157 3503 4499 5956 7854 9629
0254 2281 3509 4559 6043 7914 9642
0265 2454 3529 4640 6155 7937 9681
0292 2623 3538 4721 6163 7977 9733
0418 2656 3614 4745 6257 7979 9895
0639 2730 3640 4761 6263 8036
0822 2764 3661 4799 6338 8172
0866 2982 3712 5029 6962 8744
1380 3099 3831 5078 7009 8816
1386 3121 3866 5090 7267 8829

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 315495
2nd Prize Rs.7000/- 01460
3rd Prize Rs.3500/-
05586 11023 25790 28529 29627
31559 32782 76804 89151 92812
4th Prize Rs.200/-
0990 3548 3664 3827 3861 5706 6444
6888 7826 8708
5th Prize Rs.100/-
0467 1551 3844 3946 5366 6070 6703
6819 7930 8165
6th Prize Rs.50/-
0164 1399 2511 4408 5729 7422 9298
0208 1634 2515 4493 5751 7615 9333
0210 1696 2536 4510 6016 7642 9386
0507 1746 2702 4706 6086 7736 9483
0534 1819 2898 4755 6180 7789 9577
0538 1933 2899 4864 6511 7849 9615
0658 1996 2995 4912 6520 7905 9665
0672 2036 3216 5044 6545 7936 9675
0726 2065 3296 5117 6651 7998 9958
0738 2089 3540 5263 6687 8211 9967
0777 2111 3583 5292 6754 8221
0859 2262 4122 5484 6807 8320
0900 2298 4126 5505 7162 8332
1339 2344 4139 5670 7334 8362
1379 2386 4256 5672 7417 8624

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 857727
2nd Prize Rs.7000/- 19932
3rd Prize Rs.3500/-
01033 05024 17113 32821 34917
39771 58165 61969 75146 93976
4th Prize Rs.200/-
1635 2196 2254 5454 6110 6263 6572
9013 9014 9390
5th Prize Rs.100/-
0344 1978 3695 6437 6628 7472 7645
7956 8399 8571
6th Prize Rs.50/-
0272 1561 2740 4172 5421 7714 9140
0292 1591 2766 4295 5453 7941 9164
0307 1626 2807 4352 5524 8029 9518
0323 1932 3071 4419 5690 8046 9524
0364 2104 3131 4654 5932 8066 9530
0438 2138 3154 4663 6019 8274 9688
0558 2176 3316 4813 6131 8354 9703
0596 2181 3324 4907 6157 8548 9741
0931 2361 3396 4935 6174 8580 9744
0983 2454 3558 4963 6202 8616 9819
1015 2508 3599 5012 6751 8785
1069 2594 3727 5033 6766 8818
1186 2672 3813 5036 7077 8852
1414 2700 3954 5341 7213 9080
1422 2733 4021 5385 7640 9105

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 583269
2nd Prize Rs.7000/- 51240
3rd Prize Rs.3500/-
03319 41121 57965 60368 72013
79717 83379 86400 95432 95543
4th Prize Rs.200/-
2121 2235 2348 2488 2879 4450 4779
4840 5827 6841
5th Prize Rs.100/-
0481 1290 2536 4319 5622 5777 6940
9167 9659 9998
6th Prize Rs.50/-
0054 1302 3139 4481 5972 7929 9407
0266 1373 3195 4522 6083 7970 9538
0323 1687 3255 4548 6173 8039 9589
0492 1823 3561 4574 6367 8201 9618
0615 2065 3674 4591 6468 8305 9673
0650 2285 3687 4694 6596 8308 9714
0687 2310 3735 4701 6946 8389 9750
0731 2333 3966 5066 7052 8592 9895
0794 2428 4046 5328 7066 8653 9923
0809 2566 4051 5398 7179 8741 9926
0864 2640 4133 5408 7268 8749
0943 2908 4183 5504 7328 8929
1127 2991 4328 5560 7351 8979
1154 3012 4419 5926 7726 9226
1282 3122 4478 5956 7770 9297

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 728556
2nd Prize Rs.7000/- 88877
3rd Prize Rs.3500/-
09655 12462 21285 35749 39451
53308 59227 75424 76939 95150
4th Prize Rs.200/-
1590 2556 2738 4597 4981 5434 5686
6389 7628 8754
5th Prize Rs.100/-
0887 1205 3516 4218 4756 5467 5548
5557 6109 9514
6th Prize Rs.50/-
0172 1414 3438 5057 6230 7883 9331
0217 1534 3445 5182 6366 7959 9339
0447 1552 3551 5184 6580 8056 9501
0504 1623 3588 5225 6587 8076 9513
0638 1676 3632 5351 6732 8090 9574
0699 1825 3655 5373 6788 8100 9693
1032 1934 3902 5415 6896 8282 9736
1093 2170 4000 5519 7351 8397 9794
1112 2172 4390 5609 7471 8875 9977
1180 2366 4562 5664 7558 8883 9996
1264 2529 4629 5724 7608 9031
1296 2747 4688 5854 7698 9045
1339 3004 4867 5877 7757 9065
1392 3008 4868 5990 7769 9122
1413 3204 4966 6058 7776 9221

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 234700
2nd Prize Rs.7000/- 47452
3rd Prize Rs.3500/-
11024 23176 51405 51526 55301
55446 56011 66804 73859 95059
4th Prize Rs.200/-
1894 2042 2459 2939 3395 6328 6946
7310 7362 9148
5th Prize Rs.100/-
0366 1779 1787 3199 3976 6337 7221
7522 7551 9418
6th Prize Rs.50/-
0035 1309 2344 3906 5080 6876 8489
0067 1328 2440 4057 5239 6929 8607
0083 1386 2494 4190 5326 6989 8709
0113 1444 2515 4240 5409 7035 9111
0248 1448 2517 4261 5531 7079 9145
0296 1594 2594 4277 5646 7102 9226
0330 1663 2631 4322 5676 7379 9317
0407 1745 2643 4358 5778 7550 9798
0752 1828 2707 4399 5802 7639 9897
0809 1831 2857 4547 5821 7772 9913
0916 1982 2929 4671 6008 7887
0940 2080 3178 4692 6303 7902
1026 2098 3452 4806 6348 8123
1065 2205 3649 4825 6395 8335
1203 2317 3874 4914 6771 8472

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/05/24

DAY - SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 984446
2nd Prize Rs.7000/- 94567
3rd Prize Rs.3500/-
14980 17979 24906 32750 45559
59809 69125 71314 88565 94323
4th Prize Rs.200/-
0105 0545 1023 5592 6552 6784 7013
7280 7425 8470
5th Prize Rs.100/-
0484 1975 2480 2888 5601 6898 6947
7348 9393 9407
6th Prize Rs.50/-
0101 1484 3316 4981 6355 7619 8501
0194 1502 3345 5023 6383 7780 8782
0290 1721 3382 5268 6510 7784 8885
0418 1729 3553 5447 6616 7795 8901
0428 1738 3583 5586 6708 7812 8970
0464 1989 3729 5669 6738 7881 9023
0746 2066 3813 5700 6789 7922 9050
0784 2156 3847 5713 6816 7927 9476
0853 2364 4282 5742 6979 7955 9528
0908 2380 4291 5771 7051 8033 9863
1080 2416 4324 5817 7108 8069
1125 2479 4361 5876 7325 8221
1333 2586 4794 6226 7331 8301
1449 2632 4925 6279 7376 8303
1459 2683 4959 6308 7436 8491

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 126132
2nd Prize Rs.7000/- 56284
3rd Prize Rs.3500/-
16472 24137 32729 35678 44544
51178 69696 75632 86501 97606
4th Prize Rs.200/-
2553 3764 4148 5208 7472 7668 7718
7844 8058 8316
5th Prize Rs.100/-
0436 2432 3440 5021 6875 7091 8085
8466 9342 9572
6th Prize Rs.50/-
0085 1547 2934 4154 5858 7568 8831
0101 1587 2935 4163 6005 7616 8844
0215 1633 3209 4261 6108 7881 8943
0272 1653 3252 4448 6234 8203 9046
0293 1672 3397 4546 6239 8230 9084
0404 1674 3432 4581 6366 8248 9132
0519 1697 3544 4741 6693 8377 9195
0828 2040 3727 4762 6734 8388 9307
0833 2196 3784 4988 6845 8486 9813
0837 2259 3908 5059 6918 8495 9966
0979 2386 3988 5139 6947 8505
1046 2438 4006 5262 6970 8547
1091 2776 4026 5478 7020 8549
1236 2825 4098 5561 7051 8652
1262 2907 4131 5733 7505 8665

## పాఠశాలల్లో నిరుపేద బాలలకు 25,125 ఉచిత సీట్లు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు

**సచివాలయం. మే 6. ప్రభాతవార్త.** విద్యాహక్కు చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రవేటు మరియు అన్‌ఎయిడెడ్ పాఠశాలలో అర్హులైన, తక్కువ ఆదాయం గల బడుగు వర్గాల నిరుపేద కుటుంబాల బాలలు, సామాజిక వర్గాల మరియు అనాధ బాలల బంగారు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని 26 జిల్లాలకు సంబంధించి 25125 మంది బాలలకి రాష్ట్ర విద్యాశాఖ ఉచితంగా ప్రవేశాలును కల్పించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా ఏటువంటి ఫీజులు వసూలు చేయకుండా ప్రవేశాలు కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరంలో అత్యధిక సీట్లు గణనీయంగా పెరగటం చాలా అభినందించవలసిన విషయం అన్నారు. ఈ సీట్ల కేటాయింపులో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి ప్రవేశాలు కల్పించాలని, ఉల్లంఘనకు పాల్పడిన విద్యా సంస్థలపై కమిషన్ ద్వారా కఠిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేశారన్నారు. బాలల హక్కుల కమిషన్ ఈ విద్యా హక్కు చట్టం పనితీరుపై విద్యా శాఖ సమన్వయంతో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు మంగళగిరిలోని కమిషన్ కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ప్రకటనలో తెలిపారు.



శ్రీకాళహస్తిలో ఇవిఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్

## పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

### సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వండి

**శ్రీకాళహస్తి,మే 6 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తి, సూళూరుపేట,సత్యవేడు నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిలటేషన్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ పరిశీలిలించారు. ఆదివారం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగానికి సంబంధించి సదుపాయాల కల్పనలో విఫల మయ్యారనే విమర్శలతో పాటు మంచినీటి సదుపాయం కనిసం కూర్చొటానికి కుర్చిలు కూడా లేని దుస్థితి అంటూ విమర్శలు చోటు చేసుకున్నాయి.ఈ నేపథ్యంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ వి యం కమిషనింగ్‌ను పరిశీలించారు. రెండో రోజు ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న ఎన్నికల విధులు కేటాయించబడిన,అత్యవసర సర్వీసుల శాఖల ఉద్యోగుల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఉద్యోగులు ప్రశాంతంగా పోస్టల్‌బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్నట్లు తన పరిశీలనలో వెల్లడైందన్నారు. ఓటు హక్కు వినియోగించుకొనుటకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసామన్నారు. అలాగే పార్లమెంట్ నియోజకవర్గ ఈవీఎం కమిషనింగ్ ఉదయం ప్రారంభమైనట్లు కలెక్టర్ వివరించారు.అయితే పోస్టల్‌బ్యాలెట్ వినియోగానికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎప్పటికప్పుడు సదుపాయాలను పర్యవేక్షించుకుంటూ శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి రవిశంకర్‌రెడ్డికి సూచించారు.సదుపాయాల గురించి స్థానిక అధికారి వివరణ ఇస్తూ మంచినీరు,మజ్జిగ,ఛైర్స్ షెడ్ తదితర కనీస సదుపాయాలు కల్పించినట్లు కలెక్టర్‌కు వివరించారు.ఈ వివింల కమిషనింగ్ ఉదయం నుంచి రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థులు సమక్షంలో ప్రారంభమైందన్నారు. 41 సెక్టార్లుగా 41టేబుల్స్ తో 9 రౌండ్లలో జరిగే ఏర్పాట్లుతో భెల్ ఇంజనీర్లు సుమారు 400 మంది సిబ్బందిఈ ప్రక్రియలో నిమగ్నమయ్యారని సకాలంలో పూర్తి చేస్తామని వివరించారు.బ్యాటెట్ పేపర్ బ్యాలెట్ యూనిట్స్ నందు ఫిక్స్ చేయటం కమిషనింగ్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, తహాశీల్దార్ జనార్థన్‌రాజు సిబ్బంది పాల్గొన్నారు.

**సూళూరుపేట,సత్యవేడుల్లో పరిశీలనలు:** కాగా సోమవారం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తిరుపతిజిల్లా సూళూరుపేట,సత్యవేడు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్‌బ్యాలెట్ వినియోగం కోసం ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగుల పని తీరును పరిశీలించారు. సూళూరుపేట వియస్ఎస్ప్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు.సత్యవేడు ఎంపిడిఓ కార్యాలయం,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు 23-తిరుపతి పార్లమెంట్‌కు సంబంధించిన ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఇక్కడ కనీస సదుపాయాలు కల్పించినట్లు వివరించారు.36 సెక్టర్లుగా 36 టేబుళ్ళతో 10 రౌండ్లలో ఏర్పాటుతో బెల్ 3 బెల్ ఇంజనీర్లు సుమారు 300 మంది సిబ్బంది ఈప్రక్రియను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్‌కు నియోజకవర్గ తహాశీల్దార్ రామాంజనేయులు,అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా వెంకట కృష్ణారావు నియామకం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పర్చూరు నియోజకవర్గానికి చెందిన కారుమంచి వెంకట కృష్ణారావును రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెనాయుడు ప్రకటించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వి.ఆర్.శ్రీలక్ష్మిని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా ఒడిశాకు వేసవి రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 5 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా ఒరిస్సాలోని బరంపురం, సాంభల్పూర్‌లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07027 వేసవి ప్రత్యేక రైలు ఈ నెల 10న శుక్రవారం రాత్రి 08:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి శనివారం మధ్యాహ్నం 02:45 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చరంపురం నుంచి సికింద్రాబాద్ వెళ్లే న ఎంబర్ 07028 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11న శనివారం సాయంత్రం 04:45 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 10:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అలాగే ఈ నెల 11, 14 తేదీల్లో శని, మంగళవారాల్లో సికింద్రాబాద్ పేంచి బరంపురం వెళ్లే మరో సర్వీసు నెంబర్07035 ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి 8:45 గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2:45 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచి సికింద్రాబాద్ వ ఎళ్లే నెంబర్ 07036 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12, 15 తేదీల్లో ఆది, బుధవారాల్లో సాయంత్రం 4:45 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 10:05 గంటలకుసికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మ ఆర్గ మధ్యంలో పగిడిపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు. విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడా, పలస, సోంపేట, ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. సాంభల్పూర్-కాచిగూడ-సాంబల్పూర్ ప్రత్యేక రైళ్లు : సాంభల్పూర్ నుంచి కాచిగూడ వె ళ్లే నెంబర్ 08323 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 13 నుంచి జూన్ 24 వరకు ప్రతి సో మవారాల్లో రాత్రి 9:00 గంటలకు సాంబల్పూర్ నుంచి బయల్దేరి, మంగళవారం 9:50 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాచిగూడ న ఉంచి సాంబల్పూర్ వెళ్లే నెంబర్ 08324 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14 న ఉంచి జూన్ 25 వరకు ప్రతి మంగళశారాల్లో కాచిగూడ నుంచి రాత్రి 11:20 గంటలకు బయల్దేరి, బుధవారం రాత్రి 11:45 గంటలకు సాంభల్పూర్ చేరుకుంటుంది.

ఈ రైలు మార్గ మధ్యంలో బర్గార్‌రోడ్; బాలన్గీర్, తిత్లాఘర్, కెసింగా, మునిగుడ, రాయగడ, పార్వతీపురం, బొబ్బిలి, విజయగనరం, కొత్తవలస, పెందుర్పి, దువ్వాడ, అనకాపల్లి, తుని పిఠాపురం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, నడికూడి, మిర్యాల గూడ, నల్గొండ, చెర్లోపల్లి, మల్కాజిగిరి స్టేషన్లలో నిలుస్తాయి.



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్నదృశ్యం

## వేగంగా దుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనులు

**ఇంద్రకీలాద్రి, మే 6, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఇఒ కెఎస్ రామారావు ఆదేశించారు. సోమవారం ఆయన అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**-నిత్యాన్న దానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన అసుమంచి విజయలక్ష్మి, కుటుంబసభ్యులతో కలిసి రు.1,001,116ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందిం చారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

# తిరుమల సమాచారం

## 16నుండి తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

### - 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న శ్రీగోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 16వతేదీ నుండి 24వతేదీ వరకు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 9వతేదీ గురువారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. 15వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. 16వతేదీ గురువారం ఉదయం ధ్వజారోహణం ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం,రాత్రి వేళల్లో 7గంటల నుండి 9గంటల వరకు స్వామివారి వాహనసేవలు ఊరేగింపు జరుగుతుంది. కాగా తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు జరిగే వివరాలను టిటిడి వెల్లడించింది.ఈ సందర్భంగా తొమ్మిదిరోజులు టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు, దాససాహిత్యప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి.

**- గోవిందరాజుని బ్రహ్మోత్సవాలిలా!:**

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| మేనెల16 గురువారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 17 శుక్రవారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 18 శనివారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 19 ఆదివారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 20 సోమవారం | మోహనీఅవతారం | గరుడవాహనం |
| 21 మంగళవారం | హనుమంతవాహనం | గజవాహనం |
| 22 బుధవారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 23 గురువారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 24 శుక్రవారం | చక్రస్నానం | ధ్వజావరోహణం |

## 189 శ్లోకాలతో అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై సోమవారం ఉదయం జరిగిన 10వ విడత అయోధ్యఅఖండపారాయణం189 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పఠించారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ అఖండపారాయణంలో 35వ సర్గనుండి 39వసర్గ వరకు 164 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. వేదపండితులు అఖండపారాయణం చేయగా పలువురు భక్తులు భక్తితో వారిని అనుసరించి శ్లోక పారాయణంతో తిరుమల మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది. తిరుమలగిరులు సోమవారం ఉదయం రామనామంతో ప్రతిధ్వనించాయి. ధర్మగిరివేదవిజ్ఞానపీఠం పండితుడు శేషాచార్యులు,అనంత,డాక్టర్ మారుతి శ్లోక పారాయణం చేశారు.

## జగన్ రెడ్డి కాదు బటన్ రెడ్డి

### ప్రముఖ సినీ నటుడు పృథ్వీ రాజ్ కామెంట్స్



సమావేశంలో మాట్లాడుతున్న సినీనటుడు పృథ్వీ రాజ్

**తిరుపతి హెల్త్, మే 6, ప్రభాతవార్త** జనం నెత్తిన జగన్మోహన్ రెడ్డి భస్మాసుర హస్తాని రాష్ట్ర ప్రజలపై ప్రయోగించారని, ఈయన జగన్ రెడ్డి కాదు బటన్ రెడ్డి అని సంచలన వ్యాఖ్యాలు చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ప్రముఖ నటుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి, మంత్రులకు గానీ ఒక్క శాఖలో కూడా అవగాహన లేదని, విద్య, వైద్యం, ఆరోగ్యం పై పూర్తి అవగాహన లేని వ్యక్తులకు మంత్రి పదవులు కట్టబెట్టారని ఇంత దారుణమైన ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన అన్నారు. రాజశేఖర్ రెడ్డి తనయుడిని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అతనిని ఆరాధించి హక్కున చేర్చుకుంటే రాష్ట్ర ప్రజలు నెత్తిన శఠగోపం పెట్టి అనేక రకాల పన్నులతో ఆఖరికి చెత్తకి కూడా పన్ను వేసిన చేత్త ముఖ్యమంత్రి అనే బిరుదు ఈ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అధికారంలోకి రాకముందు మెగా డిఎస్సీ సిపిఎస్ రద్దు మద్యపాన నిషేదం, ఆంధ్రకి స్పెషల్ స్టేటస్, ఆంధ్రలో యువతకి ఉద్యోగ భరోసా చేస్తానన్న మాటలు ఏమయ్యాయి జగన్మోహన్ రెడ్డి అని మధ్య నిషేదం అన్న జగన్మోహన్ రెడ్డి ఆంధ్రాకి స్పెషల్ స్టేటస్ అనే పేరుతో మద్యాన్ని తీసుకొచ్చాడు తప్ప కేంద్ర ప్రభుత్వం నుండి స్పెషల్ స్టేటస్ తీసుకురాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముద్రగడ పద్మనాభంకి పవన్ కళ్యాణ్‌ని విమర్శించే అర్హత లేదని విమర్శించారు. టిడిపి కూటమికి బీసీలు కంచుకోటని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి 160 ఎమ్మెల్యేలు 22 ఎంపిలతో ఘన విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేసారు.

నేను ఎస్‌విబిసి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు నా పై చేసిన ఆరోపణలు అన్ని కూడా ఈ వైసిపి ప్రభుత్వంలో కొంత మంది కావాలని నాపై బురద చల్లారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కలియుగ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో, మళ్లీ తిరిగి ఎస్‌విబిసి ఛానల్‌కి ఛైర్మన్‌గా ఇదే పృథ్వీరాజ్ వచ్చి తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడుతానని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడులు !

**కుప్పం, మే 6 ప్రభాతవార్త** కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు మెరుపుదాడి చేశారు. లంచం తీసుకుంటూ కుప్పం సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్‌బాబు, డాకు ŷమెంట్ రైటర్ షణ్ముగంలు పట్టుబడ్డారు. నగదు స్వాధీనం చేసుకుని ఎసిబి అధికారులు ముగ్గుర్నీ అదుపులో తీసుకున్నారు. అవినీతి నిరోధక శాఖ ఎస్పీ దేవప్రసాద్, డిఎస్పీలు జెస్సీ ప్రశాంతి, రవిమనోహరాచారి పాత్రికేయులకు తెలిపిన మేరకు వివరాలిలా..కుప్పం పట్టణంకు చెందిన వాణి అనే మహిళ కూర్మానిపల్లికి చెందిన రాజు అనే వ్యక్తి నుంచి 1.60 సెంట్ల భూమిని కొనుగోలు చేసిందన్నారు. ఇందుకు రిజిస్ట్రేషన్ చార్జీలు



2.40లక్షల రూపాయలు అవుతాయని సబ్‌రిజి స్ట్రార్ కార్యాలయం సిబ్బంది ఆమెకు తెలిపారని అయితే అందుకు అదనంగా మరో 50 వేలు అధికంగా ఇవ్వాలని అడిగినట్లు విచారణలో తేలిందన్నారు.చివరకు పాతిక వేలు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని సబ్ రిజిస్ట్రార్, జూనియర్ అసిస్టెంట్ తెలిపారన్నారు. దీంతో వాణి చేసేది లేక తిరుపతి ఎసిబి అధికారులను ఆశ్రయించిందన్నారు. సోమవారం వాణి పాతికవేల రూపాయలను డాక్యుమెంట్ రైటర్ షణ్ముగంకు అందజేసిందని, ఈ సమయంలో తాము దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. పాతిక వేల నగదును సీజ్ చేయడంతో పాటు ముగ్గుర్ని అదుపులో తీసుకున్నట్లు వారు తెలిపారు.

## రాష్ట్రం నుండి జోరుగా మామిడి ఎగుమతి

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త** తెలంగాణ నుండి వివిధ రాష్ట్రాలకు జరుగుతున్న మామిడి కాయలు ఎగుమతులు జోరందుకున్నాయి. ముఖ్యంగా బంగినపల్లి, దసరి తదితర మామిడి పండ్లకు ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంది. అయితే ఈ సారి వర్షాభావ పరిస్థితులకు తోడు తామెర పురుగు వ్యాపించడం వల్ల మామిడి కాత అనుకున్నంతగా రాలేదని రైతులు చెబు తున్నారు. పూత బాగానే వచ్చినప్పటికీ తామెర పురుగు కాయ రాకుండా పూతను తినేసిందని అంటున్నారు. దీనికి మందులు పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో దిగుబడి తగ్గినా అందుకు రేటు రావడం లేదని, గత ఏడాది టన్నుకు 70 వేలవరకూ ఉందంటున్నారు.

## మార్క్-3 సెమీ క్రయోజనిక్ ఇంజన్ పరీక్ష విజయవంతం



ఫ్రీ బర్నర్‌ను మండించి పరీక్షించిన దృశ్యం

**శ్రీహరికోట (తడ), మే 6 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇటీవల పలుమార్లు విజయవంతంగా ప్రయోగించిన మన బాహుబలి రాకెట్ జిఎస్ఎల్‌వి మార్క్3కి సంబంధించి సెమీ క్రయోజనిక్ ఇంజన్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నారు. ఈ రాకెట్ సామర్థ్యం పెంచేందుకు ఇస్రో ఈ ద్రవ ఆక్సిజన్ (కిరోసిన్)ను ఉపయోగించే ఇంజన్ అభివృద్ధిలో భాగంగా స్థిర పరీక్ష నిర్వహించారు. మహేంద్రగిరిలోని ఎల్పిఎస్‌సి కేంద్రం వద్ద ఈ పరీక్ష విజయవంతంగా జరిగింది. ఇది భారీ రాకెట్ల తయారీలో మరొక కీలక ఘట్టంగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. సెమీ క్రయోజనిక్ ఫ్రీ బర్నర్ మండించే పరీక్ష విజయవంతం కావడంతో షార్‌లో కూడా శాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎల్‌విఎం-3 రాకెట్‌లోని పేలోడ్ సామర్థ్యాన్ని మరియు భవిష్యత్తులో ప్రయోగ వాహనాల కోసం ఉపయోగించే క్రయోజనిక్ ఇంజన్‌ను అభివృద్ధి చేయడానికి మార్గం ఏర్పడిందని అంటున్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం మంచి చేసారో చెప్పలేని స్థితిలో చంద్రబాబు

### - మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు తాను ప్రజలకు ఏమీ మంచి చేసారో చెప్పలేని స్థితిలో మాజీ సీఎం చంద్రబాబు ఉన్నారని మాజీ మంత్రి,ఎంఎల్ఏ పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు ఆయన రకరకాల తంటాలు పడుతున్నారన్నారు.ఇందు కోసం అవినీతి ఆరోపణలు,అక్రమాస్తుల ఆరోపణలు ఎదుర్కొన్న విశ్రాంత అధికారులతో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం సాగిస్తున్నారు. పేదలకు భూమి హక్కు కల్పించే చట్టాలపై వ్యక్తిగత ప్రయోజనాల కోసం వారితో ప్రభుత్వంపై విమర్శలు చేయించడం చూస్తుంటే ఆయన ఎంత కుట్రదారుడో ,పెత్తందారుల పక్షపాతో అర్థమవుతుందన్నారు. అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థిగా ఉన్న చంద్రబాబు ఆత్మ సీఎం రమేష్ లెవనెత్తి పీవీ రమేష్‌కు చెందిన భూములకు సంబంధించిన గొడవలు ఆయన వ్యక్తిగత మన్నారు.ఆయన తండ్రి సుబ్బారావు (మాస్టర్) కొందరు రైతులతో కలిసి ఉమ్మడిగా భూమిని లీజుకు ఇచ్చారని తెలిపారు.70 ఎకరాల పొలాన్ని 20 ఏళ్ళ కితమే చెరువు తవ్వించి అందరితో కలిసి లీజుకు ఇస్తున్నారని తెలిపారు. సరిహద్దు లేని పీవీ రమేష్ పొలం ఇప్పటికే వివాదంలో ఉందని తెలిపారు.ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి,వారి భూమి వివాదానికి సంబంధం ఏంటని నిలదీసారు.వినగడపలో జనవరిలో భూవివాదంపై విచారణ జరిపార న్నారు. భూముల అసలు పత్రాలు తీసుకుని రావాలని చెప్పినప్పటికి ఇప్పటి వరకు పీవీ రమేష్ రాలేదని చెప్పారు.అక్కడ రైతులకు పీవీ రమేష్‌కు గొడవలు ఉంటే ప్రభుత్వంప బురద చల్లే ప్రయత్నం ఏమిటని ప్రశ్నించయారు. ఇప్పటికి ఆ పొలం వివాదంలో ఉందన్నారు. చంద్రబాబుకు సానుకూలరీతిలో ట్వీట్లు చేయ డాన్ని బట్టి పరిశీలిస్తే ఇది దేనికి సాంకేతికం అన్నారు.,ఆయన తన సొంత పార్టీ బిజెపి నిర్ణ యాలను వ్యతిరేకిస్తున్నారా? అని ప్రశ్నించారు.

## సిఎం జగన్‌పై అమిత్‌షా విమర్శలు అనుచితం : సజ్జల



**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.అమిత్‌షా ఏపీ ప్రభుత్వంపై చంద్రబాబు మాటలు విని విమర్శలు చేసి,బిజెపి ప్రతిపాదించిన చట్టాన్ని ఆయననే విమర్శించుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీకి వచ్చిన కేంద్ర హోం మంత్రి ఆధారాలు లేకుండా వైసీపీ, జగన్ పై ఆరోపణలు చేశారని మీడియాతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. టీడీపీ ఇప్పటి వరకు చేస్తున్న ఆరోపణలనే అమిత్ షా చేశారు. డీబీటీ ద్వారా 2 లక్షల 70 వేల కోట్లు ఒక్క రూపాయి అవినీతికి అవకాశం లేకుండా లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో పారదర్శకంగా, అవినీతికి అవకాశం లేకుండా పాలన సాగిందన్నారు. బీజేపీ కేంద్రంలో ఉందని.. పరిశీలించుకుంటే అమిత్ షాకు తెలిసేదని పేర్కొన్నారు. చంద్ర బాబు హయాంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అప్పుడు బీజేపీ ఆ కూటమిలో పార్టనర్ అని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ లో టీడీపీ పార్టనర్..చంద్రబాబు అవినీతి చూడలేక జనం 2019లో చీకొట్టారన్నారు. కానీ 2019 ఎన్నికల ప్రచారంలో పోలవరం టీడీపీ ప్రభుత్వం ఏటీఎం అని ప్రధాని మోడీ అన్నారన్నారు. 2014 లో టీడీపీ జనసేన, బీజేపీ అధికారంలోకి వచ్చాయని..2017 వరకు పోలవరం విషయంను చంద్రబాబు ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. చంద్రబాబు పాపం వల్యే పోలవరం ఆలస్యం అయ్యిందన్నారు. జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు రివర్స్ టెండర్‌కు వెళ్లి 8 వందల కోట్ల రూపాయలు వ్యయం తగ్గించాలని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు వల్ల కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సివేవీ రావడం లేదన్నారు. కేంద్రం నుంచి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 2500 కోట్లు రీయింబర్స్మెంట్ రావాలని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం కావడానికి కారణం ఉంటే చంద్రబాబు లోపం పాపమని..ఒత్తిడికి గురి అవుతున్న బీజేపీ నాయకత్వంది మాత్రమే అన్నారు. అన్ని మతాలను వైయస్ జగన్ గౌరవిస్తున్నారు. అయోధ్య రామ మందిర ప్రారంభం ఒక ప్రైవేట్ కార్యక్రమన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ తప్పుడు ప్రచారం పై సిఐడీ కేసు మంచి పరిణామమని..తప్పు చేసిన వారికి శిక్ష పడాలని ఉద్ఘాటించారు.

వార్త

పగ తీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒకరోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.

-తిరుక్కురళ్

# పర్యావరణ పరిరక్షణే పరిష్కారం

తలపాకుతో నువ్వట్లంటే తలుపుచెక్కతో నేనిట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్ల ప్రకృతి విధ్వంసం అవుతుంటే ఫలితంగా వాతావరణంలో ఊహించని మార్పులు, విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. ఈ అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముఖ్యంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేశాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే హెచ్చరిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధిపేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం కలిగించగలుగుతామో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరోపదేళ్లలో భారత జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని, అందుకు తగినట్టుగా దేశంలో సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద వేగంగా హరించుకుపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో ప్రతిరోజూ మూడువందల ముప్ఫైఎకరాలకు పైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, ధర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకంపై నియంత్రణ చర్యలు చేపడుతున్నా ఏమాత్రం ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. రోజురోజుకూ పెరుగుతున్నదనే చెప్పొచ్చు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలుపడుతుంది. ఈ ప్లాస్టిక్ నిషేధంపై పాలకులు తీసుకున్న చర్యలు ఏ మాత్రం ఫలితాలు ఇవ్వడం లేదు. కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇక వాహనాల గూర్చి చెప్పక్కర్లేదు. పెరుగు తున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యం పర్యావరణానికి చేటు తెస్తున్నది. పెట్రోలు, డీజిల్ లాంటి ఇంధనాలలో కల్తీ కూడా దీనిని మరింత పెంచుతున్నది. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరుగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి మే మొదటి వారంలోనే నలభైఏడు డిగ్రీలు ఉష్ణోగ్రత దాటింది. వడ దెబ్బకు పదుల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. కొన్ని ప్రాంతా లు ఇలా ఎండ వేడిమిని తట్టుకోలేక విలవిల్లాడిపోతుంటే గత మూడు, నాలుగు రోజులుగా వర్షాలు ఆరంభమయ్యా యి. వడగండ్ల వానల వల్ల జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. పండ్లతోటల రైతులు కోలుకోలేకపోతున్నా రు. ఇంకొక పక్క పిడుగులు పడి మరణాల సంఖ్య పెరు గుతున్నది. ఆదివారం ఒక్కరోజే నలుగురు పిడుగుపాటు కు మృతిచెందారు. పర్యావరణాన్ని దెబ్బతీసే కొద్దీఅంతకు రెట్టింపు స్థాయిలో ప్రకృతి మానవ జీవనంపై విరుచుకు పడుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రతలు పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని పర్యావరణ శాస్త్రజ్ఞులు ఏనాటినుంచో హెచ్చరిస్తున్నారు. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగానే ఈ అకాల వర్షాలు ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం లాంటివి పెరిగిపోతున్నాయి. ఇదేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు తదితర ఉపద్రవాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. యేటా దాదాపు మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యల వల్ల ఇటీవల కాలంలో ప్రాణ, ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి విజృంభణకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఆధునికంగా ఎంతో పురోభివృద్ధిలో పయనించినా, మరెంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితి నుంచి మానవుడు బయట పడలేకపోతున్నాడు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావిన్స్‌లో ఒకే రోజు 2021 జులైలో ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని భారత్‌తోసహా అన్ని దేశాలు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిందే. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్తులో ప్రళయాలు, భారీ మూల్యం చెల్లించక తప్పదు.

# మరో ప్రత్యామ్నాయం ఏముంది!

**నీళ్లగారిన ఈ ఎన్నికలవ్యవస్థలో ఓటు విలువను అంచనా వేయటం అనవసరమనిపిస్తున్నది. దొందూదొందే అన్న తీరులో పార్టీలు ఉన్నప్పుడుయింకా కొద్దిమంది స్వతంత్రంగా ఆలోచించేవారు ఈ వ్యవస్థలను బాగుచేయాలని తీవ్రంగా అభిలషిస్తున్నప్పుడు చీకట్లో టార్చిలైట్ మాదిరి యింతకు మునుపు పనిచేసిన మీడియా వ్యవస్థ కాంతిని మార్గంగా మలిచేసాధనాన్ని పోగొట్టుకుంది. మేధావులు, విశ్లేషకులు దారితప్పిన బాటసారులయ్యారు. అధికారయంత్రాంగం గెలిచి పార్టీలనే మోయటానికి లేస్తూ పడుతూ సిద్ధంగా ఉంది. పోలీసులు సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. న్యాయవ్యవస్థ తీర్పుచెప్పే సమయానికి న్యాయానికి కాలం చెల్లిపోతున్నది. ఇన్ని అగచాట్లలోనూ అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాస్వామ్యం మనుగడకోసం ఎన్నికల ఆసరాతోనే దేశానికి దారి చూపిస్తున్నది.**



రావులపాటి సీతారామారావు

సముద్రంలోని ఆటుపోట్ల వల్ల వాతావరణం వేడెక్కటమో చల్లబడటమో జరుగుతుందని అంటారు. భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలే గాదు, వాతావరణం కూడా గాడ్పులతో, వేడిగాలులతో నిండి ఉన్నది. మరీ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో రాజకీయ వాతావరణం, ప్రకృతిలోని వాతావరణం మరీ వేడెక్కిపోవటంతో భరించలేని పరిస్థితి ఏర్పడింది. హీట్‌వేవ్ క్రమేపీ చల్లబడుతుందని దానికి కారణం రాబోయే వర్షాల ప్రభావం అని మీటరాలిజికల్ శాఖ వారు చెబుతున్నా ఎన్నికల గాడ్పులు మాత్రం చండప్రచండంగానే వున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముఖ్యంగా తెలుగురాష్ట్రాలలో (తెలంగాణ-ఎంపీల ఎన్నిక) ఆంధ్రప్రదేశ్‌లో రెండు-ఎంపీ- ఎమ్మెల్యేల ఎన్నిక రసవత్తరం అనటం కంటే భయానకంగా ఎందుకు రూపు దిద్దుకుంటున్నది అంటే చెప్పడం కష్టం. తెలుగు రాష్ట్రాలుగా తెలుగు ప్రజలు విడిపోవడంతో ఏదో బయటకు కానరాని మనస్తత్వ ధోరణి ప్రజలలో కంటే రాజకీయలలో ఏర్పాడ్డదా అన్న అనుమానం క్రమేపీ దృఢపడుతున్నది! ప్రత్యర్థులు కాదు -నాయకులు శత్రువులుగా మారుతున్నారు! ముఠా మనస్తత్వంతో పాటు ఫాక్షన్ గ్రామాలలో కనిపించే ద్వేష భావాలు ముఖ్యంగా ఎ.పిలో పెచ్చరిల్లుతున్నాయి. చిన్న పిల్లలు గిల్లికజ్జా తగాదాల స్వరూపం దాటి చేయికి చేయి కాలుకు కాలు తీసుకొనే ధోరణిలో రాజకీయ నాయకులు, పార్టీల ప్రముఖులు కావాలని చేస్తున్నారో లేక ఏదో విధంగా అధికారం దక్కించుకోవటమే లక్ష్యంగా భావించి చేస్తున్నారో సామాన్య ప్రజానీకానికి అర్థం కావటంలేదు. ప్రత్యర్థి ఏదంటే దానికి విరుద్ధంగా మాట్లాడటం, చర్యలు చేపట్టటం, వర్గాల మధ్య ముదిరిపోతున్న దాఖలాలు ప్రస్ఫుటంగా కనపడుతున్నాయి. ఆర్థిక సమస్యవల్ల సామాన్యజనం, రాజకీయ నాయకులు పార్టీలు ఏదిచెబితే అది నమ్ముతున్నారేమో అన్నశంక మేధావులకు కలుగుతున్నది. అయితే మన దేశంలోని ఆర్థిక అసమానతలను గురించి థామస్ పిక్కెట్ అనే ఫ్రెంచ్ ఆర్థికవేత్త, మరి కొందరు ఆర్థికవేత్తలతో కలసి కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు ప్రస్తావించారు. 1922-2023 సం॥లో ఆదాయం- సంపదలలో అసమానతలు బాగా పెరిగి, బిలియనీర్ రాజ్యం ఉచ్ఛదశలో వుండటమే కాకుండా బ్రిటిష్ వారి పాలన కంటే భారతదేశంలో అసమానతలు మరీ ఘోరంగా వున్నాయని చెప్పారు. సహజంగా తెల్లవారికి మనమంటే పడదు. మన అభివృద్ధి సహించలేక అలాంటి ప్రకటనలు -ఆర్థికవేత్తల రూపంలో చేస్తున్నారని భావించటంలో తప్పులేదు. కానీ కొన్ని గణాంకాలు యివ్వటంతో నిష్కర్షగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత జనాభాలోని ఆర్థికంగా బాగాపైన వున్న ఒకశాతం మందిమొత్తం సంపదలోని 40.1% సంపదను మొత్తం ఆదాయంలోని 22.6% ఆదాయాన్ని సొంతం చేసుకున్నారు. అయితే 50% అట్టడుగు వర్గాలు కేవలం 6.4% మాత్రమే మొత్తం సంపదలో, 15% మొత్తం ఆదాయంలో స్వంతం చేసుకోగల్గుతున్నారు. మచ్చుకు ఇది ప్రస్తావించటం వారి పరిశీలనాంశాలు స్థూలంగా విశ్లేషించుకోవటానికి మాత్రమే! మనటాక్స్ సిస్టమ్ వల్ల యిది జరుగుతున్నదని -ధనికులకు 'వెల్త్‌టాక్స్' గట్టిగా వేస్తేనే ఈ అసమానతలను కొంతలో కొంత అరికట్టవచ్చని వారి అభిప్రాయం. పికెటీ యిచ్చిన డాటాను మనం గణనలోకి తీసుకోకపోయినా ఏవిధంగా ఈ దేశంలో సంపద డిస్ట్రిబ్యూట్ అవుతున్నదో ప్రాథమిక విశ్లేషణకు వినియోగించుకోవచ్చు. కావల్సింది ఆర్థిక స్వాతంత్ర్యం పేద ప్రజలు అనుభవించేటట్లు చేయగలిగితే మెరుగైన ఫలితాలకు వారు ఉత్సాహాన్ని నింపుకొని ముందుకు వెళ్తారు. ప్రభుత్వం సహకారంతో పాటు పేదల ఆర్థికసంపదను ధనికులను కనీసం ఒకస్థాయిలో అందుకొనేట్లు చేయగలిగితే నిజమైన ప్రజాస్వామ్యం ఏర్పడినట్లు అవుతుంది. ఎన్నికల



సమయంలో చెప్పాల్సిన ఆర్థికఅసమానతల గురించి చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజానీకంలో 1% మాత్రమే ఆర్థిక ఎదుగుదల బాగా సాధించుకున్నారు. కార్పొరేట్ సంస్థలనూ, రియల్ ఎస్టేట్ వ్యాపారాలనూ, మత్తుమందుల పానీయాలను విచ్చల విడిగా ఉత్పత్తి చేస్తూ ఆదాయాన్ని సాధించుకుంటున్నారు. -శ్రామిక సంపదను పెట్టుబడిగా పెట్టి పేదవారు కొంతమేర సంపాదించుకుంటున్నా, వారి ఎదుగుదల తగ్గట్టులేకపోవడం, ఉత్పత్తిలో, భాగస్వాములవుతున్నారు కానీ, లాభాలలో, భాగస్వాములుగా లేకపోవటం వల్ల హెచ్చుతగ్గుల పరిణామం సంభవిస్తున్నది. అధికారం సంపాదించుకోవటానికి అందుకునే రాజకీయ పార్టీలు కొత్త ఎత్తుగడను అమలు చేస్తున్నాయి. ఉచితాలను పేదవారి మీద అధికారం కోసం రాజకీయ పార్టీలు ఎరగావేయడంలో వారి ఓటులనే గాలంలో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి ఓటర్లు చిక్కుకొనిపోతున్నారు. సంక్షేమం పేరిట జరిగే మోసాన్ని పసిగట్టినా, సత్వరం చేతిలో పడే డబ్బునే లెక్కలోకి తీసుకుంటున్నారు కానీ -క్రమేపీ జరిగే అభివృద్ధిని లెక్క చేయటం లేదు. అభివృద్ధి సంపద సృష్టికి తోడ్పడుతుంది. సంక్షేమం సత్వర ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. ప్రజలలోని ఓటర్లు దానినే ప్రస్తుత పరిస్థితులలో కోరుతున్నట్లు కనపడుతున్నది. దశాబ్దాల కింద రాజకీయ నాయకుల ప్రాపకంతో వ్యాపారాలను అభివృద్ధి చేసుకున్న పెద్ద మనుషులు డబ్బుతో రాజకీయాలలో ప్రవేశిస్తే మరింత డబ్బును సంపాదించుకోవచ్చని, క్రమక్రమంగా రాజకీయ నాయకులు పార్టీలలో ప్రముఖులై ప్రజాస్వామ్యాన్ని ధనికస్వామ్యంగా మార్చటంలో కృతకృత్యులయ్యారు. రాజకీయాల్లో రుచి దొరికిన తర్వాత రాజకీయాన్ని వ్యాపారంగా మార్చేసారు. ధనికులతోపాటు వారికి సహాయులుగా వున్న భుజబలం గలిగిన కుల నాయకులు నెమ్మది నెమ్మదిగా వారితోపాటు రాజకీయ నాయకులుగా మారారు. ఆ విధంగా రూపాంతరం చెందిన రాజకీయ వ్యవస్థలో వావిలాల గోపాలకృష్ణయ్యల కోసం, దామోదరం సంజీవయ్యల కోసం, పుచ్చలపల్లి సుందరయ్యల కోసం, టంగుటూరి ప్రకాశంల కోసం, జమలాపురం కేశవరావుల కోసం వెతకటం అనవసరం అనుకున్న సామాన్యులు, మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోయినట్లు ప్రజాస్వామ్యంగా పిలువబడే ధనప్రజాస్వామ్యంలో భాగం కావటం తప్పులేదు. కొత్తగా స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో గ్రామాలలో తిరుగుతూ జనంలోమమేకమై ఇక్కడ పాఠశాల ఉంటే బాగుండు. అక్కడ వైద్యశాల వుంటే వైద్యం అందుబాటులో వుండేది కదా అని ఆలోచించి గ్రామస్థాయి నాయకులను ప్రజలు ఆదరించి శాసన సభలకు పంపించి, సమాజానికి ఉపయోగపడే సౌకర్యాలను పొందటంతోపాటు ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడిన నాయకులను ఎన్నుకోవటం జరిగింది. ఆ రోజులు కనుమరుగయిన తర్వాతసామాన్యులు కూడా రాజకీయ నాయకుల మాదిరి ఆర్థికంగా తాము కూడా ఎందుకు లబ్ది పొందకూడదనే సహజమైన ఆలోచన వల్ల ఓటును నోటుగా తమకు అక్కరకు వచ్చే ఆయుధంగా ఎన్నికల సమయంలో మల్చుకోసాగారు. పార్టీలు పేరుకు మాత్రమే సిద్ధాంతాలు చెప్పుకోవడానికే, కావల్సింది సమాజాభివృద్ధి కాదు. స్వయంగా అభివృద్ధి చెందటం అనేది ప్రజాస్వామ్యం అనే ముసుగులో ఏకైక లక్ష్యంగా మారింది. ఆర్థిక అంతరాలు పోవటం పేపరుకే పరిమితం అయింది. అయిదేళ్ల కొకసారి వచ్చే ఎన్నికలు మళ్లీ అధికారం కోసం వచ్చే ఎన్నికలుగా మారిపోయాయి. అభివృద్ధి అనేది సంక్షేమం ముసుగులో అందే ద్రాక్షపండు అయింది. 2024 సార్వత్రిక ఎన్నికలు మరో విధంగా ఉంటాయి. అని భావించటం పగటి కల కనటం లాంటిదే! పెచ్చరిల్లిన పుండు మాదిరి ప్రహసనం తయారయింది. పార్టీలు వుంటున్నాయి. కానీ ఏనాయకుడు ఏ పార్టీలోకి మారుతున్నాడో తెలుసుకోవడం, ఎన్నికలు యివ్వాళో రేపో జరుగుతున్నప్పుడు బహు కష్టంగా మారుతున్నది. నీళ్లగారిన ఈ ఎన్నికలవ్యవస్థలో ఓటు విలువను అంచనా వేయటం అనవసరమనిపిస్తున్నది. దొందూదొందే అన్న తీరులో పార్టీలు ఉన్నప్పుడుయింకా కొద్దిమంది స్వతంత్రంగా ఆలోచించేవారు ఈ వ్యవస్థలను బాగుచేయాలని తీవ్రంగా అభిలషిస్తున్నప్పుడు చీకట్లో టార్చిలైట్ మాదిరి యింతకు మునుపు పనిచేసిన మీడియా వ్యవస్థ కాంతిని మార్గంగా మలిచేసాధనాన్ని పోగొట్టుకుంది. మేధావులు, విశ్లేషకులు దారితప్పిన బాటసారులయ్యారు. అధికారయంత్రాంగం గెలిచి పార్టీలనే మోయటానికి లేస్తూ పడుతూ సిద్ధంగా ఉంది. పోలీసులు సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. న్యాయవ్యవస్థ తీర్పుచెప్పే సమయానికి న్యాయానికి కాలం చెల్లిపోతున్నది. ఇన్ని అగచాట్లలోనూ అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాస్వామ్యం మనుగడకోసం ఎన్నికల ఆసరాతోనే దేశానికి దారి చూపిస్తున్నది. ●

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



మోక్ష గుండం విశ్వేశ్వరయ్య

మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.



షేక్స్పియర్

# పథకాల మోత సరే.. పన్నుపోట్లు తగ్గించరా?

తిరుమలశెట్టి సాంబశివరావు

నేడు మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలతోనే ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయ పార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. అయితే ప్రజానీకం సుపరిపాలన అందించిన శ్రీజ్యోతిబసు, మాణిక్ సర్కార్, నవీన్ పట్నాయక్ వంటి నిరాడంబర, ఆదర్శ నేతలనే సుదీర్ఘ కాలం ఆదరించాయి. ఆదరిస్తున్నాయి. మన రాజకీయ నేతలు ఇలా పోటాపోటీగా పాలన గాలికి వదిలి, పంచుడు పథకాలను ప్రకటిస్తూపోతుంటే ఏ రాయి అయితేనేం ఊడకొట్టుకోవడానికి అనే స్థాయికి ప్రజలు నిర్లిప్తత ధోరణికి వస్తున్నారు. ఏ ప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి. అయితే సొంత సొమ్ము కాదులే అనే ధైర్యంతో మన రాజకీయ నాయకులూ, మరోవైపు పథకాల వ్యయం వివిధ పన్నుల రూపంలో ప్రజానీకంపై పెరుగుతూ పోతుంటే దంచి నమ్మకు బొక్కిందే దక్కుదల అనే సామెతలా వచ్చిన వరకే దక్కుదల అని, ధనికులు కూడా పథకాలకు ఎగబడుతున్నారు. ఇలా పథకాల పెంపుతో విద్యుత్, ఇంధన ధరలు, ఇంటి పన్నులు, బస్సు ఛార్జీల వంటివి భారీగా పెంచుతూ పోతుంటే సంచి లాభం చిల్లి పూడ్చింది అన్నట్లు వారు లబ్ధి పొందకపోగా ఆ పథకాలను పొందని, ఆశించిన సామాన్యులు





ఈ అదనపు భారాలు మోయలేకపోతున్నారు. మనదేశం ఐటి, ఆటో, రియల్ ఎస్టేట్ వంటి రంగాలు అనూహ్యంగా అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదిగినా, సమాజం ఇంకా ఆ స్థాయిలో ఎదగలేదు. ప్రభుత్వాల అడ్డగోలు పన్నుల బాదుడుతో ప్రజలు అష్టకష్టాలూ పడుతూ కూడా ప్రశ్నించే నైతిక హక్కును ప్రలోభాల మాయలో కోల్పోతున్నారు. గతంలో చిన్నపాటి విద్యుత్ ఛార్జీలు, పెట్రోలు ఛార్జీల పెంపు వంటి వాటిపై పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు జరిగాయి. ఇప్పుడు నిర్హేతుకంగా నిత్యం పెంచుతున్నా ప్రశ్నించలేకపోతున్నాం. ఆ పన్నుల బాదుడు తగ్గిస్తామని నిన్న మొన్నటివరకూ చెప్పిన మన రాజకీయ నాయకులు ఆ ఊసే ఎత్తడం లేదు. కనుక పెరిగిపోతున్న ఈ పన్నుల భారం ఉపశమనం కొరకు ఇకనైనా ప్రజలు ఈ నేతలను డిమాండ్ చేయాలి. కనీసం మేధావులు, విద్యావంతులైనా ఈ విషయంలో ప్రజలను చైతన్యపరచాలి. ఈ జనాకర్షక పథకాల పెంపుతోనే ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, అక్రమాలు ప్రజల్లో బాధ్యతారాహిత్యం, దుర్వ్యసనాలు, నేరాలు, పాశ్చాత్య విలా సంస్కృతి పెరిగి సమాజం కల్మషమైపోతుంది. అవినీతి, అక్రమాలకు తావులేని పన్నుల భారం సహేతుకంగా తగ్గిస్తే ప్రజలందరికీ ప్రయోజనమే. కనుక మన నేతలు ఇకనైనా ఈ అంశాన్ని తీవ్రంగా పరిశీలించాలి. ●

# ప్రజావాక్కు



## ఓటు శాతాన్ని పెంచాలి

ప్రతీ జిల్లాలో ఓటర్ల సంఖ్య వివరాలను, పోటీ అభ్యర్థుల జాబితాలు నియోజకవర్గాల వారీగా వెలువడుతున్నాయి. ఓటు శాతాన్ని పెంచాలని అధికార్లు కృషి చేస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మొదలైన రోజున ఫారం 12 సమర్పించిన 25532 ఓటర్లలో సొంత ఫెసిలిటేషన్ కేంద్రంలో 30 ఓటర్ల పేర్లు గాల్లంతవడం ఆశ్చర్యకరం. సంతృప్తికరంగా ఎన్నికల విధులకు 23,900 మందిని నియమించి ఉండగా ఈ విధమైన ఇబ్బంది ఓటర్లను అసహనానికి గురిచేయడం, సంబంధిత అధికారులు స్పందించకపోవడంఇక జరగకుండా జిల్లా ఎలెక్టోరల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించడం అవసరం. వచ్చిన వారు వెనుదిరగడం జరిగితే పోలింగ్ శాతం పరిస్థితి ఏమిటి.

-బి. మేఘనదం, విశాఖపట్నం

## అధిక మోతాదులో మందుల వినియోగం

తెలంగాణలో రైతులు క్రిమిసంహారకాలను మితిమీరి వినియోగిస్తున్నారని పలువురు వ్యవసాయక్షేత్రంలో అనుబంధముఉన్న శాస్త్రనిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా పెస్టిసైడ్స్‌ను వినియోగిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచింది అని తమ నివేదికలో వెల్లడయింది. 2014లో రాష్ట్రంలో సగటు 282 మెట్రిక్ టన్నుల పురుగు మందులను వినియోగిస్తుండగా ఇప్పుడు ఏకంగా ఆరువేల మెట్రిక్ టన్నులకుచేరడం వ్యవసాయ, పర్యావరణ శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడంతో క్రిమిసంహారకాల వినియోగం కూడాభారీగా పెరుగుతోందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ప్రాంతీయ కౌన్సిల్స్ పునరుద్ధరణ

ఈమధ్యన అధికరణం 244(1)చుట్టే రాష్ట్రాల భవితవ్యం తిరుగుతున్నది. ఒకవైపు అస్సాం మరోవైపు లద్దాక్ తమను ఆరో షెడ్యూల్‌లో చేర్చాలి అని తమ నిర్ణయాధికారం తమకే ఉండాలని తమ ఆర్థిక, శాసనాధికారాలు తమ చేతుల్లోనే ఉండాలి అని తమ అస్తిత్వాన్ని ఇంకొకరికి కలుగచేసుకునే అధికారం ఇవ్వకూడదని పోరాటం చేస్తున్నాయి. నిజానికి 22వ రాజ్యాంగ సవరణ ద్వారా 1969లో అధికరణం 244(1)ను రాజ్యాంగానికి చేర్చారు.

-భారత అవినాష్, జనగామ

## పెరుగుతున్న అవినీతి

ప్రభుత్వంనెలనెల టంచన్‌గాఅందించే వేలాదిరూపాయల జీతాలతో ఎంతో హుందాగా ఉండాల్సిన బాధ్యతగా మెలగాల్సిన కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు నెలవిడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పనిని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి చిన్న, సన్నకారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తూ తమ వికృత, నికృష్ట నైజాన్ని చాటుకుంటుండటం తీవ్ర హేయమైన, ఆక్షేపణీయమైన విషయం. ఆ విధంగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల డబ్బుపిచ్చి ఏ విధంగా తయారు అయింది అంటే అయ్యగారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది లాగా. కాస్తో, కూస్తో సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే వారికి ఆ రోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు సామాన్యప్రజలను ఒక జలగల్లాగా పీక్కుతింటూ వీరిని సస్పెండ్ చేస్తున్నప్పటికీ వీరి వక్రబుద్ధిలో ఏమాత్రం మార్పు రావడంలేదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## యువ ఆటగాళ్లకు మొండిచేయి

జూన్ రెండు నుండి జరిగే ప్రపంచ వరల్డ్ టి20 క్రికెట్ కప్‌కు ఎన్నికైన భారత జట్టును చూస్తుంటే కాస్తంత నిరాశ కలగక మానదు. విధ్వంసకరబాట్స్మెన్‌రింకూసింగ్‌కు చోటివ్వకపోవడం, ఐపిఎల్‌లో దారుణంగా విఫలమైన హార్దిక్ పాండ్యాను వైస్ కెప్టెన్‌ను చేయడం, పేస్‌కు అనుకూలించే పిచలపైన నలుగురు స్పిన్నర్లను తీసుకొని ముగ్గురు పేసర్ల బృందానికే పరిమితం కావడం ప్రశ్నార్థకమయింది. గత యేడాది అంతా టి20లలో పాల్గొనకపోయినా సీనియర్లకు సెలెక్షన్ కమిటీ పెద్ద పీట వేసింది. అప్పుడు సెలెక్టర్లు చేసిన తప్పే ఇప్పుడు కూడా చేయడం, ప్రతిభ ఉన్న యువ ఆటగాళ్లకు మొండి చేయి ఇవ్వడమే.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రోడ్ల మరమ్మతు చేపట్టాలి

చాలా చోట్ల రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. పలు చోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. దెబ్బతిన్న రోడ్ల వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. బిటి రోడ్లుగా మార్చుటకు కంకర వేసి వదిలేయడంతో కంకర పైకి రావడంతో దానిపై వాహనాలు నడపడం కష్టంగా మారింది. కొన్ని సందర్భాల్లో వాహనాలపై వెళ్తున్నవారు కింద పడిపోతున్నారు. ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలి. ప్రయాణికుల ఇక్కట్లు దూరం చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆంధ్రలో అందలం ఎవరిదో?

కనుమ ఎల్లారెడ్డి

ఎన్నికల భేరి మోగింది. ప్రధాన పార్టీలు తలమునకలుగా ఉన్నాయి. పోటీ వై.యస్.ఆర్‌సిపి, తెలుగుదేశం, జనసేన, బిజెపి మధ్య. వీటిలో వైయస్‌ఆర్‌సిపి ఒంటరిగా 175 స్థానాలకు పోటీ చేస్తుంటే, తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీలు ఒక కూటమిగా పోటీ చేస్తున్నాయి. మెజారిటీ స్థానాలు తెలుగుదేశం పోటీచేస్తోంది. జనసేన, బిజెపి నామమాత్రపు సీట్లలోనే పోటీ చేస్తున్నాయి. అంటే వాటికి కూడా తెలుసు. తెలుగుదేశం అండ లేనిదే గెలుపు కష్టమని. అందుకే కొన్ని స్థానాలకే అవి మొగ్గుచూపాయి. ఆంధ్రాలో ఉనికి చాటుకోవాలని బిజెపి ఉంది. జనసేన ఇప్పుడు పొత్తుపెట్టుకున్నా రాబోయే రోజులలో దాని ప్రభావం ఎంత అన్నది తెలుస్తుంది. ఇప్పుడు కనీసం పదికిపైగా స్థానాలు అది గెలుచుకోవాలి. బిజెపి కూడా అంతే. తెలుగుదేశం ఖరాఖండిగా మెజారిటీ స్థానాలు గెలవడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే వై.యస్.ఆర్‌సిపి 175 మావే అని చెప్పటం చూస్తుంటే ఈసారి ఎన్నికలు హోరాహోరీగా సాగుతాయి అనిపిస్తోంది. పాలకపక్షం గెలుపు మాదే అనే ధీమాతో ఉంది. కూటమి కూడా మాదే అధికారం అనే ధోరణిలో ఉంది. మరి ఓటరన్న ఏవైపునకు మళ్లుతాడో. ఏదిఏమైనా ఈ ఎన్నికలలో డబ్బు మంచినీళ్ల మాదిరిగా ఖర్చు అవటం ఖాయం. ప్రధాన పార్టీల వందిమాగాదులకు అడిగినంత ఇవ్వాల్సిందే. ఇదే తరుణంలో ఓటర్లకు కూడా డబ్బు ఎర చూపుతారు. డబ్బు ఎవరు ఎక్కువ ఇస్తే వారికే మా ఓటు అన్న చందంగా కనిపిస్తోంది. వ్యక్తి గుణగణాలకు ప్రాముఖ్యత లేనేలేదు. డబ్బు ఎవరు ఎక్కువ వెదజల్లితే వారికే పట్టం. ముఖ్యంగా డబ్బును అరికట్టే బాధ్యత ఎన్నికల సంఘానిదే. కొంత మంది పౌరులు డబ్బు వద్దన్నా, వారి ఓటు మాకు పడదు అనే దిశలో పార్టీలు ఉన్నాయి. ఇంకా కొంత మంది మాకు డబ్బు ఇవ్వలేదు, మేము ఎందుకు ఓటు వేయాలి అని బాహాటంగానే అంటున్నారు. ఇంకా కొంత మంది మాకు డబ్బు ఇస్తే ఓటు వేస్తాం అని అనడం చూస్తున్నది. అందుకే పార్టీలు డబ్బు పంచాల్సిందే. ఇది నేరం అయినా రహస్యంగా, గుట్టుగా సాగుతోంది. ఇక్కడ డబ్బు అందని వాళ్లు కచ్చితంగా ఓటు వేయరు ఇది నగ్నసత్యం. ఏ కొద్ది మందో డబ్బు ఇవ్వకపోయిన ఓటు వేస్తారు. ఇలాంటి వాళ్లు చాలా స్వల్పం. ఇది తెలిసేమో జగన్ పార్టీ బటన్ నొక్కుడు విధానం చేపట్టింది అనే అనుమానం రాక మానదు. నేడు అందరి ఖాతాలలో డబ్బు పడుతోంది. దీనికి దీటుగా కూటమి కూడా ఉచిత తాయిలాలు ప్రకటించింది. బస్సులలో స్త్రీలకు ఉచిత ప్రయాణం అటువంటిదే. ఇది బాగా పనిచేయవచ్చు. గంపగుత్తుగా స్త్రీల ఓట్లు పడవచ్చేమోననిపిస్తోంది. వృద్ధులకు ఎంత





పింఛన్ ఇస్తారో తెలియడం లేదు. కాంగ్రెస్ మాత్రం ఐదు వేలు చెప్పింది. వాళ్లు అధికారంలోకి వస్తారో, రారో తెలియదు. కూటమి ఎంత పింఛన్ అని చెప్పలేదు. వై.యస్.ఆర్.పార్టీ కూడా ఆ ఊసు ఎత్తలేదు. ఒకటవ తేదీన ఇస్తామని చెబుతున్నా, ఈ పద్ధతి బాగాలేదు. వారు ఊరిలో ఉన్నా, లేకపోయినా అకౌంట్లో వేసేస్తే మేలు అనే మాట వినిపిస్తోంది. ఎలాగు వృద్ధులకే పింఛన్ కాబట్టి వారు ఉన్నా, ఊర్లో లేకపోయినా అకౌంట్‌లో వేయాలి. ఎలాగు ఇంటికి వస్తారు కాబట్టి వ్యక్తిని చూచి అమౌంట్ అకౌంట్‌లో వేయాలి. పింఛన్ తీసుకునే వ్యక్తి ఒకవేళ మరణించి ఉంటే ఎలాగు తెలుస్తుంది. కాబట్టి అది రద్దు చేయవచ్చు. అందుకనే కూటమి అధికారంలోకి వస్తే వలంటీర్లను తొలగించడం అంటున్నారు. ఇక రేషన్ విధానం సవ్యంగా సాగటం లేదు. రేషన్ బియ్యం తీసుకుంటూ ఉన్నా అది పక్కదారిలోకి వెళుతోంది. చాలా మంది కార్డు ఉంది కాబట్టి తీసుకుంటున్నాం అంటున్నారు. దీనిస్థానంలో డబ్బులు ఇస్తే ప్రయోజనకరం. ఎందుకంటే అందరూ బియ్యం మేలు రకంవే వాడుతున్నారు. కందిపప్పు, కొన్ని రకాల వస్తువులు ఉండడం లేదు. వచ్చిన ప్రతివారికి ప్రభుత్వం చెప్పిన వస్తువులు ఇవ్వాల్సిందే. ఇవ్వకపోతే అక్కడ ఓ ట్రోల్ ఫ్రీ నెంబర్ ఉండాలి. ఎవరికైనా ఏ వస్తువు అందకపోతే ఆ నెంబర్‌కు ఫోన్ చేస్తే అధికారులు వచ్చి తగిన చర్యలుతీసుకోవాలి. అప్పుడు యజమానులకు భయం ఉంటుంది. నిబద్ధతతో వ్యవహరిస్తారు. ప్రజాప్రయోజనాలు సక్రమంగా చేసే ఏప్రభుత్వమైన మనుగడ సాగిస్తుంది. బస్సులలో స్త్రీలకు ఉచిత సౌకర్యం కల్పిస్తే, పురుషులకు టికెట్స్ ధర తగ్గించాలి. సీనియర్ సిటిజన్స్‌కు ఉచితంగా రాష్ట్రమంతా పర్యటించే సౌలభ్యం ఉండాలి. ఇవన్నీ చేయాలి అంటే ప్రభుత్వం మీద భారం పడడం ఖాయం. అందుకనే ప్రతిపార్టీ ఆచితూచి అడుగువేయాలి. అనవసర వాగ్దానాలు ఇచ్చిఅమలులోకి రాకపోతే వ్యతిరేకత వస్తుంది. ఆంధ్రాలో ఎవరు తాయిలాలు భారీగా ప్రకటిస్తారో వారిదే గెలుపు ఉండొచ్చు. ఈవిషయంలో వై.యస్.ఆర్.సిపి చాలా ఆశలు పెట్టుకుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తే ప్రజలు హర్షిస్తారు. ఎన్నికల ముందు అమలుచేయడం మంచిదికాదు. పాలకపక్షం నుండి డి.ఎస్.సి ఆ విధంగా చూసే అపప్రద మూటకట్టుకుంది. ఇలాంటివి చేయకూడదు. కూటమి ఏటాఏటా అని ఊదుతోంది. ఇది ఎంత మాత్రమో తెలియదు. ఇందులో ఎవరి అస్త్రాలు వారికి ఉన్నాయి. ఏవి అమలు అవుతాయో, ఏవి కావో చెప్పడం కష్టం. ఎవరు అధికారంలోకి వచ్చినా విమర్శలు ఉంటాయి. కుర్చీ కాపాడుకోవడంతోనే సమయం వృధా అవుతుంది. ఇక నాయకుల అలకలు, బుజ్జగింపులు మామూలే. అందరికీ పదవులు కావాలి. లేకపోతే తిరుగుబాటు. ఈ విధానం పోవాలి. పాలక పక్షం అయినా, కూటమి అయినా లోలోపల వారి వారి అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసేవారు ఉన్నారు. ఇది వారి విచక్షణకు వదలాలి. మనమంతా ఒకటే అనే నమ్మకం ప్రతిపార్టీకి ఉండాలి. లేకపోతే పార్టీలకు భవిష్యత్ ఉండదు. జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో ఓటరు ఏపార్టీని అందలం ఎక్కిస్తాడో తేలనున్నది. ఓటరు డబ్బుకు ఆశపడక మంచి పార్టీకి, మంచి వ్యక్తికి ఓటువేయాలి. ●

# రిజర్వేషన్లపై 50% పరిమితులు తొలగిస్తాం

## రత్లాం ర్యాలీలో రాహుల్ గాంధీ



**రత్లాం(ఎంపి), మే 6:** సుప్రీంకోర్టు విధించిన 59 శాతం రిజర్వేషన్ పరిమితులను ఎత్తివేస్తామని దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజన కులాలకు సంబంధించిన రిజర్వేషన్లలో సడలింపులు తెస్తామని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇండీకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో రిజర్వేషన్ పరిమితిని తొలగించేందుకు కృషిచేస్తామని, 50శాతం పరిమితులను తొలగించి అట్టడుగు వర్గాలకు న్యాయంచేస్తామన్నారు. మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ ఈ ఎన్నికలు రాజ్యాంగం పరిరక్షణకోసం జరుగుతున్నాయని, బిజెపి ఆర్ఎస్ ఎస్ లు రాజ్యాంగాన్ని రద్దుచేసే కుట్రలుచేస్తున్నాయని, సమూలంగా మార్చాలన్న లక్ష్యంతో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ఇండి కూటమి ఈ కుట్రలనుంచి రాజ్యాంగపరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగం మనకు నీళ్లు, అడవి, భూమిలపై హక్కులు కల్పించిందని, నరేంద్రమోడీ వాటిని తొలగించాలని చూస్తున్నారని, వాటిపై ఆయనకు మాత్రమే పూర్తి అధికారాలుండేటట్లుచూస్తున్నారని ఆరోపించారు. ఆయనకోసమే 400 సీట్లు ఈసారి వస్తాయని అందుకు ప్రజలు సహకరించాలంటూ కోరుతున్నారని, ఇలాంటి కుట్రల యత్నాలను భగ్నం చేస్తామన్నారు. 400 కాదు కదా వారికి 150 సీట్లుకూడా రావడం కష్టమేనన్నారు. రిజర్వేషన్లు తొలగిస్తామని చెపుతున్నారని, అది ఎంతమాత్రం వీలుకాదన్నారు. 50శాతం పరిమితిని తొలగించి తాము రిజర్వేషన్లను పొడిగిస్తామని చెప్పారు. నిరుపేదలు, వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలకు మరింతగా రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఎన్నికల పుణ్యమా అని రాజ్యాంగం, రిజర్వేషన్లు ఇపుడు అటు స్వపక్షం విపక్షాల్లో ప్రధాన అజెండాగా నడుస్తున్నాయి. ప్రధానిమోడీ తన ప్రసంగాల్లో కాంగ్రెస్ పార్టీ ఓబిసి రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు కేటాయించే కుట్రలుచేస్తోందని, తాను ఉన్నంతకాలం అది ఎంతమాత్రం జరగనివ్వనని గుజరాత్‌లోని బనసకాంత ర్యాలీలో ప్రకటించారు. మతంపేరిట రిజర్వేషన్లను ఇవ్వం రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు దుర్వినియోగంచేయనివ్వమని కాంగ్రెస్ యువరాజు హామీ ప్రకటించగలరా అని సవాల్ చేశారు. మతం పేరిట రాజ్యాంగం ఎక్కడా రిజర్వేషన్లు కల్పించలేదన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ తరపున ఇపుడు రాహుల్ రత్లాం ర్యాలీలో మాట్లాడుతూ ఆదివాసీలపై జరిగిన దాడులు అత్యాచారాల గురించి ఎన్డీయే, మోడీ ఎప్పుడూ పట్టించు కోరని, మీ భూమిని వారు లాగేసుకుంటారని, మీడియాకూడా ఎక్కడా ప్రచురించదని, అందుకు కారణం ఈ మీడియా కంపెనీల్లో ఆదివాసీలు ఎక్కడా లేకపోవడమేనని అన్నారు. దేశంలో 90 మంది అధికారులు ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, వారే బడ్జెట్లు కేటాయిస్తారని, ఈ 90 మందిలో కేవలం ఒక్కరు మాత్రమే ఆదివాసీ ఉంటే ముగ్గురు వెనుకబడిన తరగతులు, దళితకులాలకు సంబంధించి ముగ్గురుమాత్రమే ఉన్నారన్నారు. ఈ కులాలకు చెందినవారు మీడియాలోగాని లేదా కార్పొరేట్‌రంగంలోగాని ఎక్కడా లేరన్నారు. అందువల్లనే మేం కులగణన చేపట్టాలని, ఆర్థికసర్వే చేపట్టాలని నిర్ణయించామన్నారు. రైతులకు కనీస గిట్టుబాటు ధరను చట్టబద్దంచేయడం, రుణమాఫీలు చేస్తామని హామీ ఇచ్చారు. మేం ఇచ్చిన హామీలు మీ జీవితాలను మార్చేస్తాయన్నారు. ఈనెల 13వ తేదీ రత్లాం నియోజకవర్గపోలింగ్ జరుగుతుంది. నాలుగోదశలో ఇక్కడ పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెస్‌పార్టీమాజీ ఎంపి కేంద్రమాజీ మంత్రి కాంతిలాల్ భూరియాను పోటీకి దించింది. బిజెపి నుంచి అనితా సింగ్‌చౌహాన్ పోటీలో ఉన్నారు. 2019లో ఇక్కడ బిజెపి అభ్యర్థే గెలు పొందారు.

# గుజరాత్‌లో ఓటు వేయనున్న ప్రధాని!

**అహ్మదాబాద్,మే 6:** ప్రధాని నరేంద్ర మోడీ.. తన ఓటు హక్కును మంగళవారం వినియోగించుకోనున్నారు. అహ్మదాబాద్‌లోని నిషాన్ ఉన్నత పాఠశాలలో ఆయన తన ఓటు వేయనున్నారు. దేశవ్యాప్తంగా మూడో దశ పోలింగ్‌రేపు జరగనుంది. అందులో భాగంగా గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు రేపే పోలింగ్ జరుగుతుంది. మరోవైపు అహ్మదాబాద్ నగరంలోని ఆరు పాఠశాలకు ఈమెయిల్ ద్వారా బాంబుబెదిరింపులు వచ్చాయి. దీంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించింది.

# పాకిస్థాన్ గాజులు తొడుక్కోలేదు..భారత్‌కు వార్నింగ్ ఇచ్చిన ఫరూక్ అబ్దుల్లా



**శ్రీనగర్, మే 6:** పీఓకేను భారత్‌లో విలీనం చేస్తామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై జమ్ముకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. పీఓకేను భారత్‌లో కలపాలని చూస్తే పాకిస్థాన్ గాజులు తొడుక్కుంటూ కూర్చేదని భారత్‌కు వార్నింగ్ ఇచ్చారు. రక్షణశాఖ మంత్రి ఆదేశిస్తే అధికారుల ముందుకు సాగుతాయి. కానీ పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయన్న విషయం మర్చిపోవద్దంటూ హెచ్చరించారు. ఆయన కామెంట్స్ ప్రస్తుతం పెనుదుమారాన్ని రేపుతున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో భాగమని పార్లమెంట్ తీర్మాణం చేసినట్లు విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ గుర్తు చేశారు. పీఓకే గురించి ప్రజలు మర్చిపోయేలా చేశారని,అయితే దాన్ని ఇప్పుడు తిరిగి తీసుకోవ డానికి భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు.

**రాజ్‌నాథ్ సింగ్ ఏమన్నారంటే..** దేశంలోఎన్నికల వాతావరణం నెలకొలి ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో భారత్‌పై దుష్ప్రచారం చేసేవారికి తగిన గుణపాఠం చెబుతామని చైనా,పాకిస్థాన్‌లకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏప్రిల్ 11న హెచ్చరించారు. ప్రధాని మోడీ అధికారంలో ఉండగా భారతదేశం నుంచి ఒక్క అంగుళం భూమిని ఆక్రమించలేరని అన్నారు.ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ భరించాల్సి వస్తుందని దాయాది దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పీఓకే ఇండియాదేని స్పష్టం చేశారు.ఉగ్రవాదాన్ని నియంత్రించలేమని పాక్ భావిస్తే భారత్ సహకరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. దేశం సురక్షితంగా ఉందని,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేన్నారు. జమ్ముకశ్మీర్ నుంచి 370ని తొలగించినప్పటి నుండి రాళ్లదాడి వంటి ఘటనలు జరగలేదన్నారు.తమను కశ్మీర్‌లో విలీనం చేయాలని పీఓకే ప్రజలు కోరుతారని అన్నారు.

# కన్యాకుమారి బీచ్‌లో కొట్టుకునిపోయిన ఐదుగురు వైద్యవిద్యార్థులు

**చెన్నై, మే 6:** ఐదుగురు వైద్యవిద్యార్థులు కన్యాకుమారి తీరం వద్ద సముద్రంలో కొట్టుకుని పోయినట్లు అధికారులు ప్రకటించారు. వైద్య విద్య చివరి సంవత్సరం చివరివారాల్లో ఉన్న ఈ ఐదుగురు మూతపడిన ప్రైవేటు బీచ్‌లో స్విమ్మింగ్‌కోసం వచ్చారు. ఐదుగురు విద్యార్థుల్లో ఇద్దరు మహిళా విద్యార్థినులు కూడా ఉన్నారు. ఈ ఐదుగురు బృందం మూసివేసిన లేమూర్ బీచ్‌లో స్విమ్మింగ్ చేసేందుకు వెళ్లారని, అయితే ఆబీచ్‌కు సముద్రపు అలల తాకిడి ఎక్కువ ఉన్నందున మూసివేసారని, ప్రస్తుతం విచారణ కొనసాగిస్తున్నట్లు కన్యాకుమారి జిల్లా ఎస్‌పి సుందరవదనం తెలిపారు. ఆదివారం కన్యా కుమారిలో జరిగిన ఒక పెళ్లి వేడుకకు వీరంతా కలిసి వచ్చారని, తిరుచిరాపల్లి ఎస్ఆర్ఎం వైద్యకళాశాలలో వీరంతా చదువుతున్నారని, పెళ్లి అనంతరంచిన్న గ్రూపులుగా విడిపోయి పర్యాటక పట్టణంలో కలియతిరిగారని, ఈ ఐదుగురు గ్రూప్‌మాత్రం ప్రైవేటు బీచ్‌కు వచ్చారన్నారు.

# సత్సంబంధాల కొనసాగింపులో మోడీ దిగ్రేట్..

## బిజెపినేత బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి



**న్యూఢిల్లీ, మే 6:** ప్రధాని హోదాలో ఎంత బిజీ కార్యక్రమాలతో గడుపుతున్నప్పటికీ సంబంధాలను కొనసాగించడంలో మోడీకి మించిన వారు లేరని పద్మశ్రీ అవార్డుగ్రహీత, బిజెపినేత మిథున చక్రవర్తి పేర్కొన్నారు. ఎలాంటిప్రశ్నలకైనా వెంటనే స్పందిస్తారని పేర్కొన్నారు. అంతేకాదు తాను ఇచ్చిన లఘుసందేశానికి ఆయన సుదీర్ఘ జవాబు ఇచ్చారని, 23 నిమిషాలనిడివి కలిగిన జవాబు ఇచ్చారన్నారు. బెంగాల్‌లో తాను మొట్టమొదటిసారి మోడీని కలుసుకున్నపుడు ఆ అనుభూతి మాటల్లో వర్ణించలేనిదన్నారు. కేవలం తనకోసమే ప్రధాని 10 నిమిషాలపాటు మాట్లాడారని అంత బిజీ సమయంలోకూడా తనతో మాట్లాడటం తనకు ఎంతో గర్వకారణంగా నిలిచిందన్నారు. సభ తర్వాత వెంటనే తనను పిలిచి మిథున్‌దా నేను మీతో మాట్లాడాలనుకుంటున్నానని చెప్పారని మిథున్ గుర్తుచేసుకున్నారు. ఆ పదినిమిషాలపాటు జరిగిన ముఖాముఖి ఎంతో హుందాగా నడిచిందన్నారు.

# అణ్వాయుధాల కసరత్తు మొదలుపెట్టండి సైన్యానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశం



**మాస్కో, మే 6:** ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగిస్తోన్న రష్యా.. తమ లక్ష్యం నెరవేరే వరకూ దాడులు చేస్తామని చెబుతోంది. ఈ క్రమంలో అణ్వాయుధాల ప్రయోగానికీ వెనకాడబోమని హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో మరింత దూకుడు పెంచిన అధ్యక్షుడు పుతిన్.. ఉక్రెయిన్ సమీపంలో అణ్వాయుధాల విన్యాసాలు మొదలుపెట్టాలని తన సైన్యాన్ని ఆదేశించారు. 'విన్యాసాల్లో భాగంగా.. సన్నద్ధత కోసం పలుచర్యలు తీసుకుంటాం. వ్యూహాత్మక అణ్వాయుధాలను వినియోగిస్తాం' అని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. మరికొన్ని రోజుల్లోనే వీటి కసరత్తు మొదలవుతుందని తెలిపింది. రష్యాపై పాశ్చాత్య అధికారులు రెచ్చగొట్టే ప్రకటనలు, బెదిరింపుల నేపథ్యంలో తమ ప్రాంతీయ సమగ్రతను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఈ అణ్వా యుధ విన్యాసాల్లో గగనతల, నావికాదళాలు పాల్గొం టాయని ప్రకటించింది. వ్యూహాత్మక అణ్వా యుధాల విన్యాసాలు సాధారణమే అయినప్పటికీ యుద్ధం వేళ వీటి కసరత్తుపై రష్యా బహిరంగ ప్రకటన చేయడం ఇదే తొలి సారి. ఉక్రెయిన్ మిత్ర దేశాలు చేస్తున్న రెచ్చగొట్టే ప్రకటనలకు దీటు పుతిన్ నుంచి ఈ వార్నింగ్ వచ్చినట్లు తెలుస్తోంది. రెండేళ్లకుపైగా కొనసాగు తోన్న యుద్ధం.. రష్యా-నాటో మధ్య ఘర్షణకు దారితీయవచ్చని పాశ్చాత్య దేశాలు గతంలో ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# ఇజ్రాయెల్ సైన్యం భారీ ఆపరేషన్ రఫా నుంచి లక్ష మంది తరలింపు



**గాజా, మే 6:** ఈస్ట్రన్ రఫా నుంచి పాలస్తీనా పౌరుల్ని ఇజ్రాయెల్ సైన్యం తరలిస్తున్నది. ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్లాలని ఇజ్రాయెల్ ఆదేశాలు చేసింది. గాజాసిటీలో భారీ ఆపరేషన్‌కు ప్లాన్ చేసిన నేపథ్యంలో ఈ ఆదేశాలను ఇచ్చారు. సుమారు లక్ష మంది పాలస్తీనియన్లను రఫా నుంచి తరలించేందుకు ప్రయత్నాలు మొదల య్యాయి. ఖాన్ యూనిస్, అల్ మావాసి నగ రాల దిశగా ఆ జనం వెళ్తున్నారు. ప్రజల్ని వెళ్లగొట్టేందుకు ఇజ్రాయెల్ వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. టెక్ట్స్ మెసేజ్‌లు, ఫ్లయర్స్, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సందేశాలను చేరవేస్తున్నారు. తూర్పు రఫాలో ఉన్న హమాస్ దళాల్ని తరిమేందుకు ఈ ఆపరేషన్ చేపట్టనున్నట్లు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి తెలిపారు. రఫా నగరాన్ని స్వాధీనం చేసుకుంటేనే హమాస్‌తో పోరులో విజయం సాధించినట్లు అవుతుందని ఇజ్రాయెల్ భావిస్తు న్నది. అయితే పది లక్షల మంది పాలస్తీనియన్లు ఆ ప్రాంతంలో ఉండడం వల్ల.. అక్కడ దాడి జరిగితే ప్రాణనష్టం అధికంగా ఉంటుందని పశ్చిమ దేశాలు హెచ్చరిస్తున్నాయి.

# అహ్మదాబాద్ స్కూళ్లకు బాంబు బెదిరింపు



**గాంధీనగర్, మే 6:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో సోమవారం పలు స్కూళ్లకు వచ్చిన బాంబు బెదిరింపులు కలకలం రేపాయి.దీంతో ఆయా పాఠశాలల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. దీంతోపోలీసులు వెంటనే అప్రమత్తమై ఆ పాఠశాలలకు డాగ్ స్క్వాడ్స్ బృందాలు బెదిరింపులు వచ్చిన అన్ని పాఠశాలల్లో తనిఖీలు చేపట్టాయి. అయితే ఎటువంటి బాంబులు లభ్యం కాలేదని తెలిపారు. కానీ ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాకపోవడంతో పాఠశాలల యాజమాన్యం తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ బాంబు బెదిరింపులపై క్రైమ్‌బ్రాంచ్ డీసీపీ లావినా సిన్హా స్పందించారు. పాఠశాలలకు వచ్చిన ఈ బాంబుబెదిరింపులు ..దేశం వెలుపల నుంచివచ్చినట్లు గుర్తించామని తెలిపారు. సోమవారం అహ్మదాబాద్‌లోని ఆరు పాఠశాలకకు ఈ మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వారు పోలీసులకు సమాచారం అందించారు దీనిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తు న్నారు. ఆక్రమంలో ఢిల్లీలోని పాఠశాలలకు సెల వులు ప్రకటించిన పోలీసులు, భద్రతా సిబ్బంది ఆయా పాఠశాలలను జల్లెడ పట్టారు. ఎక్కడా ఎటువంటి బాంబు ఆచూకీ లభ్యంకాలేదు.ఈ ఘటనపై పోలీసు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే అంతకు ముందుకాన్పూర్, జైపూర్ గోవాఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. పోలీసులు కేసునమోదు చేసిన విషం విదితమే.

# ఆస్ట్రేలియాలో కత్తిదాడి: భారత విద్యార్థి మృతి!

**చండీగఢ్,మే 6:** ఆస్ట్రేలియాలో ఓ భారతీయ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. అతడిది హరియాణాలోని కర్నాల్ ప్రాంతం.కత్తిపోట్లకు గురై ఆస్ట్రేలియాలో భారత్ విద్యార్థి నవజీత్ సంధూ మృతి చెందాడు. భారత విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో అతడుప్రాణాలు కోల్పోయాడని మృతుడి బంధువు యుష్ వెల్లడించారు. మెల్‌బోర్న్‌లో శనివారం రాత్రి జరిగిన ఘటనలో మరో విద్యార్థి గాయాలపాలయ్యారు.అద్దె విషయంలో భారత్‌కు చెందిన కొందరు విద్యార్థులు ఘర్షణ పడుతుండగా.. వారిని ఆపేందుకు వెళ్లి నవ్‌జీత్ ప్రాణాలు కోల్పోయాడని యష్‌వీర్ తెలిపారు. 'తాను ఉంటున్న ఇంటినుంచి వస్తువులు తెచ్చుకునేందుకు వెంట రావాలని సంధును అతడి స్నేహితుడు అడిగాడు. దాంతో ఇద్దరూ కలిసి వెళ్లారు. తన స్నేహితుడు ఇంటిలోపలికి వెళ్లిన తర్వాత పెద్ద కేకలు వినిపించాయి. వారి మధ్య గొడవజరుగుతుందని అర్థమై.. సంధూ కూడా లోపలికి వెళ్లాడు.ఘర్షణవద్దని వారిని వారించే ప్రయత్నం చేశారు. అప్పుడే అతడి ఛాతీలోకి కత్తి దూసుకెళ్లింద్ది అని వెల్లడించారు.

# ఒడిశాలోనూ బిజెపి ప్రభుత్వమే: ప్రధాని మోడీ

**భువనేశ్వర్,మే 6:** ఒడిశాలోని బీజేడీ ప్రభుత్వం మే 4వ తేదీతో ముగు స్తుందని.. అనం తరం రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువు తీరుతుందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ వ్యాఖ్యలపై ఒడిశా ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ తనదైన శైలిలో స్పందించారు. ప్రధాని మోడీ పగటి కలలు కంటున్నారని పేర్కొన్నారు.అందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. సీఎం నవీన్‌పట్నాయక్‌తో అత్యంత సన్నిహితుడు వీకే పాండ్యన్.. ఈ వీడియోను విడుదల చేశారు. అందులో సీఎం నవీన్ పాట్నాయక్ పగటికలలు కంటున్నారని వ్యాఖ్యానించారు. మరోవైపు జూన్ 9వ తేదీ ఉదయం 11.30గం. నుంచి1.30 గంటల మధ్య నవీన్ పట్నాయక్. ఒడిశా ముఖ్యమంత్రిగా వరుసగా ఆరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారని పాండ్యన్ స్పష్టం చేయడం గమనార్హం. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. వీటితోపాటు ఒడిశా అసెంబ్లీకి సైతం ఎన్నికలు జరుగుతున్నాయి. ఆక్రమంలో సోమవారం ఒడిశాలోని బెహ్రాంపుర్‌లో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేడీ ప్రభుత్వానికి జూన్ 4వ తేదీలో కాలం తీరిపోతుందన్నారు. అనంతరం ఒడిశాలో నూతన బీజేపీ ప్రభుత్వం కొలువు తీరనుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు జూన్ 6వ తేదీన ఒడిశా ముఖ్యమంత్రి ఎవరనేది నిర్ణయిస్తామని మోడీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే జూన్ 10వ తేదీనభువనేశ్వర్‌లో ముఖ్యమంత్రిగా నిర్ణయించిన వ్యక్తి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రధాని మోడీ పేర్కొన్నారు.ఒడిశాలో సారవంతమైన భూమి, ఖనిజ వనరులు, సముద్ర తీర ప్రాంతం, బరంపురం వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నాయన్నారు. అలాంటి ఒడిశా రాష్ట్రం పేదరికంగా



మగ్గిపోవడానికి కారణం ఎవరంటూ ప్రజలను ఈ సందర్భంగా ప్రశ్నించారు.ఒడిశాను 50ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ పాలిస్తే మరో 25ఏళ్ల పాటు బీజేడీ పాలించిందని మోడీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

స్థానిక టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వైసీపీ బూత్ లెవెల్ ఏజెంట్లను ప్రలోభాలు పెడుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన క్యాడర్ అంతా తమవైపే ఉందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనందకుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆర్పీలకు భయపెట్టి బలవంతంగా నల్లపూసలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇలాంటి అప్రజాస్వామికకార్యక్రమాలు మానుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు సూపర్ సిక్స్ మేనిఫెస్టో ప్రజలు నమ్మట్లేదని మరోసారి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచిఅన్ని వార్డులను విస్తృతంగా పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకుని పరిస్కరించారు.ప్రజామద్దదతు తమకే ఉందని పశ్చిమలో వైసీపీ జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అబివృద్దితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన తనపై ప్రజాభిమానం ఉందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న కొయ్య ప్రసాద్‌రెడ్డి



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కొయ్య ప్రసాద్ రెడ్డి టీడీపీ లో చేరారు. ఈ మేరకు చంద్రబాబు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన కొయ్యప్రసాద్‌రెడ్డి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అనుచరుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైసీపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు గా పనిచేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యవర్గ సభ్యుడు గా పనిచేశారు. సోమవారం గండి బాబ్జితో ఆధ్వర్యంలో ఆయనకు చంద్రబాబు కండువా కప్పారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని అన్నారు. జరగబోయే ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.



## రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి అని అమిత్ షా స్పష్టత తెలుగుశక్తి హర్షం

విశాఖపట్నం,మే 6 ప్రభాతవార్త

దేశంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతిని పున:నిర్మిస్తామని అమిత్‌షా ప్రకటన పై తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ హర్షం వ్యక్తంచేశారు. గడిచిన 5 ఏళ్ళలలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రశ్నించారు. కేవలం విధ్వంసం, అరాచకాలు, బలవంతపు అరెస్టులు, యదేచ్చగా మానవహక్కులకు ఉల్లంఘన రాష్ట్రంలో కొనసాగుతున్నయాన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో 13.50 లక్షల కోట్ల రూపాయలు అప్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పుల కుప్పుగా మార్చి వేశారన్నారు. అప్పుగా తీసుకొచ్చిన సోమ్ము ఏవిధంగా ఖర్చు చేశారో చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఉందన్నారు. మరోవైపు రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు రోజురోజుకి ఎక్కువైపోతున్నాయన్నారు.



## కూటమిని గెలిపించుకుందాం

**అబద్ధాలు నేతల నుంచి మనల్ని మనం కాపాడుకుందాం**
**- ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ కజిన్ అర్జున్**

విశాఖపట్నం, మే 6,ప్రభాతవార్త

అబద్దాల మోసపూరిత ప్రభుత్వం నాయకుల నుంచి మనల్ని మనం కాపాడుకుందాం అని కూటమి అభ్యర్థి ఎం శ్రీభరత్ కజిన్ అర్జున్ బిజెపికె జగదీష్, టీడీపీ పోత్తూరి మురళీ, జనసేన బోధసింగి శ్రీధర్ తదితరులు అర్జున్‌తో పాటు ప్రచారంలో పాల్గొన్నాడు. అభివృద్ది సంక్షేమం చంద్రబాబు నాయకత్వలో తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు చాకలి వీధి తదితర ప్రాంతాల్లో తిరిగి ఇంటింటి ప్రచారం చేపట్టారు.

**This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll**

### Format C-1

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & 6)rs. Vs. Union of India & Anr)**

Name and address of candidate : **RAMAKRISHNA BABU VELAGAPUDI D.No. 1-93-11/2, LIG-74, Sector-5 M.V.P.Colony, Visakhapatnam, Andhra Pradesh – 530017.**

Name of political party : **TELUGU DESAM PARTY** (Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH STATE ASSEMBLY ELECTION**

*Name of Constituency : **No – 21 VISAKHAPATNAM EAST**

I **RAMAKRISHNA BABU VELAGAPUDI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section (s) of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| **1** | **N.A** | **364/2019 Airport PS** | **Pending** | **353,341, R/W 34 of IPC Sri Velagapudi Ramakrishna Babu & Others without any prior permission tried to obstruct the vehicles and forcefully entered in to NAD Jn.** |
| **2** | **CC6/2022 Spl. Court of the trail of criminal cases relation to M.P's & M.L.A's, Vijayawada** | **158/2019 MVP PS** | **Pending** | **153-A, 188, 294-B of IPC on 23-05-2019, Sri Velagapudi Ramrkrishna Babu using un parliamentary words.** |
| **3** | **N.A** | **314/2020 Arilova PS** | **Pending** | **188,269 of IPC Sri Velagapudi Ramakrishna Babu & Others not using masks in Covid time and agitating near Brts roads.** |
| **4** | **N.A** | **238/2023 Arilova PS** | **Pending** | **188 of IPC R/W 30 Police Act Sri Velagapudi Ramakrishna Babu along with others conduct candle Rally.** |

B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date (s) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| **1** | **NIL** | **NIL** | **NIL** |

***In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.**

## ఇన్నోవా క్రిస్టా జీఎక్స్‌ప్లస్‌ని కొత్త స్టాండర్ గ్రేడ్‌గా పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

అల్లిపురం, మే 6, ప్రభాతవార్త

టొయోటా క్లిరోస్కర్ మోటర్ ఈరోజు ఇన్నోవా క్రిస్టా శ్రేణిలో కొత్త గ్రేడ్ జి ఎక్స్ ప్లస్ నిపరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. కస్టమర్ సెంట్రీ సిటీపై కంపెనీ దృష్టితో ప్రేరణ పొందిన ఈకొత్త గ్రేడ్ మెరుగైన ఫీచర్లను కలిగి ఉంది తద్వారా కస్టమర్ ప్రాధాన్యతలకు అనుగుణంగా అత్యుత్త మతను అందించడంలో టికెఎం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది ఇన్నోవా క్రిస్టా శ్రేణి ని పునరుజ్జీవింపజేస్తూ కొత్తగా ప్రవేశపెట్టిన ఇన్నోవా క్రిస్టా జిఎక్స్ ప్లస్ గ్రేడ్ 14 అదనపు ఫీచర్‌లను కలిగి వుంది ఇది అత్యంత ఆకర్షణీయంగా పనితీరు సౌందర్య ఫీచర్లను మిళితం చేసి మొత్తం డ్రైవింగ్ అనుభవాన్ని పెంచుతుంది. ఇన్నోవా క్రిస్టా జిఎక్స్ ప్లస్ ప్రధాన ఆకర్షణ లలో వెనుక కెమెరా ఆటో ఫోల్డ్ మిర్రర్స్ డివిఆర్ వంటిఫంక్షన్‌ల్ ఫీచర్లు అలాగే డైమండ్ కట్ అల్లాయ్‌లు వుడెన్ ప్యానెల్ ప్రీమియం ఫాబ్రిక్ సీట్లు వంటి సౌందర్య పరంగా ఆకర్షణలు కలిగి ఉంటాయి 7, 8సీట్ల ఆవకాశాలలో అందించడిన జీఎక్స్ ప్లస్ గ్రేడ్ ఐదు ఉత్తేజకరమైన రంగులలో అందుబాటులో ఉంది.


## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం, మాడుగుల, కశింకోట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 13-05-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెం. 9848306312


**This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll**

### Format C-1

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr)**

Name and address of candidate : **Chennuboina Srinivasa Rao (Ch.Vamsi Krishna Srinivas), D.No. 9-7-40/7/2, Laxmi Nagar Layout, Shivajipalem, Near Sri Saibaba Temple, Pithapuram Colony, Visakhapatnam, Andhra Pradesh – 530017.**

Name of political party : **JANASENA PARTY** (Independent candidates should write "Independent" here)

Name of Election : **General Elections - 2024 to AP Legislative Assembly**

*Name of Constituency : **No – 22 Visakhapatnam South A-C**

I **Chennuboina Srinivasa Rao (Ch.Vamsi Krishna Srinivas)** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section (s) of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| **1** | **Muvvalavanipalem PoliceStation** | **FIR No 63/2024** | **Pending for Investigation** | **U/S: 500,505(2) IPC – Defamation Allegations.** |
| **2** | **23rd Metropolitan Magistrate Court – Borivali at Mumbai** | **CC.No. 2109/SS/17/2022** | **Pending for Trial** | **U/S: 138 NI Act – As the said complaint filed under vicarious liability against company as wellas Directors based on Truncated Cheque.** |
| **3** | **V Special Magistrate Court at Visakhapatnam** | **CC.No. 1689/2022** | **Pending for Trial** | **U/S: 138 NI Act – As the said complaint filed under vicarious liability against company as wellas Directors based on Truncated Cheque.** |
| **4** | **33rd Metropolitan Magistrate Court – Vajukotak marg – Ballardpier at Mumbai** | **CC.No. 1217/SUM/2021** | **Pending for Trial** | **U/S: 138 NI Act – As the said complaint filed under vicarious liability against company as wellas Directors based on Truncated Cheque.** |
| **5** | **33rd Metropolitan MagistrateCourt – Vajukotak marg – Ballardpier at Mumbai** | **CC.No. 1216/SUM 2021** | **Pending for Trial** | **U/S: 138 NI Act – As the said complaint filed under vicarious liability against company as wellas Directors based on Truncated Cheque.** |
| **6** | **Learned Metropolitan Magistrate Court – RouseAvenue Court Complex at New Delhi.** | **CC.No. 7746/2020** | **Pending for Trial** | **U/S: 138 NI Act – As the said complaint filed under vicarious liability against company as wellas Directors based on Truncated Cheque.** |
| **7** | **III Special Magistrate Court at Visakhapatnam** | **CC.No. 1497/2020** | **Pending for Trial** | **U/S: 138 NI Act – As the said complaint filed under vicarious liability against company as well as Directors based on TruncatedCheque.** |
| **8** | **Learned Metropolitan Magistrate Court – RouseAvenue Court Complex at New Delhi.** | **CC.No. 18537/2019** | **Pending for Trial** | **U/S: 138 NI Act – As the said complaint filed under vicarious liability against company as well as Directors based on TruncatedCheque.** |

B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date (s) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| **1** | **NIL** | **NIL** | **NIL** |

***In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.**

10th page:Layout 1 5/7/24 10:36 PM Page 1



# గిరి గ్రామాల్లో రేగం మత్స్యలింగంకు పెరుగుతున్న ఆదరణ

## భారీ ఆధిక్యంతో గెలిచే అవకాశాలు



అరకులోయ, మే 6, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలో వైసీపీ పార్టీ నుండి ఆరుకు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రేగం మత్స్యలింగంకు గిరిజన గ్రామాల్లో రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుంది. మరి కొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయానికై ఇప్పటికే ఆ పార్టీ ముఖ్య నాయకులు ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, అరకు అసెంబ్లీ పరిశీలకరాలు శోభ హైమావతి దేవి, ఆ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, విశాఖ ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్రతో పాటు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తమదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహిస్తూ, ప్రజలను ఆకట్టుకుంటున్నారు. దీనికి తోడు వైసీపీ అరకు అసెంబ్లీ నుండి పోటీ చేస్తున్న రేగం మత్స్యలింగం సమక్షంలో తెలుగుదేశం పార్టీతో పాటు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వైసీపీలోకి చేరుతున్నారు. వైఎస్సార్సీపి స్థాపించిన నాటి నుండి ఏజెన్సీలో ఆ పార్టీ మంచి పట్టు సాధించింది. అలాగే రేగం మత్స్యలింగం ఉపాధ్యాయునిగా ఈ ప్రాంతంలో సుపరిచితుడు కావడంతో ఎన్నికల ప్రచారంలో ఆయనకు ఘన స్వాగతం లభిస్తుంది. అలాగే రేగంను గెలిపించేందుకు వైసీపీ సైన్యం నిరంతరం శ్రమిస్తూ ఉండడంతో అరకు అసెంబ్లీలో వైసీపీ జెండా ఎగిరే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అయితే రేగం మత్స్యలింగంకు ఎంత మెజార్టీ వస్తుంది అనే దానిపైనే ప్రజలందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితులు తెలియజేస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రచారంలో కూడా రేగం శర వేగంగా దూసుకుపోతుండడం ఆయనకు అనుకూలంగా మారింది. దీంతో వచ్చే ఎన్నికలలో రేగం మత్స్యలింగం భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని అరకులోయ నియోజకవర్గానికి చెందిన ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.

# గెలుపు దిశగా అడుగులు వేస్తున్న అనురాధమ్మ..??

## వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధమ్మకు అనుకూల పవనాలు.. టీడీపీ అభ్యర్థి బండారుకు ప్రతికూల పవనాలు



అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలో రోజురోజుకి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. నియోజక వర్గంలో టీడీపీ మూడు గ్రూపుల కుమ్ములాటలతో, కక్షాపూరిత రాజకీయాలతో, వున్న వర్గాలలో రెండు వర్గాలు సహకరించక పోవడంతో టీడీపీ అభ్యర్థి బండారు తలపట్టుకుంటున్నారు. బండారుకు వయసు సహకరించ కపోవడం, బండారు కుమారుని ఆగడాలకు జనాలు భయపడుతుండటం, అతని ఆగడాలు మరింత మితిమీరడంతో ప్రచారంలో చతికిల పడ్డారు. దీని కారణంగా మాడుగుల టీడీపీ కేడర్, కార్యకర్తలు, నాయకులు రోజు రోజుకి మరింత నిరాశ పడి డీలా పడిపోతున్నారు. ఇటు వైఎస్ఆర్సీపీ అభ్యర్థి ఈర్లె అనురాధ ఫుల్ జోష్‌లో తాము అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళుతున్నారు. టీడీపీలో వున్న రెండు వర్గాలు లోపాయికారిగా వైఎస్ఆర్సీపీకి సహకరిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజలలో ఆమెకున్న గ్రాఫ్ అంతా ఇంతా కాదు. ఆమెలో వున్న స్నేహశీలి స్వభావం, ఉదారమైన మనస్సు ఆమెను ప్రజలకి మరింత ఆప్తురాలిని చేసింది. అందుకే ఆమెకు మద్దతు రోజురోజుకి మరింత పెరుగుతుంది. ఇక టీడీపీ కేడర్ నిరుత్సాహంతో వారికి నిద్ర కూడా పట్టడం లేదు. ఏది ఏమైనా ఎన్నికలు జరగడం నామమాత్రమే, గెలుపు మాత్రం వైఎస్ఆర్సీపీకే సొంతం కానుంది. మరొక్కసారి మాడుగుల గడ్డ వైఎస్ఆర్సీపీ అడ్డా కానుంది.

# మార్టూరులో యువి ఎన్నికల ప్రచారం



యలమంచిలి, మే 6, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న యు.వి.రమణమూర్తి రాజు, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం అచ్యుతాపురం మండలం మార్టూరు గ్రామంలో గ్రామ పెద్దలు, మహిళలు, మార్టూరు గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి, అలాగే రానున్న రోజుల్లో అమలు చేయబోయే సంక్షేమ పథకాలు గూర్చి వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో రొంగలి జగన్నాథం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మంచి చేశారు కాబట్టే నేడు ధైర్యంగా మీ ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నారు. అదే చంద్రబాబుకు ఈ ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. 2014లో చంద్రబాబు నాయుడు పథకాలు అమలు చేయకుండా మేనిఫెస్టోను మాయం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేసే విషయంలో జగన్ మోహన్ రెడ్డి ఏనాడు రాజీపడే ప్రసక్తే లేదని, గతంలో కంటే మరింత మెరుగ్గా సంక్షేమం, అభివృద్ధి అందిస్తారని అన్నారు. అనంతరం అచ్యుతాపురం మండలం సెజ్ కాలనీ నందు సుమారు 500 బైక్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు ఇరువురు పాల్గొన్నారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి రమణమూర్తి రాజుని, ఎంపి అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుని గెలిపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మార్టూరు గ్రామ, సెజ్ కాలనీ పెద్దలు, అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, ప్రజలు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుందరపు సమక్షంలో జనసేనలో భారీ చేరికలు

## జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుందరపు

మునగపాక మే 6 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మునగపాకలో వైసీపీ నుండి జనసేన పార్టీలోకి 50 మంది జనసేన పార్టీ నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.యలమంచిలి ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గాజు గ్లాస్,కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. 2004 నుండి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా వ్యవహరించిన కన్నబాబు రాజు ఎలమంచిలి నియోజకవర్గానికి చేసింది శూన్యం అన్నారు. నియోజవర్గంలో కొండల్ని పిండి చేస్తూ గ్రావెల్ దందా సాగిస్తుంటే, గ్రామాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు మట్టి దందా సాగిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం విస్మరించి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న వైఎస్ జగన్ను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# మరో అవకాశం ఇవ్వండి... అభివృద్ధికి కేరాఫ్‌గా యలమంచిలిని తీర్చిదిద్దుతా : యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు

మునగపాక, మే 6, ప్రభాతవార్త



మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తనను,అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపిస్తే యలమంచిలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని వైసీపీ పార్టీ అభ్యర్థి యు.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు రాజు)అన్నారు. మండలంలో కాకరాపల్లి, రాజుపేట, పురుషోత్తపురం, పల్లపు ఆనందపురం గ్రామాలలో సోమవారం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో అమలు చేయలేని హామీలు ఇచ్చి,వాటిని నెరవేర్చ లేక చేతులెత్తేసిన ఈ కూటమి ప్రబుద్ధులు కనీసం వెబ్సైట్లో ఎన్నికల మ్యానిఫెస్టోను ఉంచకుండా డిలీట్ చేసి తమ తప్పులను కప్పిపుచ్చుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారన్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలతో బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక చేయూత ఇచ్చారన్నా రు. సంక్షేమ పథకాలతో రాష్ట్ర సుభిక్షంగా ఉండగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తామంటూ అదనంగా సాధ్యం కాని పథకాలను ప్రజలను మోసగించేందుకు ప్రకటిస్తూ ప్రచారం చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఓటుకు నోటు కేసులో ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిన చంద్రబాబు ఓటమి అనంతరం కేంద్ర ప్రభుత్వాన్ని దూషించడం ఎవరికి తెలియదన్నారు. కూటమి ప్రబుద్ధులకు బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు ఆలోచించి పార్లమెంటరీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, అసెంబ్లీ అభ్యర్థి కన్నబాబు రాజుకు ఓటు వేయడంతో పాటు రాష్ట్ర ప్రజలు గమనించి 175 అసెంబ్లీ, 25 పార్లమెంటరీ స్థానాలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకున్న నాడే ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీయే బడుగు, బలహీనులకు అండ : పెదబయలు ఎన్నికల ప్రచారంలో కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు(పెదబయలు) మే6,ప్రభాతవార్త



బడుగు బలహీనులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా నిలుస్తుందని మిగిలిన పార్టీలన్నీ పెత్తందారుల పార్టీలని ఆ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పెదబయలు మండ లంలోవైసీపీ అరకు ఎంపీ తనుజారాణిని, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం గెలుపును కోరుతూ సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అమలు సాధ్యంగాని హామీలతో కూటమి ప్రజల ముందుకు వస్తుందని అధికారమే లక్ష్యంగా అబద్ధాలు చెబుతుందని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. పేదల కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని భాగ్యలక్ష్మి చెప్పారు. 2019 మేనిఫెస్టోనే కొనసాగిస్తూ కొన్ని అంశాలను చేరుస్తూ ధైర్యంగా ఒంటరిగా బరిలో నిలిచిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా తనూజరాణిని ఎమ్మెల్యేగా రేగం మత్స్యలింగంని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అరకు నియోజకవర్గ గెలుపును బహుమతిగా జగన్మోహన్ రెడ్డికి ఇవ్వాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, ఎంపీ అభ్యర్థి తనుజారాణి, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం జగనన్న పాలనలోనే .. ఎన్నికల ప్రచారంలో పాడేరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్య రాస విశ్వేశ్వర రాజు

పాడేరు, మే 6, ప్రభాతవార్త



మన నమ్మకం జగనన్నే! మన భవిష్యత్ వైసీపీ తోనే గ్రామ అభివృద్ధి సంక్షేమం జగనన్న పాలనలోనే అంటూ సోమవారం జి.మండలం బొయితీలి, లువ్వసింగి పంచాయితీ పలు గ్రామాల్లో పర్యటిస్తూ పాడేరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్య రాస విశ్వేశ్వర రాజు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్య రాస విశ్వేశ్వర రాజుకు గిరిజన మహిళలు, అయా గ్రామాల ప్రజలు హారతులు పడుతూ పూలదండలు వేస్తూ థింసా నృత్యాలతో ఘనంగా స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు. పాడేరు నియోజకవర్గం జి.మాడుగుల మండలం బొయితీలి, సుర్మతీ, లువ్వాసింగి పంచాయితీ పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను మత్స్యరాస విశ్వేశ్వరరాజు అభ్యార్థిస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరాజు ప్రజలతో మాట్లాడుతూ మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని ముఖ్యమంత్రిగా జగనన్నకు చేసుకుంటే సంక్షేమ పథకాలు వాలింటిర్లు మన ఇంటి వద్దకే తీసుకు రావాలన్నా, నాణ్యమైన వైద్యం అందలన్న, మన గిరిజన ప్రాంతంలో మంచి విధ్య అంధాలన్న రైతు బాగుండాలన్న మళ్లీ మన జగనన్నను గెలిపించాలని అయన కోరారు. ఈ నెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా తనూజ రాణికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థి విశ్వేశ్వర రాజు కోరారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల జడ్పీటిసి మత్స్య రాస వెంకటలక్ష్మీ, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు నూర్మని మత్యకొండం నాయుడు, స్థానిక సర్పంచులు లసంగి మాలన్న, లవ్వసింగి ఎంపీటీసీ గబ్బిడి సన్యాసి దొరా, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, సొరబంగి రామక్రిష్ణ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గొడ్డేటి మహేష్, మాజీ కాంగ్రెస్ సర్పంచ్ తమర్భ రాంబాబు, మాజీ ఎంపీటీసీ తెరాడ బ్రహ్మలింగం, పలు పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సెక్ నాగుర్ బాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాంగి ఆంధ్రేయా, రామక్రిష్ణ, సీనియర్ నాయకులు వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు, సోషల్ మీడియా కన్వీనర్లు, మహిళలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# Format C-1

(For Candidate to Publish in News Papers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India & Anr.)

Name and address of candidate : **ANITHA VANGALAPUDI**
**D.NO:11-142, Plot No: 21, KrrishTownship,**
**Nakkapalli Village and Mandalam,**
**Anakapalli District,**
**Andhra Pradesh - 531081**

Name of political party : **Telugu Desam Party**

Name of Election : **33 - Payakaraopeta Assembly Constituency**

I **Anitha Vangalapudi**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)Pending Criminal Cases**

| SI. No | Name of Court | Case No.and Dated | Status ofCase (s) | Section(s) of ActsConcerned and Brief Description of offence (s) |
|---|---|---|---|---|
| 01 | | FIR No. 434/2023 23/07/2023 Nandigama (PS)14th Metro politan Magistrate Nandigama | Under Investigation | U/Sec.143, 451, 452, 323, 354, 509, 506 r/w 149 IPC Anitha Vangalapudi along with Other Accused brokethe lock of the House gateand shouted loudly. They entered the house illegally by yelling and shouting horrible things. |
| 02 | | FIR No. 51/2022 16/03/2022 Nakkapalli(PS) Anakapalli District | Under Investigation | U/Sec.448, 341 r/w 34 IPC Anitha Vangalapudi Along With Other Accused Conducted Dharna in front of Vempadu toll plaza, entered on NH-16 road toll fee booths with screams and obstructed the vehicles which are came from Tuni towards Visakhapatnam. |
| 03 | Special Sessions Judge for Trail of Offences Under SC and ST (POA) Act. Cum IV ADJ Kadapa | Spl. S.C.N.O.26/ 2022 31-03-2022 Adjournment Dt:- 28/05/24 | Call with MP's-- Discharge Petition Pending | U/Sec.143,341,120 (B), 228 (A) r/w149 SC,ST (POA) ACT 1989 3(1)(r)(s) Anitha Vangalapudi (A2) Along with Other Accused Conducted Dharna in front of Pulivendula Dy. SP Officeand Arranged Press meet atR&B Guest House without Prior Permission about the Death of Nagamma who is SC Candidate on 19-12-2020 |
| 04 | | FIR No. 293/2021 24/11/2021 | The Hon'ble High Court Issues Order in CP No. 6857 of 2021, directing the investigateon officer to follow the process under section 41A CRPC 2) Under Investigation | U/Sec.188, 353, 153a, 505, 504, 269, 270 r/w 34 IPC, 3 PA-1922, 3EDA 1897, 51(b) DMA-2005, 30PA-1861 The accused and 16 others obstructed the police while discharging their duties and insulted police department and create fear, alarmto the public without following precautions. and disobey the promulgated by the police |
| 05 | JFCM Court, Tuni, East Godavari District | FIR No:104/ 2021 Dt:09/07/ 2021 CC: 04/ 2023 27/01/2023 | Charge Sheet Filed and Pending Trail | U/Sec.188, 269, 270 IPC The Accused and Others Violated the orders Promulgated by the Govt. with Regards to COVID and Negligently By Doing the Act. Know to be likely to Spread Infections of any Disease Dangerous to Life |
| 06 | | FIR No. 503/ 2020, 12/05/2020 3 Town Police Station Visakhapatna m. | Under Investigation | U/Sec.188, 269, 271 r/w 34 IPC The Accused and 15 others violated the orders Promulgated by the Govt. with Regards to COVID and Negligently By Doing the Act. Know to be likely to SpreadInfections of any Disease Dangerous to Life |
| 07 | VII SPL Magistrat e Court- Visakhap atnam | CC:320/2019 16-04-2019 Adjournment Dt:- 09/05/2024 | Stay | Punishable Under Sec 138 and142 Negotiable Instruments Act. and Section 190(1)(a) and 200Cr.P.C The complainant has initiated legal proceedings under sec 138 and 142 of the Negotiable Instruments Act, Alleging false claim. Thismatter is currently pending |

**(B) Details about cases of conviction for criminal offences**

| S.No | Name of Court & Date(s) oforders(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Not Applicable | Not Applicable | Not Applicable |
| 2 | Not Applicable | Not Applicable | Not Applicable |
| 3 | Not Applicable | Not Applicable | Not Applicable |
| 4 | Not Applicable | Not Applicable | Not Applicable |
| 5 | Not Applicable | Not Applicable | Not Applicable |
| 6 | Not Applicable | Not Applicable | Not Applicable |
| 7 | Not Applicable | Not Applicable | Not Applicable |

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name ofconstituency.

# Format C-1

## Declaration about the criminal cases

(For candidate to publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018 of the Honorable Supreme Court WP (Civil) No. 536 of 2011

(Public Interest Foundation & Others Vs Union of India & Another)

Name and Address of the Candidate : **CHINTAKAYALA AYYANNAPATRUDU, S/O VARAHALUDORA (LATE), 14-394, VELAMA VEEDHI, NARSIPATNAM, NARSIPATNAM MUNICIPALITY, ANAKAPALLI DISTRICT – 531116.**

Name of the Political Party : **Telugu Desam Party**
Name of the Election : **General Assembly Election**
Name of the Constituency : **Narsipatnam Constituency**

I, **CHINTAKAYALA AYYANNAPATRDU**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal and antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No | Name of the Court | Case No & Date | Status of the case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | | **FIR No. 212/2023 Dated:23.08.2023 Atkur PS, Hanuman Junction, Krishna Dt.** | Under Investigation | **Under section 153A, 354A (i) (iv), 504, 505(2), 509 IPC** Alleged that the accused made comments against Smt. Roja, minister with abusive words intentionally insulted the modesty of women and also made personal accusations against Hon'ble chief minister by calling "psycho nakoduku, ardhikaugravaadhi, dhanapisaachi" etc with an intension to promote feelings of the enmity hateredness between two parties |
| 2 | Hon'ble Chief Metropolitan Magistrate Court, Visakhapatnam | **FIR No.64/2022 Dated: 02.11.2022, CID PS, Mangalagiri, Amaravathi, AP** | Under Investigation | **Under section 464, 467, 471, 474 r/w 120-B and 34 IPC** A compound wall covering the joint house belongs to two sons of the accused was demolished alleging that 0.02 cents of government land was encroached and NOC is fabricated, forged and attested the NOC have to sign by virtue of force used by the accused. |
| 3 | Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam | **FIR No. 317/2022 Dated. 22.06.2022, III Town PS, Visakhapatnam** | 1) The Hon'ble high court in CP no 4732 of 2022, Dt.13-10-2022 & Dt.26-12-2022 issued orders granting interim stay of further proceedings including arrest of the individual. | **Under section 153, 153-a, 504, 505, 500 IPC and Section 67 ITA act 2000-2008** Alleged that the accused posted a message in his social media account by making offensive comments "Amma A2 ne cunning plan ki vidhyarthulani balichesthaava? Quid procokiladilu, AU lo condom reddykabja" etc and promoting enmity between different groups and maligned the reputation of AU. |
| 4 | | **FIR No. 80/2022, Dt: 16.04.2022, Narsipatnam Town PS** | 1) The Hon'ble high court in CRP no. 2834 of 2022 Dt: 20.04.2022 issued stay orders for further proceedings in Crime No: 80 of 2022 2) Under Investigation | **Under section 353, 294-A, 294-B, 504, 505(1)B, 505(2), 506 r/w 34 IPC** Alleged on the occasion of Temple festival bandhobusth the accused obstructed the duties of police and gave speech, intentionally insulted the police, provoked the public peace, fear or alarm to the public and induce to commit offence against public tranquility at the time of religious worship. |
| 5 | | **FIR No. 105/2022 Dated: 20.02.2022, Nallajerla PS, West Godavari Dt.** | The Hon'ble high court in CRP num 1257 of 2022 Dt: 24.02.2022 issued stay orders of all further proceedings in FIR including arrest. | **Under section 153a, 505(2), 506 IPC** While inaugurating NTR staute at Nallajerla village and mandal the accused commented against shri Jagan Mohan Reddy, CM with filthy language and created dispute between the different political parties with criminal intimidation. |
| 6 | | **FIR No.293/2021 Dt: 24.11.2021, Narsipatnam Town PS** | 1) The High court issued orders in CRP No. 6857 of 2021, directing the investigation officer to follow the processor under section 41 A CRPC 2) Under Investigation | **Under section 188, 353, 153(a), 505, 504, 269, 270 r/w 34 IPC, 3 PA-1922, 3 EDA 1897, 51(b) DMA – 2025, 30 PA – 1861** The accused and 16 others obstructed the police while discharging their duties and insulted police department and create fear, alarm to the public without following precautions and disobey the order promulgated by the police. |
| 7 | | **FIR No. 621/2021 Dated: 24.09.2021, Arundalpet PS, Guntur Urban** | 1) The Hon'ble high court in CP No.2276 of 2020, Dt.22-06-2020 passed interim orders by staying arrest. 2) Under Investigation | **Under section 294, 504, 509 IPC, 3(1)(r), 3 (2) (va) SC ST POA act** Alleged that on the occasion of inauguration of statue of Ex speaker shri Kodela Shiva Prasad, the accused used to immoral, vulgar and rude comments against shri Jagan Mohan Reddy, Chief Minister and Suchitra, Hon'ble Home Minister to create false impression in the minds of the people. |
| 8 | | **FIR No. 217/2021 Dated: 18.09.2021, Nakarekal PS, Guntur** | The Hon'ble high court in IA num 2 of 2021 in CRLP No 5476 of 2021 Dt: 01.10.2021 issued stay order of further proceedings including taking coercive steps like arrest etc | **Under section 188, 270, 504, 505(2), 509 IPC, 51(b) DM act - 2005 section 3(1) ( r ) SC ST POA act** Alleged that while inaugurating Kodela Shiva Prasad statue the accused abused shri Jagan Mohanreddy, CM as well as insulted the modesty of Hon'ble Home minister who is a woman and belongs to SC community in filthy language, thereby promoting enmity between different groups on the ground of religious and parties which are prejudicial to maintain harmony in the village |
| 9 | | **FIR No. 216/2021 Dated: 17.09.2021, Nakarekal PS, Guntur District** | Under Investigation | **Under section 153(A), 505, 504, 501 IPC** Alleged that while inaugurating Kodela Shiva Prasad statue the accused abused shri Jagan Mohanreddy, CM in filthy language, thereby promoting enmity between different groups on the ground of religious and parties which are prejudicial to maintain harmony in the village |
| 10 | JFCM cum PJCJ Court Tuni | **FIR No. 104/2021 Dated: 09.07.2021, Kotananduru PS, Kakinada District C.C.No.04/2023, Dt:27.01.2023** | Charge sheet filed. Await summons of accused | **Under section 188, 269, 270 IPC** Alleged that the accused and others violated the orders promulgated by the government with regards to COVID and negligently by doing act known to be likely to spread infections of any disease dangerous to life. |
| 11 | | **FIR No. 777/2020, Dt: 16.06.2020, Narsipatnam Town PS** | 1) The Hon'ble high court in CP No.2276 of 2020, Dt.22-06-2020 passed interim orders by staying arrest. 2) Under Investigation | **Under Section 354 A1 (iv), 500, 504, 505 (1)(b), 505(2), 506 and 509 IPC** Alleged that the accused speaks that the municipal commissioner failed to arrange the photo frame of Latchapatrudu in the office of the municipal commissioner. The accused may be disordered her clothes and intentionally insulted her and defamed in the public. |
| 12 | Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam | **FIR No.774/2020 Dt: 15.06.2020, Narsipatnam Town PS C.C 1217/2021 Dt: 11.09.2021** | Await summons of accused | **Under Section 188, 269,270 r/w 34 IPC, 30 PA – 1861, 51(b) DMA – 2005, 3 EDA 1897** Accused and other TDP leaders gathered in front of the municipal office narsipatnam and violated the rules and conditions of COVID and orders promulgated by the government for control of COVID 19 |
| 13 | Principal District and Sessions Judge court for SC ST Court cum XI ADJ Court at Visakhapatnam | **FIR No. 690/2020 Dt:28.05.2020 Narsipatnam Town PS S.C.No. (special) 114/2021 Dt: 06.09.2021** | Examination U/s 239 CRPC | **Under section 3(1)(r), 3(1)(u), SC ST POA** Alleged that abused and insulted SC people in the general public on the pretext of earlier the SC caste people stayed at outskirts of the village and now how they are residing in the middle of the village along with other caste people |
| 14 | | **FIR No. 221/2020 Dated. 16.05.2020, Korukonda PS, Rajahmundry District** | Under Investigation | **U/s 143, 188, 269, 270 r/w 34 IPC 2,3,4 EDA Act** Alleged that complainant and police officials of Korukonda, while performing duties the accused and 16 others violated COVID rules, not maintaining social distance and visited government distribution of lands at Burugupudi Village |
| 15 | Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam | **FIR No.10/2020 Dt: 06.01.2020 Narsipatnam Town PS C.C 1693/2022 Dt:21.6.2022** | Await summons of accused | **U/s 341, 188, 189, 504, 505(1) (B) r/w 117 IPC, 9-II APGA** Alleged that the accused conducted rally and meeting at Ambedkar statue without prior permission and gave speeches by threatening public servant and create fear or alarm against the public tranquility |
| 16 | Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam | **FIR No: 542/2019, Dt:20.12.2019 Narsipatnam Town PS C.C 1694/2022, Dt: 21.6.2022** | Await summons of accused | **U/s 179, 186, 189, 353,500 and 504 IPC.** Alleged that the disputes arosed between the family member's police rushed and accused refused to answer the public servant and obstructed his duties, threatened and insulted the complainants. |
| 17 | In the Hon'ble IV ACMM Court, Visakhapatnam | **FIR No. 361/2019 Dated. 25.09.2019, III Town PS, Visakhapatnam** | Charge sheet filed. Await summons to accused | **U/s 153(a), 500, 506 IPC** Alleged that the accused conducted the press meet at TDP office, visakhapatnam, made comments against shri Jagan Mohan Reddy chief minister by touching his caste also reddy's are ruling the state with a view to aimed at disrupting public peace. |

(B) **Details about the cases of Conviction criminal offences**

| SI. No | Name of the court & date(s) of order(s) | Description of the offence(s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NIL | NIL | NIL |

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్డీయే అరకు ఎంపీ అభ్యర్థి గీత, కూటమి అభ్యర్థులను గెలిపిస్తాయి

### బీజేపీ మైనారిటీ మోర్చా అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక

పాడేరు, మే 6, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ పథకాలే ఎన్డీయే పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులను గెలిపిస్తాయని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక అన్నారు. సోమవారం చింతపల్లి మండలం అన్నవరం వారపు సంతలో అరకు పార్లమెంట్ ఎన్డీయే కూటమి అభ్యర్థిని కొత్తపల్లి గీత మద్దతుగా పాడేరు ఎన్డీయే అభ్యర్థి ఈశ్వరితో, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అన్ని మండలాల్లో విస్తృతంగా ప్రచార సభల్లో కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రచారంలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే కొత్తపల్లి గీతను గెలిపిస్తాయని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, అరకు పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మైనారిటీ మోర్చా అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్డీయే మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రచారం చేస్తున్నామని ముఖ్యంగా బీజేపీ, టీడీపీ, జనసేన మేనిఫెస్టోలో మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం, మహిళలు నెలకు రూ.1500 ఏడాదికి రూ.15 వేల, రైతులకు రూ.20 వేల, ప్రతీ చదువుకునే విద్యార్థులకు ఏడాదికి రూ.15వేల ఎంతమంది బిడ్డలు ఉన్న ఇస్తానని, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పన నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఇవ్వనున్నామని రవికుమార్ పెనుమాక తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మే 13న బీజేపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత గుర్తు కమలం గుర్తు,ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి గుర్తు సైకిల్ గుర్తుకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కదుల్ల శ్రీనివాసరావు, బాలక్రిష్ణ, జైతే ప్రభాకర్, మహిళా నేతలు విజయలక్ష్మి, లకే స్వాతి పెనుమాక చంద్రిక, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం బ్యాలెట్ నంబర్-3 నాదే

### కమలం గుర్తుకు ఓటేయండి : కొత్తపల్లి గీత అభ్యర్థన



అరకులోయ, మే 6, ప్రభాతవార్త

ఈవీఎం బ్యాలెట్‌లో 3వ నంబర్ కమలం గుర్తుకే ఓటేసి గెలిపించాలని అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత కోరారు. ఈ మేరకు ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ఓటర్లను చైతన్య పరిచేందుకు మాక్ పోలింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. భారతీయ జనతా పార్టీ తరపున పోటీలో ఉన్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కమలం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలంటూ అరకు పార్లమెంట్ నియోజకవర్గ ప్రాంత ప్రజల్ని గీత కోరారు.

## వారు గెలిస్తే పేదలను పాతళానికి తొక్కేస్తారు... జాగ్రత్త

### ప్రజలకు అందుబాటులో ఉండే వారినే బలపరచండి.. -విశాఖను రాజధానిగా చేసుకుందాం.. రుషికొండలో పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ కులం మతం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని పేదవాడిని పెద్దవాళ్లుగా చేసుకుందామని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. ఓటు అనేది ఐదేళ్ల కాలం కోసం వేసుకునే బాటని ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తికి, పార్టీకి దానిని వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. భీమిలి అసెంబ్లీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి సోమవారం రుషికొండ స్వర్ణ భారతి నగర్‌లో ఆమె ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలప్పుడు మాయ మాటలు చెబుతూ, ఎన్నికలైన తరువాత మళ్లీ మన మొహం చూడని వారికి ఓటేస్తే మన వేలితో మన కన్ను పొడుచుకున్నట్టు అవు తుందని హెచ్చరించారు. ఇచ్చిన మాట నిల బెట్టుకుంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఆయన ప్రతినిధులుగా ఎన్నికలలో నిలబెడుతున్న తమకు ఓటు వేసి మద్దతు పలకాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దళారీల ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలు అందిస్తున్న వారిని బలపరచాలని ఆమె కోరారు. పేదవాళ్లంటే చిన్న చూపు చూస్తూ వారు ఎదగడం ఇష్టం లేని చంద్రబాబు నాయుడు లాంటి వారి మాటలు నమ్మొద్దు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ విషయంలో పొరపాటు చేస్తే పాతాళానికి తొక్కేస్తారని అన్నారు. విశాఖ పట్నం పరిపాలన రాజధాని అయితే భీమిలి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి ఆమె వివరించారు. విశాఖపట్నం ఆడపడుచుగా విశాఖ ప్రజల గళాన్ని పార్లమెంటులో గట్టిగా వినిపించేలా తనకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు కోలా గురువులు, స్థానిక నాయకులు చెన్న దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు గాజువాక మినీ వ్యాన్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ మద్దతు

### గాజువాకను రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా -అన్ని వర్గాలకు అండగా ఉంటాం -కూటమి గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మే 6,ప్రభాతవార్త

గాజువాకను ఒక రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతామని, అన్ని వర్గాలకు అండగా ఉంటామని, వారి సంక్షేమం అభివృద్ధికి పాటు పడతామని జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గాజువాక తెదేపా కార్యాలయంలో శ్రీదుర్గాదేవి ఆటోనగర్ మినీ వ్యాన్ ట్రాన్స్‌పోర్ట్ ఓనర్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గాజువాక నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుని కలిసి సంఘీభావాన్ని తెలిపి, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే సమస్యలు పరిష్కరిస్తానని జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలు దివాలా తీసాయని, సంపాదన సృష్టించకుండా తన గొప్పల కోసం రాష్ట్రాన్ని జగన్ అప్పులు పాలు చేశాడని అన్నారు. అన్ని వర్గాలను, అన్ని రంగాలను చిదిమేశాడని విమర్శించాడు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవస్థలను గాడిలో పెడతామని, మేలు చేస్తామని అన్నారు. కూటమి విజయానికి కృషి చేయాలని సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి గాజువాక అభ్యర్థిగా తనను, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పల్లా ను కలిసిన వారిలో శ్రీదుర్గాదేవి ఆటోనగర్ మినీ వ్యాన్ ట్రాన్స్‌పోర్ట్ ఓనర్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.వి.వి రామాంజనేయులు, సెక్రెటరీ. పీవీ నాయుడు, ప్రతినిధులు ఎన్.అప్పారావు, పి.గోపి, పీవీ రాజు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "శ్రీను అన్న వచ్చాడు - శత్రువులే పరారే" పాట విడుదల

గాజువాక, మే 6,ప్రభాతవార్త



జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాస రావుపై రచించిన "శ్రీను అన్న వచ్చాడ్ను- శత్రువులే పరారే" పాటను ఘనంగా విడుదల చేశారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తెదేపా, జనసేన, బీజేపీ శ్రేణుల సమక్షంలో కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు నాపై చూపుతున్న ప్రేమాభిమానాన్ని మరవలేనని అన్నారు. ప్రజలు కూటమి వెంటే ఉన్నారని రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం తథ్యం అని అన్నారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి గాజువాక అభ్యర్థిగా తనను, విశాఖ పార్లమెంటరీ అభ్యర్థిగా శ్రీభరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా లోకల్ సింగర్ గాజువాక గణేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, తనవంతు ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. 75వ వార్డ్‌కు చెందిన సింగర్ గణేష్ మాట్లాడుతూ పల్లా లాంటి నాయకులు ఎంతో మందికి ఆదర్శమని, నేను అతనిపై పాట పాడటం అదృష్టమని అన్నారు. అనంతరం సింగర్ గణేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లా కార్తీక్, విశాఖ తెలుగుయువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటి రాజు, గోమద వాసు, సర్వసిద్ధి అనంత లక్ష్మి, విల్లా రామ్మోహన్, 75వ వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు, నంబారు పైడయ్య, హాఫీజ్, కర్రి దసేంద్ర, బలగా బాలక్రిష్ణ, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం టీడీపీలో చేరారు. భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు జూన్ 9న ప్రమాణ స్వీకారం చేయనున్నారని చెప్పారు. కూటమి మేనిఫెస్టోకి అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. జి.వి.ఎం.సి. 4వ వార్డు పెద ఉప్పాడ గ్రామానికి చెందిన మాజీ పంచాయతీ వార్డు సభ్యుడు టి.కొండబాబు 20 కుటుంబాలతో కలిసి టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షుడు పాసి నరసింగరావు, కారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### 1వ వార్డు నుంచి...

వైసీపీ నాయకులు తానావరపు రవి, అక్కివరపు మోహనరావు, అదవాపు శ్రీను, అక్కివరపు పాపారావు, పెద్ద అప్పారావు, కుప్పిలి వెంకట్రావు, చింతపల్లి అప్పాయమ్మ, అక్కివరపు రవణమ్మ, కుప్పిలి కొండమ్మ, బోనిల త్రినాథ్ సహా 150 మందిని గంటా శ్రీనివాసరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు, యువత అధ్యక్షుడు గరే సదానంద, ఎర్నింటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గీతకు ప్రధాని మోడీ ఆశీర్వాదం..

### గీతమ్మను ప్రశంసించిన చంద్రబాబు..

అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త

కొత్తపల్లి గీతను ప్రధాని మోడీ ఆశీర్వదించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆమె సేవల్ని ప్రసంశించారు. మోడీ అనకాపల్లి పర్యటనలో సోమవారం ఈ అరుదైన సంఘటన చోటుచేసుకుంది. అనకాపల్లి జిల్లాలో జరిగిన ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార సభలో అరకు పార్లమెంట్ బీజేపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీతకు ప్రత్యేక గుర్తింపు లభించింది. సాక్షాత్తు ప్రధాని మోడీ కొత్తపల్లి గీతను అరకు ఎంపీగా గెలిపించాలని కోరడంతో పాటు గీత తలపై చేయి పెట్టి ఆశీర్వదించడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోడీ దగ్గర ప్రత్యేక గుర్తింపు ఉన్న కొత్తపల్లి గీత విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆయనే ఆశీర్వదించడం అభినందనీయం. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కూడా కొత్తపల్లి గీత కోసం ప్రత్యేకంగా చెప్పడం అందరిలో ఆసక్తి నెలకొంది. గతంలో ఎంపీగా పని చేసిన గీతను తిరిగి ఎన్నుకుంటే అరకు పార్లమెంట్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, గీత సమర్థురాలని చంద్రబాబు కొనియాడారు. దీంతో అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయారు.

## రానున్న ఎన్నికల్లో కూటమిదే విజయం : సుందరపు విజయ్‌కుమార్

యలమంచిలి, మే 6, ప్రభాతవార్త



కూటమి అసెంబ్లీ జనసేన అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యలమంచిలి పరిధిలోని జంప పాలెం గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుందరపు విజయ్ కుమార్‌కు గ్రామంలోని ప్రజలు బ్రహ్మరథం జై సుందరపు అంటూ భారీ ఎత్తున నినాదాలు సాంప్రదాయంగా గ్రామంలోకి స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు ఈ సంద ర్భంగా సుందరపు విజయకుమార్ ఉమ్మడి కూటమి మానిఫెస్టోని ప్రజలకు వివరించారు రాబోయే ప్రభుత్వం చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిజెపి కలియకతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారని ఈ దిశగా మీరందరూ ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి తాను అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు గాజు గ్లాస్ అని పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ పోటీ చేస్తున్నారని వారి గుర్తు కమలం అని మీ ఓటును ఈ రెండు గుర్తులుపై వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి మీ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు వివరించారు మీకు ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉండి పరిష్కరిస్తానని గ్రామంలో అభివృద్ధికి మరింత సహకరిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు భాష తీపి... అనకాపల్లి బెల్లం తీపి




అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త

తెలుగు భాష తీపి... అనకాపల్లి బెల్లం తీపి అని, జూన్ 4న తీపి కబురు వింటారని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. కశింకోట మండలం, తాళ్లపాలెంలో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి ప్రజలకు వందనాలు, శ్రీ నూకాంబిక అమ్మవారికి ప్రణామాలు అని తెలుగులో మాట్లాడడంతో సభికులు కేరింతలు కొట్టారు. నా ఆంధ్రప్రదేశ్ కుటుంబ సభ్యులకు నమస్కారం అని తెలుగులో మాట్లాడడంతో ప్రజలనుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఈ ప్రాంత స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పార్లమెంటులో ఆవిర్భవించిన అదృష్టం తనకు దక్కిందని అన్నారు. అనకాపల్లిలో బీజేపీ, ఎన్డీయే కూటమిని గెలిపిస్తే ఈ పార్లమెంటు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. సీఎం రమేష్ తనకు అత్యంత సన్నిహితుడని, సమర్థుడైన ఎంపీని మీరు గెలుపించుకోవాలని కోరారు. ఆయనను టీడీపీ అధినేత చంద్రబాబు కాషాయ శాలువాతో సన్మానించారు. అనంతరం సీఎం రమేష్ ఆయనకు అనకాపల్లి బెల్లం, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఏటికొప్పాక బొమ్మలను అందించారు. జనసేన నాయకులు నాగబాబు శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు.

## మోడీ గీసిన గీత శిరోధార్యం!

### అరకు ఎంపీ కొత్తపల్లి గీతకు పెరుగుతున్న ఆదరణ -ఆమె సేవలే గీతకు ఎంపీ చేస్తాయంటున్న గిరిజనులు -ప్రధాని మెచ్చిన గీతమ్మకే తమ ఓటంటున్న అడవి బిడ్డలు

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



అరకు ఎంపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత (గీతక్క) రూటే సెపరేటు అంటున్నారు గిరిజనులు. ఆమె ఏం చేసినా వినూత్నంగా ఉంటుందని, ఆమె మనసు వెన్న అని, ఆమె సృజనశీలి అని కొనియాడుతున్నారు. ఇందుకు ఓ ఉదాహరణే ఏజెన్సీలో ఆమె భద్రత నిమిత్తం మహిళా బౌన్సర్లను నియమించుకున్నారు. ఈ విధంగానైనా మహిళలకు కాస్తయినా ఆర్థికంగా అమె ఉపాధి కల్పించినట్టయిందని మహిళల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. కమలం పువ్వును గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేస్తున్న పాటలు కూడా అదరహో అంటున్నారు. గిరిజన సోదరిలతో ఆమె థింసా చేసినా హైలెస్సో అంటున్నారు. తనను అరకు ఎంపీగా గెలిపించాలని కోరుతూ చేస్తున్న గ్రూపు డ్యాన్సుల్ని కూడా జనం అహో అంటున్నారు. మొత్తమ్మీద జనం మెచ్చిన, నాయకులు నచ్చిన ప్రజాప్రతినిధురాలు కొత్తపల్లి గీతేనని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికే ఆమె అరకు పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లోనూ కలియ తిరిగారు. అన్నిచోట్లా ఆమెకు ప్రజాదరణ లభించింది. జనం నీరాజనాలు పలకగా, మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు.

### ఆమెకే ఎందుకు ఓటెయ్యాలి?

కొత్తపల్లి గీత ఎస్టీ మహిళ కాదంటూ ప్రత్యర్థులు రచ్చ చేశారు. కానీ ఆ విషయం ఎప్పుడో కోర్టు ద్వారా సమాధానం వచ్చేసింది. ఆమెపై కేసులున్నాయని, బ్యాంకులకు రుణాలు చెల్లించలేదని ప్రతిపక్షాలు కోడై కూశాయి. కానీ ఇప్పుడు సాక్ష్యాత్తూ ఎన్నికల కమిషన్ కూడా ఆమె నామినేషన్‌ను ఆమోదించడంతో ఆ ఆరోపణలన్నీ పటాపంచలైపోయాయి. నిఖార్సయిన అభ్యర్థిగా కొత్తపల్లి గీత ఇప్పుడు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో ఆమెకు చాలా తక్కువ ఓట్లు వచ్చాయని జనం కావాలనే రచ్చ చేస్తున్నారు. దీనికీ సమాధానం ఉంది. ఆమె గతంలో కొత్త పార్టీ పెట్టారు ఆ పార్టీ తరపున పోటీ చేశారు. అయితే బీజేపీ విధానాలు నచ్చి, ఆమె స్థాపించిన తన సొంత పార్టీని కమలం పార్టీలో విలీనం చేశారు. భారత దేశాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకు వెళ్తున్న మోడీ.. కొత్తపల్లి గీతను రంగంలోకి దించి అరకు ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆమె ఎస్టీ కాదంటూ ఓ సర్టిఫికెట్ వివాదానికి సంబంధించి కూడా కోర్టు క్లారిటీ ఇచ్చింది. మరెందుకు ఆమెకు ఓటేయకూడదు. ఆమె తన సొంత నిధులతో గ్రామాల్ని అభివృద్ధి చేసేందుకా... గీతాస్ ట్రస్టు ద్వారా గిరిజన గూడేల్లో రోడ్లు, తాగు నీరు, విద్యుత్ సౌకర్యం, డిజిటల్ క్లాస్ రూంలు కల్పించినందుకా... అంతెందుకు..ఆమె గతంలో ఇక్కడ ఎంపీగా చేసిన సమయంలో సుమారు. రూ.5వేల కోట్లు ఖర్చు చేసినందుకా అంటూ గిరిజనులే ఆమెకు మద్దతు పలుకుతున్నారు.

### మోడీ మెచ్చిన గీతమ్మ..

అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలేం కావాలి... గిరిజనులు ఏం కోరుకుంటున్నారు... నిరుద్యోగులకు ఎలా ఉపాధి కల్పించాలి.. అనే విషయంలో కొత్తపల్లి గీతకు పూర్తి అవగాహన ఉంది. అందుకే ఆమె సాక్షాత్తు ప్రధాని మోడీతో ఇక్కడ సమస్యలు చర్చించారు. గతంలో ఆమె ఎంపీగా పని చేసిన సమయంలో ఇక్కడ కొన్ని ప్రాజెక్టుల్ని ప్రారంభించారు. అనేక పార్లమెంట్ సెషన్లలో పాల్గొన్నారు. పార్లమెంట్ సమావేశాలకు అత్యధిక హాజరు ఉన్నట్టు చూసుకోగలిగారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలకు హాజరై ఆమె తన గళం వినిపించారు. ఆమెకు అవార్డులేమీ కొత్తకాదు. అమెకు అభినందనలు మామూలే. అందుకే మోడీ కూడా ఆమెను అరకు ఎంపీగా పంపించారు. ఇదే విషయాన్ని టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు కూడా చెప్పారు. ఆమె గెలుపు మనకు అత్యంత ఆవశ్యకం అని మోడీ చెప్పారు. అంతేకాదు. గీతమ్మ గెలుపు కోసం ప్రత్యేక బృందాల్ని పంపించారు. అర్‌ఎస్‌ఎస్‌కు చెందిన మరికొంత మంది ప్రత్యేక బృందాల్ని పంపించినట్టు తెలుస్తోంది. తనను ఎంపీగా గెలిపిస్తే పెండింగ్‌లో ఉండిపోయిన ప్రాజెక్టుల్ని పూర్తి చేస్తానని కొత్తపల్లి గీత భరోసా ఇస్తున్నారు.





తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్న భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్, పాయకరావుపేట అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత. (భీమునిపట్నం, ప్రభాతవార్త)

## టీడీపి మనది.. చంద్రబాబు నేతృత్వంలో మన జీవితాలకు వెలుగులు

### -ఉపాధి హామీ పథకం వంటివి నిజాయితీగా అందుతాయి

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



మన తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి ప్రతి ఒక్కరికీ ఆదాయ మార్గాలు పెంచుతుందని భీమిలి నియోజక వర్గం టీడీపీ శ్రేణులు పేర్కొన్నాయి. సోమవారం దినసరి ఆదాయంపై ఆధారపడి జీవించే వారితో విశాఖ ఎంపి అభ్యర్థి ఎం.శ్రీభరత్ కజిన్‌లు పాల్గొని ప్రతి ఒక్కరికీ ఓటు విలువను వివరించి మీ కష్టానికి ఇప్పుడు జరుగుతున్న దోపిడీకి త్వరలోనే కట్టడి టీడీపి చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం పక్కాగా అమలు చేసే మంచి రోజులు టీడీపి తెస్తుందని చెప్పారు.

## అవంతి అడగడుగునా జన నీరాజనం

భీమునిపట్నం, మే 6, ప్రభాతవార్త



43వ రోజు కూడా ఎన్నికల ప్రచారంలో అలుపెరగని బాటసారై అవంతి దూసుకుపోతున్నారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 9వ, 8వ వార్డులో 43వ రోజు ఎన్నికల ప్రచారం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంకి విచ్చేసిన అవంతికి నాయకులు కార్యకర్తలు ఘనమైన సాదర స్వాగతం పలికారు. 43వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అవంతి రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి- విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని గెలిపించి జగనన్న ను ముఖ్యమంత్రిని చేయడానికి మీరంతా సిద్దమా అని అడగ్గానే మీమంతా సిద్ధం అంటూ మహిళా అక్కా చెల్లెళ్ళు నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో వైసిపి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాలతో పాటు ఎస్సి, ఎస్టి, బిసీ, మైనారిటీలకు అన్నింటా పెద్దపీట వేయడమే కాక, రాష్ట్ర ప్రజలు అందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలనే ఆలోచనతో రాష్ట్రం అంతటా సంక్షేమం దిశగా అడుగులు వేశారని, గత ప్రభుత్వాలు గత పాలకులు బడుగు బలహీన వర్గాల వర్గాల వారిని కేవలం ఎలక్షన్‌లో అధికారం పొందేందుకు ఓటు బ్యాంకు గానే చూస్తే జగన్ మోహన్ రెడ్డి మాత్రం సామాజిక న్యాయం చేసి సమానత్వం సౌభ్రాతృత్వం అనే విషయాన్ని చేతుల్లో చేసి చూపారని, మాటలతో కోటలు కట్టడం జగనన్న రాదు చేతలతో చేసి చూపించడమే ఆయనకు తెలిసిన పాలన ఆయన పార్టీలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని ఆరోపణలు చేసినా రాబోయేది వైసిపి ప్రభుత్వం అని, సమయం ఎక్కువ లేనందున నాయకులు కార్యకర్తలు భాద్యత వహించి రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని ఇదే భీమిలిలో అందరి చల్లనిదీవెనలతో గెలిపించారు. గతంలో భీమిలి అభివృద్ధికి ఇప్పటి అభివృద్ధికి ఎంత తేడా ఉందో మీకు తెలుసు కనుక నిత్యం మీ మధ్య ఉండి మీ సమస్యలు అడిగి తెలుసుకునే నేను కావాలో ఎలక్షన్ రోజు కనిపించి తరువాత ఏనాడు కనపడని వాళ్ళు కావాలో మీకు మీరుగా ఆలోచించు కొని భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మూడోసారి నన్ను ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు. 9వ, 8వ వార్డు వైసీపీ శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గురువు అవంతి కోసం శిష్యుడు సుధాకర్ ఇంటింట ఎన్నికల ప్రచారం

భీమునిపట్నం, మే 6, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపు కోసం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్ తాటితూరు పంచాయతీలో గడప గడపకు వెళ్ళి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతిని అఖండ మెజారిటీతో గెలుపించాలని ప్రజలను ఓటు అభ్యర్థించడం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు అందించిన వివక్ష చూపని సంక్షేమ పథకాలు అమలు పాలనకు గడప గడపలో వైసిపి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జనాలు నీరాజనాలు పలికారు. ప్రజలతో స్వాతి సుధాకర్ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం గెలిచాక చేతలతో చేసి చూపిన జగనన్న పాలన కోసం మాకంటే సంక్షేమ పథకాలులో లబ్ది పొందుతున్న మీకే బాగా తెలుసునని,ఆయన మళ్ళీ గెలిస్తేనే ఇప్పుడు ఉన్న సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, పొరపాటున ఆయన రాకపోతే ఇప్పటి ప్రతిపక్షాలు పథకాలు తొలిగించడం జరుగుతుంది అని, అవంతి శ్రీనివాసరావు ప్రజల పక్షపాతి ఆయనకు తెలిసిన పాలన ఒకటే నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయడమే అది సిద్ధాంతం తో వివక్ష చూపని పారదర్శక వంతమైన పాలనను భీమిలిలో మునుపెన్నడూ లేని అభివృద్ధిని చేసి చూపిన భీమిలి చరిత్రలో తొలి ఎమ్మెల్యే అని,ఆయన నిత్యం ఉండేది ప్రజల మధ్యలో ఆయన కోరుకునేది ప్రజల సమస్యలు పరిష్కారం మరి అలాంటి నాయకుడు మీకు ఎమ్మెల్యేగా ఉండే మీ జీవితాలుతో పాటు మీ పిల్లల భవిష్యత్తు బాగుంటుంది కనుక మీకు అన్నం పెట్టే జగనన్న అవంతి అన్నను గెలిపించారంటే రాబోయే ఎన్నికల్లో మే 13న ఫ్యాన్ గుర్తు పై ఓటేసి అఖండ మెజారిటీతో గెలుపించాలని పిలుపునిచ్చారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ఆర్వోలకు సరైన అవగాహన లేదు

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మే 6, ప్రభాతవార్త

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పై ఆర్వోలకు సరైన అవగాహన లేదని మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ వేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించడంలో, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఉద్యోగులు ఓటు వేసే ముందు టిక్కు పెట్టాలా, లేదా స్వస్తిక్ గుర్తు వేయాలా అన్న అంశం తెలియకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు.

## గాజువాక తెదేపాలో భారీ చేరికలు

### -తెదేపా కండువాలు వేసుకున్న 71వ వార్డ్ వైకాపా నేతలు -ప్రజలు మార్పు కోరుకుంటున్నారు : గాజువాక కూటమి అభ్యర్థి పల్లా

గాజువాక,మే 6,ప్రభాతవార్త



వైకాపా పాలన వలన అన్ని రంగాలు కుదేల్ అయ్యాయని, అందుకే ప్రజలు మార్పు కోరుతున్నారని జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గం 71వ వార్డు నుంచి వైఎస్ఆర్సిపిలో పనిచేసిన 200 మంది నాయకులు కార్యకర్తలు బాపిరాజు ఆధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. పల్లా వారిని సాధరంగా ఆహ్వానిస్తూ తెదేపా కండువాలను వేశారు. సోమవారం గాజువాక తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా కండువాలు కప్పుకున్న వారు మాట్లాడుతూ వైకాపా మునిగిపోయె నావ అని రాష్ట్ర భవిష్యత్తు తెదేపాతోనేనని చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ పథకాలకు ఆకర్షతులై తెదేపాలో చేరామని కూటమి అభ్యర్థులు పల్లా భరత్ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. జనసేన,బీజేపీ,తెదేపా గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాపా రాక్షస పాలనను అంతమొందించాలని అన్నారు. కూటమి తోనే సంక్షేమం,అభివృద్ధి అని అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటువేసి అఖండ విజయం చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా,జనసేన, బీజేపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల్లో అనితమ్మ విస్తృత ప్రచారం..

నక్కపల్లి/పాయకరావుపేట, మే 6, ప్రభాతవార్త



పాయకరావుపేట మండలంలో సోమవారం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా పల్లె గ్రామాల్లో నిర్వహించారు. ఏ గ్రామానికి వెళ్ళిన అనితమను అక్కను చేర్చుకొని మా ఆడపడుచు వచ్చిందంటూ అటు పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయా పల్లి గ్రామాల ప్రజలు ఆదరిస్తూ మీ వెంట మేము నడుస్తాము నీకు మా దీవులుంటాయంటూ



ఆమెని ప్రతి యువకులు, నిరుద్యోగులు, ఆమెకు మాటిస్తూ ఆశీర్వదిస్తూ ధైర్యం చెబుతూ ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను టిడిపి మేనిఫెస్టోను వారందరికీ తెలియజేస్తూ ఎన్నికల ప్రచారాన్ని పెద్ద ఎత్తున ఆయా గ్రామాల్లో నిర్వహించారు. తనకు బ్యాలెట్ నమాలలో ఒకటి నెంబర్‌లో ఉన్న సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా పోటీలో ఉన్న సీఎం రమేష్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారికి తెలిపారు. ఆమె వెంట పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 38వ వార్డు ఎన్నికల ప్రచారంలో వంశీకృష్ణ

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

38వ వార్డు పరిధిలో దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కనకమహాలక్ష్మీ టెంపుల్ రోడ్డు సీతారామస్వామి టెంపుల్ రోడ్డు, టౌన్ హాల్ రోడ్డు, వింకు బాయ్ వీధి, పప్పుల వీధి, గాంధీ బొమ్మ వీధి సోల్జర్ పేట చర్చి రోడ్డు పోలీస్ స్టేషన్ రోడ్డు కురుపాం మార్కెట్ రోడ్డు వసంతరావు వీధి గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు గోసాల హాస్పిటల్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలను నేరుగా కలిసి గాజుగ్లాస్ గుర్తుపై ఓటు వేసి వేయాలని అభ్యర్థించారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే త్రి వార్డులో ప్రణాళిక ప్రకారం దక్షిణంను అభివృద్ధి చేసి చరిత్రలో ఎవరు చేయలేని అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన శ్రేణులు మెలపల్లి సతీష్, దేవి లక్ష్మణరావు, టిడిపి శ్రేణులు స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, పెద్దలు నరసింహా చారి సారిపల్లి జ్యోతి మజ్జి శ్రీనాథ్ ధూమిరెడ్డి, చంద్రరావు వెకట్టప్ప, మూర్తి, సీనియర్ నాయకులు కార్యకర్తలతో పాటు బీజేపీ అధ్యక్షులు వాసుపల్లి రామారావు బీజేపీ పెద్దలు పాల్గొన్నారు.

# కళింగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

కాళింగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకృషి చేసిందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 89వ వార్డులో ఎన్నికల సహపరిశీలకులు పేడాడ రమణి కుమారి ఆధ్వర్యంలో కాళింగుల ఆత్మీయ కలయికసమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని కులాల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని ఇందులో భాగంగానే కళింగ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని భావించిన ముఖ్యమంత్రి ఆలోచనగా పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న కళింగుల సమస్యల పరిష్కారానికి చెప్పారు. గత 19నెలలుగా నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపిన ఆయన, బడుగుబలహీన వర్గాలకు చెందిన వారికి పెన్షన్ల వీద వైద్యానికి సంబంధించిన నిధుల సహకారం అందించినట్టు పేర్కొన్నారు. గత పదిసం వత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న కూటమి అభ్యర్థి గణబాబు నియోజకవర్గం నిర్లక్ష్యం చేశారని 19నెలల్లోనే అభివృద్ధి చేసి చూపించానని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎమ్మెల్యేగా గెలిపించిమరింత అభివృద్ధి కోరుకోవాలని కోరారు అలాగే ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న బొత్స ఝాన్సీ కిఫ్యాన్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఎన్నికల సమా పరిశీలకలు పేడాడ మణికుమారి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆడదే ఆనంద్‌కుమార్ ని గెలిపించడం ద్వారా అభివృద్ధిని కోరుకుందామన్నారు. ఆడారి ఆనంద్ కుమార్ సేవా తత్పరుడుని దాతృత్వం కలిగిన వ్యక్తిని కొనియాడిన ఆమె ఆడారిని గెలిపించుకోవడం ద్వారా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పలువురు వైసీపీ సీనియర్ నేతలు కళింగుల కుల పెద్దలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభోత్సవంలో కెకె రాజు



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు బుల్లయ్య కాలేజీ వద్ద జెసిఎస్ కన్వీనర్ కర్రి మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ ఉత్తర నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ఈ ఎండ తాపాన్ని తట్టుకోవడానికి ఇటువంటి చలివేంద్రాలు చాలా ఉపయోగ కరంగా ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో 24వ వారు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, కేవీఆర్ ఎస్టేట్స్ అధినేత కాయల సూరారెడ్డి పాల్గొన్నారు.

# హోరెత్తించిన ప్రచార జోరు

7వ పేజీ తరువాయి..



నిర్వహించారు. ఈసందర్భంగా బాణాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విన్నూత ప్రచారం రథాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈప్రచారంలో స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ హారతులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్స రాలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వివరిస్తూ ఇంటింటి కరపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్స రాలలో ఇచ్చిన హామీ 99శాతం నెరవేర్చి మీ ఇంటిలో మంచి జరిగితేనే ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మాత్రమే అని అన్నారు. అలాంటి సంక్షేమం అభివృద్ధి కొనసాగాలి అంటే ఈ వచ్చేఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై టు వేసి వైసీపీ పార్టీని అత్య ధిక మెజారిటీతో గెలిపించి మనజగనన్న ముఖ్యమంత్రిగా బొత్స ఝాన్సీని ఎంపీగా, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లుపార్టీ శ్రేణులు, డైరెక్టర్లు పార్టీ శ్రేణులు 44వ వార్డు సీనియర్ నాయకులు మహిళాలు సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

జాకిర్ హుస్సేన్ నగర్ సంబందించిన టీడీపీ, జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిర్లా కూడలి బొత్స స్క్వేర్ ఫం క్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వీరికి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పనిచేసి ఫ్యాను గుర్తుపై ఓటు వేసే విధంగా అందరికీ తెలియజేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్ వికెపిసిపిఐఆర్ చైర్మన్ ఉత్తర నియోజకవర్గంలో ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు,న రాష్ట్ర కార్యదర్శి రొంగాలి జగన్నాథం వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, అమర్‌రెడ్డి వల్లి, రామలక్ష్మి, సేక్ నబి, తదితరులు పాల్గొన్నారు.



# సలీమా బేగం అయేషా జులేఖ ఆధ్వర్యంలో ప్రచారం

– గాజు గ్లాసు, సైకిల్ ఓటు వేయాలని కోరుతూ..



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర ్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ కి మద్దతుగా సలీమా బేగం ఆయేషా జలేఖ ఆద్వర్యంలో ముస్లిం మహిళలు ఆయా ప్రాంతాల్లో గడపగపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు వంశీకృష్ణ కి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంచి మనిషి అందరివాడ పిలిస్తే పలికే నాయకుడు వంశీకృష్ణ ఈసందర్భంగా తెలిపారు. హీరో అధిక సంఖ్యలో ముస్లిం మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఓటు విలువైనది ...మన సంక్షేమాన్ని కోరే వారికి వేయండి

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

ప్రతి పేదవాడి అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ వారి కుటుంబాలే తన కుటుంబాలుగా భావించి నవరత్నాలతో పరిపాలన చేస్తు_న్న ముఖ్యమంత్రి గా చేసుకోవాలని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ అన్నారు మురళీనగర్ మాధవధార ఉడా కాలనీలో సోమవారం నిర్వహించిన ప్వార్ల ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ప్రజలే తన బలమని వారే తనను నడిపిస్తున్నారు ధైర్యంతో ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ముందుకు వెళుతున్న ఆయనకు వెన్నుదన్నుగా నిలవాల్సిన సమయం ఇదేనని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఎవరికి కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇస్తున్న ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ప్రతినిధులుగా తాను ఎన్నికల్లో నిలబడ్డామని తమను ఓటు ద్వారా ఆశీర్వదించి జగన్మోహన్‌రెడ్డి ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు మహిళా సాదికారత స్వావలంబన కోసం ఆహర్నిశలు పాటుపడుతూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధ్యనత ఇస్తున్న ముఖ్యమంత్రి మన జగనన్న అని ప్రసించారు. విశాక ఉత్తరాంధ్రలో పుట్టిన వారంతా విశాఖను పరిపాలన రాజధానిగా చేయకుండా వాటిని తూ.చా తప్పకుండా అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రికి వైసీపీ అభ్యర్థులకు సంఘీభావం తెలపాలని ఆమె అభ్యర్దించారు. ఈ విషయంలో పొరపాటు చేస్తే తీరని నష్టం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.కార్యక్రమంలో అసెంబ్లీ అభ్యర్థి కెకె రాజు కోలా గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తిలో అదీప్‌రాజ్‌కు బ్రహ్మరథం



విశాఖపట్నం,మే 6 , ప్రభాతవార్త

పెందుర్తిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వెన్నెలపాలం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. మహిళలు అదీప్‌రాజ్ కి హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. అదీప్‌రాజ్ ,జగన్‌మోమన్‌రెడ్డి వర్ధిలాలి అని జైజైలు కొట్టారు. తమ గ్రామాలకు వచ్చి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ కు పరవాడ ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పిఎస్.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. రామునాయుడు, వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నల అప్పారావు ,ఎంపీటీసీ ,వెన్నల అరుణకుమారి ,ఉప సర్పంచ్ వెన్నల సన్యాసిరావు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ మరోసారి గెలిపిస్తే గర్వపడేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము చంద్రబాబుకు లేక పొత్తులు పెట్టుకొని ఎన్నికల బరిలో నిలిచార న్నారు. 2014లో చంద్రబాబు ప్రజల కిచ్చిన 600 హామీల్లో ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని అయన దుయ్యబ ట్టారు. రాజకీయాలు, కులమతాలకు అతీతంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు భరోసాగా నిలిచారని చెప్పారు. యువతకు ఉపాధి కల్పించేలా ప్రత్యేకంగా కృషిచేస్తానని చెప్పారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు అందరూ ఫాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడులను గెలిపిం చాలని అదీప్‌రాజ్ ఓటర్లను కోరారు. బండారు రామారావు, పోతల అప్పలనాయుడు, పైల వెంకటరావు, వరలక్ష్మి, పైల అప్పలనాయుడు, పైల సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, పైల రేగా రావు పాల్గొన్నారు.



# రౌడీ రాజ్యం మనకేలా.. మంచి పాలన తెచ్చుకుందాం

7వ పేజీ తరువాయి..

ప్రశ్నించారు. 45వ వార్డు పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో తేజస్విని మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా మంచి పాలన తెచ్చుకుందాం అన్నారు డ్రగ్స్ లేని సొసైటీలోమన పిల్లల్ని పెంచుకుందాం అన్నారు. భరత్ అయిదేళ్ల ఇక్కడ ప్రత్యక్షంగా తిరిగి తెలుసుకుని సొంతంగా మానిఫెస్టో తయారు చేశారనిఅన్నారు ఏడాదికి లక్ష ఉదో ్యగాలు ఇచ్చే శ్రీభరత్‌ని ఎంపిగా గెలిపిద్దాం అని అన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తర నియోజకవర్గం రాజకీయ పరిశీలకులు మహ్మద్ నజీర్ మాట్లాడుతూ చంద్రబాబు తోనే ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందుతుందన్నారు. విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామల దీపిక టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్నలు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక జగన్ 9సార్లు కరెంట్ 3సార్లు బస్ చార్జీలు పెంచి చివరికి చెత్తలపైనా పన్నులు వేసి వేధించారని అన్నారు. జనసేన ప్రతినిది పసుపులేటి ఉషాకిరణ్ మాట్లాడుతూ కేవలం చంద్రబాబు వల్లనే అన్ని రంగాల్లోను మహిళల్లో చైతన్యం అభివృద్ధి అందివచ్చాయన్నారు. బంగాళాఖాతంలో కలిపేయాలన్నారు వార్డు అధ్యక్షులు అప్పన్న వ్రత్నకుమారి, రాజు శ్యామల తదితరులు కార్యక్రమం నిర్వహణలో భాగంగా అయ్యారు.

# తెలుగు రాష్ట్రాలకు గుడ్ న్యూస్

విశాఖపట్నం ,మే 6 ప్రభాతవార్త

భానుడు భగభగలు, ఎండ వేడి, వడగాల్పులతో తెలుగు రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటకు వెళ్లవద్దంటూ అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే తెలుగురాష్ట్రాలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. మరో రెండు రోజుల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. మంగళవారం శ్రీకాకుళం , మన్యం అల్లూరి, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. మరోవైపు తెలంగాణకు కూడా వర్ష సూచన ఉంది తెలంగాణలో ఇవాళ్టి నుంచి తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయ హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది

# రెండోరోజూ సజావుగా పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం

విశాఖపట్నం ,మే 6 , ప్రభాతవార్త

ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం రెండో రోజు సజావుగా కొనసాగింది. ఆంధ్రా యూనివర్శిటీ ఇంగ్లీషు,తెలుగు మీడియం పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున సోమవారం స్వయంగా పరిశీలించారు. ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషను సెంటరుతోపాటు ఇతర జిల్లాల ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన రిసెప్షన్ సెంటర్ నుండి అందుతున్న సేవలు, ఇతరత్రా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. జల్లాలో .జిల్లాలో ఎన్నికల విధుల నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర జిల్లాల ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఈ నెల 5 నుంచి పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం ప్రారంభమైన సంగతి విదితమే అందులో బాగంగా రెండో రోజు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగులు హాజరై తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. జీవిఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాదథన్, అధికారులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా ఆస్పత్రులు

రోగులకు అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాటు



విశాఖపట్నం,మే 6 , ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మికంగా ఫ్యామిలీడాక్టర్ పేరుతో రోగులకు వైద్యం అందించాలని ధ్యేయంతో వైసీపీ ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు అనే కార్యక్రమాన్ని రూపొందించింది. అన్ని రకాల వైద్య సేవలను ప్రజల చెంతకే అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విలేజ్‌హెల్త్ క్లినిక్‌లను తీసుకువచ్చింది. ప్రతి సచివాలయం స్థాయిలో విలేజ్ హెల్త్ క్లినిక్ అందంగా నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. మండలంలోని సబ్బవరం ,గుల్లేపల్లి పీహెచ్‌సీల పరిధిలో మినహా మిగిలిన సచివాలయాల పరిధిలో ఒక్కో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను రూ 21.80 లక్షలతో నిర్మంచారు. ఇప్పటికే పలు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చి వైద్య సేవలు అందిస్తున్నాయి. పలు పరీక్షలతో పాటు అవసరమైన మందులు అందిస్తున్నారు. దీంతో ప్రజలు తమ వైద్యానికి భరోసా లభించిందని హార్షం వ్యక్తం చేస్తున్నారు. డబ్బుతో పాటు సమయం ఆదా అవుతుందని ప్రజలు చెబుతున్నారు.

# ఆంధ్రాలో అవినీతి తప్ప ..అభివృద్ది లేదు



అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి తప్ప అభివృద్ధి లేదని ప్రధాని మంత్రి నరేంద్రమోడి అన్నారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం, తాళ్లపాలెంలో కూటమి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన వైసీపీ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి మంత్రం మాత్రమే జపించింది తప్ప అభివృద్ధి చేయలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు వైసీపీ ప్రభుత్వం సహకరించలేదని అన్నారు. రైల్వే జోన్ విశాఖకు కేటాయిస్తే నేటికి భూమి చూపించలేదని అన్నారు. నిరుపేదల కోసం 21లక్షల మందికి ప్రధాన మంత్రి ఆవాస యోజన అందిస్తే బీజేపీకి మంచిపేరు వస్తుందని సగం మందికి కూడా ఈ స్కీమ్ అందించలేదన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మొదలైంది. దానిని ఆయన తనయుడు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేదని అన్నారు. పోలవరం కోసం తమ ప్రభుత్వం రూ.15వేల కోట్లు అందించినా దానిని పూర్తి చేయలేకపోయారని, ఇది ఈ ప్రభుత్వానికి రైతులపై ఉన్న శ్రద్ధ అని విమర్శించారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్డీయే ప్రభుత్వం తొలిసారిగా మత్స్యకారుల కోసం మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశామని అన్నారు. మత్స్యకార రంగానికి అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ అయినా, కాంగ్రెస్ పార్టీ అయినా అభివృ ద్ధిపై దృష్టి సారించారని, ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియాపైనే వారు ప్రత్యేక దృష్టి సారిస్తారని అన్నారు.

### కూటమితోనే అభివృద్ధి ... చంద్రబాబు

రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యమని తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం సారధ్యంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపగలమని అన్నారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో నడపగలమని అన్నారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి సీఎం రమేష్‌తోనే సాధ్యమని అన్నారు. ఇప్పటికీ రెండు సార్లు ఎంపీగా పనిచేసిన రమేష్ కేంద్రంలో పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయని అన్నారు. రమేష్ సారథ్యంలో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు నియోజకవర్గాలు మంచి అభివృద్ధి సాధిస్తాయనే నమ్మకం తనకు ఉందన్నారు. కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ జిల్లా సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని, ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. కేంద్రంలో ఏ కొత్త స్కీం వచ్చినా అనకాపల్లి జిల్లాకు తీసుకువస్తానని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సహకారంతో వెనుక బడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి నాగబాబు, కూటమి ఎంపీ అభ్యర్థులు,సీఎం రమేష్, గీత, అప్పలనాయుడు, అసెంబ్లీ అభ్యర్థులు పాల్గొన్నారు.







### సీఎం రమేష్ గెలుపు అనకాపల్లితో పాటు రాష్ట్రానికే మేలు

రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యమని తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. కశింకోట మండలం, తాళ్లపాలెంలో సోమవారం సాయంత్రం జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీయే గెలుపును, రాష్ట్రంలో కూటమి గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. అధికారం ఉందని విర్రవీగి అవినీతి, అక్రమాలకు పాల్పడిన సైకోను ఎక్కడకు పంపుతానో చూడండి అన్నారు. తనది పవన్ కళ్యాణ్ ది ఒకటే లక్ష్యమని, రాష్ట్ర భవిష్యత్తు కోసం సైకోను సాగనంపడమేనని అన్నారు. పవన్ చాలా కాలంగా ఒక మాట అంటున్నారని, సైకో పోవాలి, ప్రజలు గెలవాలి.. ఇందుకు ఏ త్యాగానికి అయినా సిద్ధమని అన్నారు. తనకు ఎన్ని సీట్లు అని ఆలోచించి లేదని, నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలని మాత్రమే పరితపించారని అన్నారు. విశాఖ వచ్చిన పవన్‌ను ఎన్ని ఇబ్బందులు పెట్టారో ప్రజలు చూశారని అన్నారు. అలాగే తనపై అక్రమ కేసులు నమోదు చేసి అన్యాయంగా జైలుకు పంపడం కూడా ప్రజలు చూశారని అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు, అవమానాలు ఎదురైనా పవన్ నేనూ రాష్ట్రంలో సుపరిపాలన కోసం భరించామని అన్నారు. సీఎం రమేష్‌ను గెలిపిస్తే అనకాపల్లి జిల్లా అభివృద్ధి చేస్తాడని సంపూర్ణ నమ్మకం తనకు ఉందని అన్నారు. రమేష్ కార్యదక్షత కలిగిన నాయకుడు అని, ఆయన గెలుపు అనకాపల్లి కే కాదు రాష్ట్రానికి కూడా మలుపు అని అన్నారు. ఆయన సారద్యంలో జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో గెలుపు సాధించడం ఖాయమని అన్నారు. అలాగేఅరకు ఎంపీ గీత గెలుపు గిరిజన ప్రాంతానికి మలుపు అన్నారు. అలాగే ఎంవీవీఎస్ మూర్తి తనయుడు భరత్ గెలుపు విశాఖకు కీలకమన్నారు. గీతం కళాశాల విషయంలో సైకో ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకుని నిలబడిన యువ నాయకుడు భరత్ అన్నారు. అలాగే భీమిలీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అనుభవం ఉన్న నాయకుడని, భీమిలీ అభివృద్ధి గంటా తోనే సాధ్యమని అన్నారు. పెందుర్తి జనసేన అభ్యర్తి పంచకర్త రమేష్ బాబు, యలమంచిలి జనసేన అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ సమర్థులైన నాయకులని అన్నారు. నర్సీపట్నం టీడీపీ అభ్యర్తి అయ్యన్నతో తనకు 42 సంలు అనుబంధం ఉందని, కష్టకాలంలో తమకు పెద్ద దిక్కుగా నిలిచారని అన్నారు. అలాగే పార్టీ ఆడపడుచు పాయకరావుపేట అభ్యర్థిని అనిత కూడా ఈ ఐదేళ్ల కాలంలో మంచి సేవలు అందించారని అన్నారు.

### జగన్ ప్రభుత్వం గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు

సీఎం రమేష్ మాట్లాడుతూ మనం జగన్ ప్రభుత్వం గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం లేదని, ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో గురించి మాట్లాడుకోవాలని అన్నారు. రెండు వందలు ఉన్న పెన్షన్‌ను రెండు వేలు చేసిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. నాగబాబు మాట్లాడుతూ భారతదేశం వికశిం అరకు ఎంపీ గీత గెలుపుతో గిరిజన సంక్షేమం జరుగుతుందని తనతో పాటు ప్రధాని మోడీ కూడా నమ్ముతున్నారని అన్నారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ సభా ప్రాంగణం కన్నుల పండువగా ఉందని రాష్ట్రానికి కాపాడుకోవాల్సిన రోజు వచ్చిందని ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఈ సైకో పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని, సైకోను రాష్ట్రం నుంచి తరమి కొట్టాలన్నారు. సీఎం రమేష్ అనుభవం ఉన్న వ్యక్తి అని, మోడి, అమిత్‌షా వంటి కేంద్ర మంత్రులను కలిసి పని చేయించే సత్తా ఉన్నా నాయకుడు అని అన్నారు. మనందరం కలిసి ఆయనను మెజార్టీతో గెలిపించుకోవాలని, ఆయన గెలిచిన తర్వాత అనకాపల్లిలో మూడు, నాలుగు ఇండస్ట్రీయల్స్ పెట్టించారని, యువతకు ఉపాధి కల్పించాలని ఆయనను కోరామన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# బార్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలో గల బార్ కౌన్సిల్ ఆఫీసులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా కె కె రాజు, రాష్ట్ర మంత్రి బొత్స సత్యానారాయణ బొత్స ఝూన్సీ, విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ది సత్యానారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి న్యాయవాదులకు అనేక సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టడమే కాకుండా వారి విద్యకుక కూడీ తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు ఇవన్నీ దృష్టిలో పెట్టుకోని వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఓలా గురువులు అసోసియేష్ అధ్యక్షులు బేవర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి..

## ఆనంద్ సతీమణి మాలతి



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

నియోజకవర్గంలో అభివృద్ధికి ఓటేయ్యాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ది ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి విజ్ఞప్తి చేశారు. 52వ వార్డు పరిధిలో జవీఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీధర్, ఆద్వర్యంలో వుడా కాలనీలో ప్రాంతలో ఆడారి సతీమణి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెల్లి కరపత్రాలను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూనియోజవర్గంలో గత 19నెల లుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సేవాకార్యక్రమాల్లో ముందున్నఆడారి నియోజకవర్గంలో అనేకమందికి ఇతోధిక సేవలందించారని వివరించారు. ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కు మార్‌కి ఎంపీ అభ్యర్దిగా ఝూన్సీలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# వైసీపీ పార్టీలో చేరిన 47వ బాపూజీ నగర్ యువత

## ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ది కె కె రాజు



విశాఖపట్నం మే 6, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ది కె కె రాజు మద్దతు తెలియజేస్తూ 47వ వారు బాపూజీ నగర్ కు చెందిన వైసీపీ నాయకులు అమర్నాధ్ అధ్వర్యంలో మోగ బాయ్స్ యూత్ అససియేషన్ సభ్యులు వైసీపీలో చేరారు.వీరికీ కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా కె కె రాజు మాట్లాడుతూ ఈఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైసీపీ విజయానికి కృషి చేయాలని అన్నారు. నేను నాయకుడిలా కాకుండా ఒక అన్నలా మీ అందరికీ నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూట ఈమేయర్ కటుమూరి సతీష్, సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ నాయకుడు జీవీఎ రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

# 38వ వార్డులో వైసీపీకి భారీ షాక్

## జనసేనలోకి కొనసాగుతున్న వలసల పరంపర - వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గంలో కూటమి ఉమ్మడి అభ్యర్ది వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా 38వ వార్డుకు చెందిన వైసీపీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ముఖ్యమైన మహిళలు జనసేన తీర్ధం పుచ్చుకున్నారు ఈసందర్బంగా వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన మహి ళలు మాట్లాడుతూ గెలుపు గుర్రం వైపే మా ఓటు అంటూ జనసేన నానాదలు చేశారు. పార్టీలో చేరిన మైలపల్లి శారదసరస్వతి, సంధ్య, సతకచ భాగ్యలక్ష్మీ, కోమరలక్షీ తదితరులు తో పాటు పలువురు మహిళలు మైలల్లి సతీష్ కొమ్ము జి దేవి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మహిళలకు సముచిత స్దానం ఉంటుందని ఈసందర్భంగా వంశీకృష్ణ హామీ ఇచ్చారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సమిష్టి కృషిచేయాలి

## ఉత్తర పెందుర్తి నియోజవర్గాల శిక్షణ కార్యమ్రంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓలు, ఏపీఓలు అప్రమత్తంగా ఉంటూ ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సమిష్ట కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర డా.ఎ. మల్లికార్జున పిలుపునిచ్చారు. ఉత్తర,పెందుర్తి నియోజవర్గాల పరిధిలో విధుల్లో భాగస్వామ్యమయ్యే పీఓల,ఏపీఓలకు ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రెండో విడత శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కలెక్టర్ దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కు సంబంధించిన ప్రక్రియపై అధికారులకు పూర్తిస్థా యి అవగాహన ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే తొలివిడత శిక్షణను ఇవ్వడం జరిగిదని ఈ రెండవ విడత శిక్షణలో ఇంకా ఏమైనా సందేహాలుంటే వాటిని శిక్షణ శిబిరాల్లోనే నివృత్తి చేసుకో వాలని అన్నారు. పోలింగ్ రోజున అప్రమత్తంగా ఉంటూ ఓపికతో పనిచేయాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని ఓటర్లకు అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో సహకారం అందిచాలని చెప్పారు. పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్,ఎన్ఐసి డిఐవో చంద్రశేఖర్, అసిస్టెంట్ డిఐవో పాషా, ఉత్తర పెందుర్తి నియోజవర్గాల ఆర్వోలు, ఇతరఅధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి చంద్రబాబు అవసరం ఉంది

## టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు గండి బాబ్జి

విశాఖపట్నం,మే 6 ప్రభాతవార్త




జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం ఎడారే అని జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. సోమవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలోజరిగిన విలేకరుల సమావేశంలో బాబ్జి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లాండ్ టైటలింగ్ యాక్టు ను అడ్డగోలు గా అమలు చేసేందుకు జగన్‌ప్రభుత్వం కుట్రలు పన్నింది. ఒక్క సారి అవకాశం అడిగితే అవకాశం ఇస్తే రాష్ట్రన్ని సర్వనాశనం చేశాడు అని దుయ్యబట్టారు. నీతి అయోగ్ సూచనలను పక్కన పెట్టి స్వలబ్ది కై ఈ యాక్టును అమలు చేసేందుకు పూనుకుంది టి.ఆర్.ఓల ద్వారా భూ లబ్ది ని పొంది తద్వారా సామాను ్యలకు హక్కు లేకుండా చేసే చర్యలు చేపట్టింది. ఈ వైసీపీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. ఈ యాక్టు వల్ల తాను నష్ట పోయానంటూ మాజీ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ చెప్పడమే ఇందుకు నిదర్శనం అని చెప్పారు. ఒక మాజీ ఐఏఎస్ అధికారి పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల గత ఏంటి అని ప్రశ్నించారు ఆస్తి హక్క దారుల చేతి లో ఒక జెరాక్స్ కాఫీ పెట్టి వారి సర్వహక్కులూ దోచేసి ప్రయత్నమే ఇది అని అన్నారు. విజ్ఞులైన ప్రజల ఆలోచించి అధికార పార్టీ ఆగడాలను కట్టడి చేసేలా ఓటు తో బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు అని అన్నారు. తిరిగి చంద్రబాబు ను ముఖ్యమంత్రి ని చేసి తద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను కాపాడాలని ప్రజలను కోరుతున్నామని తెలిపారు. సమావేశంలో దక్షిణనియోజవర్గం ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్‌జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమర శెట్టి శ్రీనివాస రావు కార్పొరేటర్ ఊరుకూటి నాయారయణ జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్రావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తా...

## ఎమ్మెల్యే అభ్యర్ది ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనని గెలిపస్తే అందరి సమస్యలు పరిష్కారిస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ది ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపంలో నార్త్ ఇండియన్‌స పెట్రోల్ బంకుల్లో పనిచేసే కార్మికుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల నార్త్ ఇండియన్ సమస్యలు అన్ని పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు గత పది సంవత్సరాలుగా నియోజకవ ర్గంలో అబివృద్దిలో వెనుకబడి ఉందని కేవలం 18నెలల్లోనే 2655కోటల రూపాయలతో రోడ్లు కాలువలు, తాగునీటి సదుపాయాంతో పాటుకొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న వారి కోసం రక్షణ గోడ నిర్మాణం కార్యక్రమం కూడా చేశామని తెలిపారు. కేవలం నామిటెడ్ పదవితోనే ఇంత అభివృద్ది చేసిన తనను గెలిపిస్తే మరింత అభివృద్ది చేస్తానని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే అందరదికీ ఇతోధికంగా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. నార్త్ ఇండియన్ సంబంధించి అన్ని సమస్యలు పరిష్కారిస్తానని పశ్చిమలో ఎమ్మెల్యే అభ్యర్దిగా పోటీ చేస్తున్న తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి అనేక అభివృద్ది కార్యక్రమాలు చేశారని పేర్కొన్నారు. అభివృద్దిని చూసి తనను గెలిపించాలని కోరారు. ఎమె ్మల్యేగా గెలిపిస్తే నిత్యం ప్రజలు ప్రజలతోనే ఉంటానని హామీ ఇచ్చారు.

# జై శ్రీభరత్ జై విష్ణుకుమార్ రాజు

## రెండు ఓట్లూ కూటమి కే వేద్దాం - సంక్షేమం అభివృద్ధి అందుకుందాం - పార్లమెంట్‌లో గళమెత్తి ఉక్కు పోలవరం ప్రాజెక్టులు సాధిద్దాం - వైద్యం ఉద్యోగం ఉపాధిలోను సాధించకుందాం - ఏడాదికి లక్ష ఉద్యోగులకు పొందుదుదాం - సూపర్ 6పధకాలతో ఇంటిల్లిపాదీ సంతోషంగా ఉందాం - హీరో బాలకృష్ణ కుమార్తె ఎంపీ అభ్యర్ది ఎం శ్రీభరత్ సతీమణి తేజస్విని



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

కూటమి అభ్యర్ధులు ఇద్దరికీ రెండు ఓట్లు వేసి చంద్రబాబుని సీఎంగా గెలిపించుకుందామని హీరో బాలకృష్ణ కుమార్తె ఎంపీ అభ్యర్ది ఎం శ్రీభరత్ సతీమణి తేజస్విని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్ది ఎం.శ్రీభరత్ ను ఎమ్మెల్యే అభ్యర్ది విష్ణుకుమార్ రాజులను అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని ఆమె పిలుపు నిచ్చారు. అక్కయ్యపాలెం 44వ వార్డు అబిద్ నగర్ శ్రీనివాస్‌నగర్ 85ఫీట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించిన తేజస్విని ఇక్కడి సుమారు 30వలే మంది ఓటర్లు ను స్వయంగా కలుసుకుని ముమ్మర ప్రచారం చేశారు. ఇక్కడి బిసి సెల్ నాయకులు కోయిలాడ వెంకటేశ్వరరావు వార్డు అధ్యక్షుడు గౌరి శంకర నాయుడు ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ జనసేన నేత పసుపులేటి ఉషా కిరణ్ జనసేన నేత పసుపులేటి ఉషాకిరణ్ మురళీ తదితరులు పాల్గొన్న కార్యక్రమం సుదీర్ఘంగా సాగింది. ఈసందర్భంగా తేజస్విని మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ది లను చంద్రబాబు నాయుడు సీఎంఅయితే ఖచ్చితంగా లభిస్తాయన్నారు బిజెపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రజా సేవలో ముందుంటారని చెప్పారు. ఎం శ్రీభరత్ ను ఎంపీగా గెలిపించుకుంటే పార్లమెంట్‌లో గళమెత్తి విశాఖ ఉక్కు పరిరక్షణ కోసంపోరాడుతారని అన్నారు. ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టులు వంటివి తిరిగి మొదలయ్యి పూర్తి అయ్యి అందుబాటులోకి వచ్చే మంచి రోజులను భరత్ ద్వారా సాధిద్దాం అన్నారు. అయిదేళ్ళగా ఇక్కడి కష్టాలు పరిస్థితిలను స్టడీ చేసి ప్రత్యేక మేనిపెస్టో రూపొందించుకున్న శ్రీభరత్ ప్రతి ఏటా నిరుద్యోగులకు లక్ష ఉద్యోగులకు లక్ష ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నారని చెప్పారు. వైద్యం ఉద్యోగం ఉపాదిలను భరత్‌ను గెలిపిం చుకోవడం ద్వారా సాదించకుందాం అని తేజస్విని చెప్పారు. చంద్రబాబు నాయుడు చెప్పిన సూపర్ 6పధకాలతో ఇంటిల్లిపాదీ సంతోషంగా ఉందాం అని తేజస్విని వివరించారు. పెద్ద ఎత్తున సాగిన ప్రచార యాత్రలో మహిళలు తేజస్విని హరతులు పట్టి స్వాగతించారు. పూల వర్షం కురిపించి శ్రీభరత్ జిందాబాద్ విష్ణుకుమార్ రాజు సికింద్రాబాద్ అంటూ నినాదించారు.





# వైసీపీలోకి టీడీపీ, జనసేన నేతలు

## రానున్న ఎన్నికల్లో వైసీపీదే విజయం - పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజు సమక్షంలో



విశాఖపట్నం,మే 6 ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 85 వవార్డు మంత్రిపాలెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు వైఎస్ఆర్‌సీపీ తీర్ధం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు పచ్చిగోరు వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 35 మంది జనసేన కార్యకర్తలకు పెందుర్తి ఆహ్వానించారు. కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభజనం ఖాయం అని సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రభజనం ఖాయమని పెందుర్తి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజు అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

# నేటి నుంచి జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

## నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు.. 51 బృందాలు నియామకం - జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం, మే 9 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్ల దాటిన వయోవృద్ధులకు 40 శాతం అంగవైకల్యం పైబడిన వారికి ఈ నెల 7,8వ తేదీల్లో హోం ఓటింగ్ నిర్వహిస్తామని ,ఈ మేరకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. జిల్లాలో 1,404 మంది హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 51 బృందాలను నియమించామని చెప్పారు. ఏడుగురు సభ్యులతో కూడిన అధికార బృందం ఈ ప్రక్రియను నిర్వహిస్తుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పివో, ఇద్దరు, సహాయకులు, వీడియోగ్రాఫర్, ఎస్కార్ట్స,పోలింగ్ ఏజెంట్లు సమక్షంలో రహస్య పద్దతిలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని వివరించారు. అభ్యర్థులు అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫాం-12డి ద్వారా ఇప్పటికే బిఎల్వోలకు దరఖాస్తు ఉందజేసిన ఓటర్లను ఇంటివద్ద ఏడుగురు అధికారులతో కూడిన బృందం వెళ్లి ఓటింగ ప్రక్రియను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఒక వేళ 7,8 తేదీల్లో ఎవరైనా మిగిలిపోతే మే 9వ తేదీన మరోకసారి అవకాశం కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అప్పటికి ఓటు హక్కును వినియోగించుకోక పోతే తన హక్కును కోల్పోయినట్లునని స్పష్టం చేశారు.

# మండలంలో హోంఓటింగ్ పూర్తి..!

## వినియోగించుకున్న తొమ్మిదిమంది-ఎంపిడిఒ లాలంసీతయ్య

కొయ్యూరు, మే6, ప్రభాతవార్త

మండలంలో హోంఓటింగ్‌కై ధరఖాస్తు చేసుకున్న తొమ్మిదిమందిచే హోంఓటింగ్ పూర్తిచేయించినట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య సోమవారం ఒకప్రకటనలో తెలిపారు.ఈ తొమ్మిదిమందిలో ఏడుగురు పిడబ్ల్యుడికాగా ఇద్దరు 85సంవత్సరాల వయసుదాటిన వృద్ధులని ఆయన వివరించారు. ఇందులో మండలంలోని అతిమారుమూల మఠంభీమవరం పంచాయితీ మఠంభీమవరం గ్రామంలో సోమవారం ఒ వృద్ధునితో ఓటేయించి, మండలంలో హోంఓటింగ్‌ను సిబ్బంది పూర్తిచేసారు.

# వైసీపీ తోనే సామాజిక అభివృద్ధి..

## అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టిన ఘనత అధికార పార్టీదే - గవర కార్పొరేషన్‌తో ఎంతో మేలు - రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంతోనే సామాజిక అభివృద్ది అని రాజ్యసభ సభ్యులు సుబ్బారెడ్డి అన్నారు. గవర కమ్యూనిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీలో గవర కులానికి వారిక కార్పొరేషన్‌లు పెట్టి ఆయా కులాల సామాజిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందన్నారు. విద్యార్ధులకు అమ్మఒడి, విద్యాదీవెన, జగనన్న విద్యాదీవెన్ పధకం వంటి అనేక కార్యక్రమలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో పాఠశాలలన్ని కార్పొరేట్ తరహాలో అభివృద్ది చెందాయని అన్నాఉ జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు పెద్ద ఎత్తున సంక్షేమ కారయక్రమాలు నిర్వహించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్ది ఆడారి ఆనంద్‌కుమార్, విశాఖ ఎంపీ అభ్యర్ది బొత్స ఝూన్సీలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత నియోజకవర్గంలో అనేక అభివృద్ది కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గత రెండున్నరేళ్లగా అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తిచేసి అర్హులైన వారికి అందజేశామని తెలిపారు. అలాగే గోడ్లు డ్రైనేజీ సమస్యలు పరిష్కారంతో పాటు పెన్షన్లు విద్యవైద్యానికి సంబంధించి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గం ప్రజల సేవలో తరిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్దిని చూసి ఓటు వేయ్యాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు ఏ ఆర్ రెహ్మాన్ గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారానికి ఐదు రోజులే....

## దూకుడు పెంచిన అభ్యర్ధులు - పార్టీశ్రేణులు, నేతలకు దిశానిర్దేశం - రంగంలోకి స్టార్ క్యాంపెయినర్లు ,కుటుంబసభ్యులు



విశాఖపట్నం,మే 6 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ సమీపి స్తున్న నేపధ్యంలో మంగళవారం నుంచి ఐదు రోజులే (మే 11వరకు) ప్రచారానికి గడువు మాత్రమే ఉంది. ఈలోగా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని పోటీలో వున్న అభ్యర్ధులు దూకుడు పెంచారు. పార్టీ గుర్తు లు సీరియల్ నెంబర్‌లు కూడా కేటాయిం చడంతో బ్యాలెట్‌లో తమ సీరియల్ నెంబర్ తోపాటు పార్టీ గుర్తును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లందుకు ప్రచారాన్ని హోరెత్తిస్తూన్నా రు. నియోజవర్గాల్లోని అన్ని ప్రాంతా లను చుట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కేడర్‌ను సమన్వయంగా చేసుకుంటూ చోటామోటా నాయకులకు తమ పార్టీల్లో చేర్చుకునే పనిలో పడ్డారు. అసమ్మతి నాయకులను కలుపుకొని ముందుకు సాగుతున్నారు. నియోజవర్గాలో పెద్ద నేతలను కలుస్తూ ప్రచారాని ఆహ్వానిస్తున్నారు. ప్రచార రధాలకు అనుమతి తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు సోషల్‌మీడియా ద్వారా ప్రచారం కొనసాగిస్తున్నారు.

# 30 వార్డులో వైసీపీ నుంచి భారీగా జనేసేనలో చేరికలు

## జై జనసేన నినాదాలు పలుకుతూ పార్టీలో చేరిన యువత, మహిళలు - 30వ వార్డు జాలారిపేట నుంచి పిల్లా అప్పయ్యమ్మ యువజన సంఘం నుంచి వంద కుటుంబాలు చేరిక - 30 వార్డు కోడిపండాల వీధి మీద రేల్లివీధి నుంచి 50 మంది యువకులు చేరిక - కూటమి విజయం సాధించి రాష్ట పరిపాలనలో మార్పు కావాలని యువత మహిళల ఆకాంక్ష

విశాఖపట్నం,మే 6 ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధి 30వ వార్డు పిల్లా అప్పయ్యమ్మ యువజన సంఘం జాలరి పేట యువకులు మహిళలు దక్షిణ నియోజవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధిగా వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. స్థానిక జనసేన అధ్యక్షురాలు యజ్ఞశ్రీ ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. కార్యక్రమంలో చిరంజీవి ,గోపి,అప్పన్న,రాజు, ప్రసాద్, రాజా, కిషోర్, ప్రమోద్, శేఖర్, తరుణ్,రత్న, లక్ష్మి, పుష్ప, దుర్గా, ఈశ్వరి, రాము, సరోజనీ, ధనలక్ష్మి, ముత్యాల మ్మ,లలిత, స్వాతి తోపాటు 100 కుటుంబాలు పార్టీలో చేరారు. వంశీకృష్ణ విజయం కోసం అహర్నిశలు పనిచేస్తామని ఈసందర్భం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జోగిరాజు పాల్గొన్నారు. జీవీఎంసీ పరిధిలో గల 30వ వార్డు కోడిపండాల వీధి నుంచి మీద రెల్లివీధి నుంచి 50 మంది యువకులు జనసేన పార్టీలోచేరారు. పార్టీలో చేరిన వారికి వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన కండువా వేసి పార్టీలో ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన మోహన్ హిమసాగ్, కార్తిక్,భాస్కర్, అఖిల్,చక్రి , అరవింద్, షణ్ముఖ,శని పార్టీలో చేశారు కార్యక్రమంలో యజ్ఞశ్రీ, జోరిరాజు ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చినగదిలిలో విశేష పూజలు



ఆరిలోవ, మే 6, ప్రభాతవార్త

చినగదిలి సాయిబాబా మార్గలో ఉన్న శ్రీ పోలమాంబ ఆలయం ప్రాంగణంలో సోమవారం ఉదయం అంబికా సమేత మృత్యుంజయ స్వామి ఆలయ వార్షికోత్సవం పురష్కరించుకొని సదాశివునికి శ్రీహరి దంపతులు, భక్తులు రుద్రాభిషేకం జరిపారు. అలాగే వీరబ్రహ్మేంద్రస్వామికి వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని అరటి కట్ల శ్రీను దంపతులు, భక్తులు విశ ్వకర్మ పత్రం జరిపారు. వీర వెంకట సత్యనారాయణ స్వామికి అరసపల్లి ఈశ్వరావు దంపతులు, భక్తులు సత్యనారాయణ వత్రం జరిపారు. ఆలయ పురోహితులు నగేష్‌శర్మ, ప్రభాస్ వేదమంత్రోత్సవాలు మధ్య ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు, కమిటీ సభ్యుల నేతృత్వంలో పూజలో పాల్గొన్న దంపతులుకు, పేదలకు విందు భోజనం సమకూర్చారు.

# జగన్'సంక్షేమం'కావాలా? 'బాబు'సంక్షోభం కావాలా?

## రాజేంద్రపాలెం, కొయ్యూరులలో మండలవైసిపినేతల ప్రచారం

కొయ్యూరు, మే6, ప్రభాతవార్త



సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం కావాలో? చంద్రబాబు నేతృత్వంలోని టిడిపి సంక్షోభప్రభుత్వం కావాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని మండలవైసిపినేతలు కోరారు. సోమవారం మండలంలోని రాజేంద్రపాలెం, కొయ్యూరు పంచాయితీల్లోని రాజేంద్రపాలెం, కొయ్యూరు, సోలాబు, జోగుంపేట, సూరేంద్రపాలెం గ్రామాల్లో మండలవైసిపినేతలు ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటిపూకాలమ్మ, మండలపార్టీఅధ్యక్షుడు జల్లిబాబులు, ఎఎంసి చైర్మన్ జైతిరాజులమ్మ, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, నేతలు గాడిసత్యనారాయణ, సడ్డాసావిత్రి, సోషల్‌మీడియా కోకన్వీనర్ గాడిఅచ్చిరాజు, నర్సిక్రిష్ణ, పాటిశేఖర్, గోకిరిచిన్నారావు, నర్సికిరణ్, కాకరబాలరాజు తదిరులు పర్యటించి వైసిపిపాడేరు అసెంబ్లీఅభ్యర్ధి మత్యరాస విశ్వేశ్వర్రాజును ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ-టిడిపిప్రభుత్వహయాంలో జన్మభూమికమిటీల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టారని గుర్తుచేసారు. టిడిపి ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. అర్హులైన ప్రతీఒక్కరికి, వారి గడపవద్దకే సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైసిపి అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపిమద్ధతుదారులు పాల్గొన్నారు.

## రవికుమార్‌కు గ్రామాల్లో బ్రహ్మరథం... అడుగడుగునా బ్రహ్మరథం

### మండుటెండలను లెక్కచేయని కూన



ఆముదాలవలస, మే 6, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఏ గ్రామంలోకి ఉమ్మడి అభ్యర్థి కూన రవికుమార్ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రవికుమార్ మండుటెండలను లెక్క చేయకుండా ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం బూర్జ మండలం సలిగాం, సుంకరిపేట, కాలపర్తి, గుత్వాల్లి, లాభము, చిన్న లంకం, పెదలంకం, మామిడివలస, బూర్జ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సొంత చెల్లికి, తల్లికి న్యాయం చేయనివాడు రాష్ట్రానికి ఏం చేస్తాడని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా చాలా అభివృద్ధి పనులు చేశానని, మరల ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో వైకాపాలను అంతమొందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ప్రజాపాలన రావాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కలయికతో ఏర్పడే



ప్రభుత్వం రావాలని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఏడాదికి 5 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరవడంతో పాటు చంద్రన్న బీమా కానుక ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రజలకు వివరించారు. ఉమ్మడి కూటమి మేనిఫెస్టో దేశ చరిత్రలో ఊహించని మేనిఫెస్టో అని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సంపద సృష్టించి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తారని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తాయని మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ప్రజలకు వివరించారు. ఒక్క అవకాశం అని ముఖ్యమంత్రి జగన్‌కు ఓటు వేశారని చివరి అవకాశం అని ఇక్కడున్న ఎమ్మెల్యే దమాబుసులు సీతారాంకు ఓటు వేశారని, సీతారాం తన ఆస్తులను పెంచుకున్నాడు తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసేదేమీ లేదని అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి ప్రజలపై పిన్ని భారం మోపారని మండిపడ్డారు. రాష్ట్రంలో భూకబ్జాలు, ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, అక్రమ అరెస్టులు, దాడులు తప్ప రాష్ట్రానికి చేసేందేమీ లేదని అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా సామర్థ్యం ఉన్న నేత చంద్రబాబు ఒక్కరేనని అన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి మరల బాబును రాష్ట్రానికి రావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పి.విశ్వప్రసాద్, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురంలో అశోక్ సతీమణి ప్రచారం



ఇచ్ఛాపురం,మే 6, ప్రభాతవార్త

మండలం ధర్మపురం, బాలకృష్ణాపురం గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలను కూటమి అభ్యర్థి బెందాళం అశోక్ సతీమణి నీలోత్పల కలిసి వైసీపీ ప్రభుత్వం మోసాలపై వివరించారు. అశోక్‌తో పాటు ఎంపీ అభ్యర్థి రామ్మోహన్‌నాయుడులను గెలిపించాలని కోరారు. గెలిపిస్తే రానున్న రోజుల్లో పేదలకు అందించబోయే పథకాలపై స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. మాజీ ఎంపీపీ ఢిల్లీరావు, ఎస్.సహదేవ్, కామేష్, నరేంద్ర, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో వైకాపా నాయకులు భారీ చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అశోక్



కంచిలి, మే 6, ప్రభాతవార్త

కంచిలి మండలం తలతంపర పంచాయతీలో వైఎస్సార్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మర్రిపాటి పూర్ణ ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమాలు జరిగాయి. సోమవారం ఉదయం తలతంపర పంచాయతీలో బాబు సూపర్‌సిక్స్ కార్యక్రమం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ఎమ్మెల్యే అశోక్‌బాబు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బాబు సూపర్‌సిక్స్ పథకాలు ప్రజలకు తెలియజేశారు. ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే అశోక్ బాబుకు గ్రామంలో మహిళలు పసుపు కుంకుమలు దిద్ది హారతులిచ్చి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అశోక్‌బాబు సమక్షంలో పంచాయతీకి చెందిన 55 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరికి తెలుగుదేశం పార్టీ కండువాలు ఎమ్మెల్యే అశోక్ కప్పారు. చేరిన వారిలో దమ్ము దొళాయి, సింహాద్రి



దొళాయి, సుభాష్ దొళాయి, నీలంబర్ దొళాయి, పురేందర్ దొళాయి, దేవప్రసాద్ సాహు, రజిని సాహు, హిరంబో దొళై, మన్మధసాహు, ప్రేమ్‌కుమార్ దొళాయి, హేమంత్‌సాహు, బృందావన్, విజయ్, హరి దొళాయి, శ్రేయోబిలాయ్, కవిత, లక్ష్మీసాహు, లక్ష్మీ దొళాయి, సరస్వతి దొళాయిలు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు పరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు అప్పులపాలయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాల పేరిట కొంత ఇస్తూ మరోపక్క భారీగా పన్నుల రూపంలో వసూలు చేశారని అన్నారు. విద్యుత్ చార్జీలు డీజీల్, పెట్రోల్, నిత్యావసర సరుకులు ధరలు పెంచడం వలన సామాన్యుడు బతకలేక వలసబాట పట్టారని అన్నారు. ఎక్కడ చూసినా ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారికంగా వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్ 4వేలు దివ్యాంగుల పెన్షన్ 6వేలు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతులకు సంవత్సరానికి రూ.25వేలు, ఇంకా కొన్ని పథకాలు ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య, మాదిన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి : మండల పార్టీ టీడీపీ నాయకుడు తమ్మినేని

ఆముదాలవలస, మే 6, ప్రభాతవార్త



టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని టీడీపీ మండల పార్టీ నాయకుడు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని రామచంద్రాపురం, పొన్నంపేట, చవ్వాకులపేట, రావడపేట, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్ర భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యమని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన వెంటనే సూపర్‌సిక్స్ పథకాలను పక్కా ప్రణాళికతో అమలు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ వస్తే నూతన పరిశ్రమలు వస్తాయని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించారు. టీడీపీ అధికారి చేపట్టిన వెంటనే అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తారని ఈ సందర్భంగా అన్నారు. గత టీడీపీ హయాంలో కూన రవికుమార్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మరల రవికుమార్‌ను ఎంపీ అభ్యర్థి కె.రామ్మోహన్‌నాయుడు గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సనపల ఢిల్లేశ్వరరావు, నూకరాజు, సనపల నర్సింగరావు, అన్నెపు భాస్కర రావు, స్థానిక నాయకులు సూర్యారావు, సత్యం, గోవిందరావు, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని గెలిపించాలంటూ వైకాపా నేతలు ముమ్మర ప్రచారం

కొత్తూరు, మే 6, ప్రభాతవార్త



ఈ నెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలిగా రెడ్డి శాంతిని రెండో దఫా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని స్థానిక వైకాపా నేతలు ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు. ఈ మేరకు సిటింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాల మేరకు స్థానిక వైకాపా నేతలు కొత్తూరు మండలం నేరేడి పంచాయతీలో జోగిపాడు, ఉప్పరపేట గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని చేపట్టి ఈ ఐదేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం అభివృద్ధిని ఓటర్లుకు వివరించారు. జగన్ కోసం మేము సిద్ధం అంటూ ప్రభుత్వంలో జరిగిన మంచిని ప్రతి గడపగడపకి వివరిస్తూ ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అలాగే ఎంపీ పేరాడ తిలక్‌ను కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లును కోరారు. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, నేరడి సర్పంచ్ నక్క చిన్నమ్ముడు, సర్పంచ్ ప్రతినిధి నక్క వెంకటరావు, గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ సాధుబాబు, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు గూనభద్ర సర్పంచ్ ప్రతినిధి కల్లేపల్లి వైకుంఠరావు, ఒండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, మండల కార్యదర్శి సంకు వరహాలింగం, తలగాన సింహాచలం, వజ్ర నాగేశ్వరరావు, వజ్ర రమేష్, వజ్ర ప్రసాద్, రేగాన తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు నిర్వాహకులపై మాట్లాడే హక్కు అచ్చెన్నకు లేదు

### మండల పరిషత్ ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు

ఆముదాలవలస, మే 6, ప్రభాతవార్త



మూలపేట పోర్టు నిర్వాహకులపై మాట్లాడే హక్కు టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు లేదని, భావనపాడు పోర్టు నిర్మాణ విషయంలో టీడీపీ ప్రభుత్వం అక్కడ ప్రజలకు న్యాయం చేయలేకనే వారు భూములు ఇవ్వకపోవడంతో పోర్టు నిర్మించలేకపోయారని స్థానిక మండల పరిషత్ ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా అచ్చెన్నాయుడు సంతబొమ్మాళిలో పర్యటిస్తూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూలపేట పోర్టు బాధితులకు న్యాయం చేస్తానని మాట్లాడుతున్నారని నువ్వేంటి వారికి న్యాయం చేస్తావు ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పోర్టు బాధితులకు వారి భూములకు వారు కోరిన డబ్బులు, నౌపడలో అన్ని మౌళిక సదుపాయాలతో ఇళ్లతో పాటు వారు కోరినవి ఇచ్చి వారికి పూర్తిగా న్యాయం చేశారని అందుకే మూలపేటతో పాటు తదితర గ్రామాల ప్రజలు స్వయంగా వారి భూములు పోర్టు నిర్మాణం కోసం ఇచ్చారని అచ్చెన్నాయుడు తెలుసుకోవాలన్నారు. ఈ పోర్టు నిర్మాణంతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని దీనిని అచ్చెన్న సంతోషించకుండా వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నేతింటి సింహాచలం, కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, మోహనరావు పాల్గొన్నారు.

## జోరుగా పుష్పశ్రీ వాణి ప్రచారం...!



కురుపాం, మే 6, ప్రభాతవార్త

కురపాం నియోజవర్గంలో వైసీపీ అభ్యర్థి పాముల పుష్పశ్రీ వాణి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆ యా గ్రామాల్లోని ప్రజలు ఆమెకు సాదరంగా సా ్వగతం చెబుతున్నారు. నీరాజనాలు పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె సోమవారం కురుపాం మండలం మొండెంఖల్ గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి నేరుగా పథకాలు అందించారన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దకు ్కతుందన్నారు. ఈ ఐదేళ్ళలో చేసిన సంక్షేమ పథకాలే తమకు ఎన్నికల్లో అండగా నిలుస్తాయని ఆ ధైర్యంతోనే తాను ప్రతి ఇంటికి వెళ్ళి ఓటు అడుగుతున్నానని చెబుతూ అభివృద్ధి, సంక్షేమం అందించాం కాబట్టే అడిగే హక్కు తనకే ఉందని ఆమె అన్నారు. మీ బిడ్డగా తనకు రెండుసార్లు ఓటేసి గెలిపించారని, మూడోసారి కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, మాజీ ఎంపిపి ఇంద్రకుమారి, పార్టీ మండల కన్వీనర్ గౌరీ శంకరరావు, ఎంపిటిసి మండల జిల్లా కో అప్షన్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబుతోనే అభివృద్ధి సాధ్యం : కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, మే 6, ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని గజపతినగరం శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబునాయుడు మళ్ళీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం పునర్వైభవం సంతరించుకుంటుందన్నారు. సోమవారం ఆయన మండలంలోని ఎం.వెంకటాపురం, సీతారాంపురం, మదుపాడ, మరుపల్లిలోని గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఆ యా సభల్లో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం అతలాకుతలమైందన్నారు. మళ్ళీ రాష్ట్ర అభివృద్ధి గాడిలో పడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఓటుతో తగిన గుణపాఠం చెప్పి సీఎం జగన్‌ను ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీదర్, గంట్యాడ శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి గోపాలరాజు, రామ్‌కుమార్, ప్రదీప్‌కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుని నమ్మొద్దు ! : బొత్స అప్పల నర్సయ్య

గజపతినగరం, మే 6, ప్రభాతవార్త



తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు వట్టి మోసగాడని, ఆయన మాటలు నమ్మొద్దని స్థానిక ఎమ్మెల్యే వైకాపా అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన మండలంలోని మధుపాడ, పురిటిపెంట గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ గ్రామాల్లో ఆయనకు ప్రజలకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ప్రజలకు ఏ విధమైన మేలు చేయలేకపోయారన్నారు. ఇప్పుడు ఏదో చేస్తానంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి చంద్రబాబుకి ఓటుతో తగిన బుద్ది చెప్పాలన్నారు. మళ్ళీ అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, మదుబాల, సర్పంచ్ పైడపునాయుడు, పురిటిపెంట ఉప సర్పంచ్ మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం అవడం తధ్యం..! : అదితి గజపతిరాజు

విజయనగరం, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి



ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ చూస్తుంటే చంద్రబాబు సీఎం అవడం తథ్యమని విజయనగరం శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె సోమవారం 37వ డివిజన్ పరిధిలోని బీసీ కాలనీ, గాంధీ



పార్క్, కోటా, పార్క్ ఏరియా, మజ్జుల వీధి, రామాలయం ఏరియా, శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రచారంలో భాగంగా ఆమె చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ అంశాలను ఓటర్లకు వివరించారు. ఐదేళ్ళ వైసీపీ పాలన పట్ల ప్రజలు విసిగిపోయి ఉన్నారని ఆమె ఈ సందర్భంగా వా ్యఖ్యానించారు. తాను పోటీ చేస్తున్న పార్టీని కాకుండా తనని చూసి ఓటెయ్యాలని స్థానిక ఎమ్మెల్యే ్య అంటున్నారంటే దానికి అర్థం ఏంటని ఆమె ప్రశ్నించారు. వైసీపీ పాలనలో విజయనగరంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. విజయనగరంలో ఏదైనా అభి వృద్ధి జరిగింది అంటే అది కేవలం తెలుగుదేశం హయాంలోనేనని స్పష్టం చేశారు. కానీ ప్రస్తుతం విజయ నగరంలో గంజాయి విచ్చల విడిగా దొరుకుతోందంటే ఏం అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. వీటన్నింటినీ అవలోకించి విజ్ఞులైన ఓటర్లు కూటమి అభ్యర్థినైన తనను, ఎంపీ అభ్యర్థి అయిన కలిశెట్టి అప్పల నాయుడిని గెలిపించాలని కోరారు. కాగా అదితి గజపతి రాజు సోదరి విద్యావతీ దేవి గజపతి రాజు తన అక్కకు మద్దతుగా ప్రచారం చేశారు. సోమవారం ఆమె 43వ డివిజన్ ఉడా కాలనీ ఫేజ్-1, ఫేజ్-2 సాయినగర్, ఆర్టీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి తన అక్క, ఎన్డీయే కూటమి అభ్యర్థి అదితి గజ పతి రాజుని గెలిపించాలని కోరారు. కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటనను విజయవంతం చెయ్యండి ...!

### కూటమి అభ్యర్థిని అదితి పిలుపు



విజయనగరం, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి

ఈనెల 7వ తేదీ మంగళవారం విజయనగరంలో జరిగే నారా లోకేష్ యువ గళం సభను విజయవంతం చెయ్యాలని విజయనగరం శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు పిలుపునిచ్చారు. 7వ తేదీ సాయంత్రం జిల్లా కేంద్రంలోని అయోధ్యా మైదానంలో జరిగే యువగళం సభకు యువతీ యువకులు హాజరై తమ సమస్యలను లోకేష్‌కు వివరించాలని కోరారు. కాగా లోకేష్ యువగళం జరిగే అయోధ్యా మైదానం ప్రాంగణాన్ని ఆమె కిమిడి నాగార్జున తదితరులతో కలిసి పరిశీలించారు. కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను పరిశీలించిన కలిశెట్టి

విజయనగరం, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూ కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలిశెట్టి అప్పల నాయుడు సోమవారం పరిశీలించారు. ఎన్నికలు జరుగుతున్న తీరును ఆయన అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

## వైసీపీ పార్టీ గెలుపుకు అహర్నిశలు కష్టపడతాం...





టెక్కలి, మే 6, ప్రభాతవార్త

నందిగాం వైఎస్ఆర్ సిపి పార్టీ కార్యాలయం ఆవరణంలో నందిగాం మండలంలోని వాలంటీర్లు అందరూ కూడా టెక్కలి నియోజకవర్గం పరిశీలకలు కాయల వెంకటరెడ్డి, శ్రీకాకుళం నియోజకవర్గం ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో వైసీపీ కండువాలు కప్పుకొని వైసీపీ పార్టీ గెలుపుకు అహర్నిశలు కష్టపడతాము అని పేర్కొన్నారు.

## జన్మభూమి కమిటీలు కావాలా.. సంక్షేమ పాలన కావాలా... మీరే తేల్చుకోండి

### టెక్కలి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి, మే 6, ప్రభాతవార్త



జన్మభూమి కమిటీలు చేసే అరాచకాలు కావాలా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చే సంక్షేమ పథకాలు కావాలో మీరే తేల్చుకోవాలని టెక్కలి నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఆయన సోమవారం మండలంలో గల లఖందిడ్డి, గంగరాం, యలమంచిలి, జర్జంగి, శ్రీజగన్నాధపురం, సరియాబొడ్డపాడు, నారాయణవలస, సౌడాం, విశ్వనాధపురం పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మా విజయానికి శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు. ప్రజలు మాకు ఒకసారి అవకాశం ఇస్తే కింజరాపు పాలనకు మా పాలనకు తేడా ఏమిటో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ప్రజలు టీడీపీకి ఓటు వేసి మీ గ్రామాల్లో ఉన్న జన్మభూమి కమిటీ నాయకులు దగ్గర బానిసలు కావద్దన్నారు. తిలక్ నాపై జగనన్న పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జగనన్నకు మంచి పేరు తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, వైస్ ఎంపీపీలు దుక్క రోజా రామకృష్ణ, బోయిన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, బొడ్డు అప్పన్న, గడ్డవలస నాగభూషణరావు, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతి, కవిటి రామరాజు, గురువెల్లి కేశవరావు, పూజారి సత్యం, కాళ్ల సంజీవరావు, మెట్ట సింహాచలం, అల్లు కల్యాణి, సింగుపురం వినోద్, నేతింటి అప్పలస్వామి, హనుమంతు గోవింద్, శివారెడ్డి, గొద్దు చిరంజీవి, కాళ్ల గణపతి, సింగూరు నారాయణ, నేతింటి సింహాచలం, బల్లి కామరాజు, మెట్ట శాంతారావు, కెల్లి లచ్చన్న, పేడాడ దామోదర్, ఖల్‌నాయక్, మెట్ట ఢిల్లేశ్వరరావు, హనుమంతు తేజ, స్థానికనాయకులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైకాపాలోకి 30 కుటుంబాలు చేరిక

రామభద్రపురం, మే 6, ప్రభాతవార్త



స్థానిక మండల పరిధిలో బూశాయివలస గ్రామంలో టీడీపీ నుంచి వైకాపాలోకి టిఎన్‌టియుసి మాజీ నాయకుడు ముమ్మల తిరుపతిరావు ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత వార్డు మెంబర్ ఉమ్మిరెడ్డి చినసత్యం, వార్డు మెంబర్ ఉమ్మిరెడ్డి రాములమ్మ, మాజీ వార్డు మెంబర్ పైడిశెట్టి సింహచలం, జమ్ము చిన్నయ్య, మడక సూర్యనారాయణ, చుక్క శ్రీనివాసరావు, వాకపల్లి శేఖర్ తదితర సుమారు 30 కుటుంబాలు చేరాయి. ఈ మేరకు సోమవారం సాయంత్రం భూశాయివలస, ముచ్చర్ల వలస గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆ యా కుటుంబాల వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంబంగి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పార్టీకి దూరంగా ఉంటూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మమ్ముల తిరుపతిరావు వైకాపాలోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. నిజాయితీగా ప్రజల సమస్యల పట్ల పని చేసే తిరుపతిరావు లాంటి నాయకులను ముఖ్యమంత్రి జగన్ మరింత ప్రోత్సహిస్తారన్నారు. ఆయన తన దృష్టికి తీసుకొచ్చిన రెండు గ్రామాల సమస్యలను తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆలోచన చేసి తనను, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్‌ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, సీనియర్ వైకాపా నాయకులు శంబంగి వేణుగోపాల్‌నాయుడు, జల్లా మహిళా విభాగం కార్యదర్శి అప్పికొండ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలోకి 20 కుటుంబాల చేరిక

దత్తిరాజేరు, మే 6, ప్రభాతవార్త



గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని దత్తిరాజేరు మండలంలోని షికారుగంజి గ్రామంలో 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. ఆ యా కుటుంబాల వారు కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో చేరారు. గజపతినగరం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు ఉప సర్పంచ్ మామిడి గౌరి, ముగ్గురు వార్డు మెంబర్లతో పాటు మరో 18 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మామిడి గౌరి మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు కూటమి రూపొందించిన మేనిఫేస్టో రాష్ట్ర ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరిగే విధంగా మేనిఫెస్టో రూపకల్పన చేశారన్నారు.

## థింసా నృత్యం చేసిన డిప్యూటీ సీఎం రాజన్న దొర

సాలూరు, మే 6, ప్రభాతవార్త

సాలూరు మండలం జగ్గుదొరవలస, బూర్జి తదితర గ్రామాలలో డిప్యూటీ సీఎం, సాలూరు వైసీపీ అభ్యర్థి పీడిక రాజన్నదొర సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ శ్రేణులతో ఆ యా గ్రామాలకు చేరుకున్న రాజన్నదొరకు అక్కడి ప్రజలు హారతులు పడుతూ పూలదండలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కొంతసేపు గిరిజన మహిళలతో థింసా నృత్యం చేసి అక్కడి వారిలో జోష్ నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల శ్రేయస్సును కాంక్షించే వైసీపీని మరోసారి గెలిపించాలని కోరారు. అలాగే జగన్ మళ్ళీ సీఎం అయితే మరిన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతాయని భరోసా కల్పించారు. తనను ఎమ్మెల్యేగా, అరుకు ఎంపి అభ్యర్థి తనూజరాణిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. పార్టీ నాయకులు దండి శ్రీను, ఉదయ్, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



7-5pg10.qxd:7-5pg10.qxd 1/1/02 5:47 AM Page 1



# టి-20 వరల్డ్ కప్‌కు ఉగ్ర ముప్పు



## ఉగ్ర సంస్థ ఇస్లామిక్ స్టేట్ నుండి బెదరింపున

## అత్యంత కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామన్న వెస్టిండీస్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న టి20 ప్రపంచ కప్-2024 టోర్నీకి ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉంది. దీనికి సంబంధించి ప్రపంచ కప్ క్రీడలపై దాడులు చేయనున్నట్లు ఉగ్రవాదుల నుండి బెదిరింపులు రావడం ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. టి20 వరల్డ్ కప్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా జరిగే ప్రధాన ఈ వెంట్లను లక్ష్యంగా చేసుకుంటామని ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ బెదిరింపులకు దిగింది. ఐఎస్ఐకు చెందిన మీడియా గ్రూప్ నాషీర్ పాకిస్థాన్ ద్వారా ప్రపంచ కప్‌కు ముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల సమాచారం అందింది. దీంతో క్రికెట్ మ్యాచ్‌లకు భద్రతా పరమైన ముప్పు పొంచి ఉందన్న భయాలను ఉత్తర పాకిస్థాన్ నుండి సమాచారం వచ్చినప్పటి నుండి క్రికెట్ వెస్టిండీస్ భయాందోళనలకు గురి చేసింది. ఈ టి20 ప్రపంచక కప్‌కు వెస్టిండీస్, అమెరికా ఆతిథ్యం ఇస్తున్నాయి. జూన్ 1 నుండి ప్రతిష్టాత్మక టోర్నీ ప్రారంభమై అదే నెల 29వ తేదీతో ముగియనుంది. ఇంకో 25 రోజుల్లో మొదలు కానున్న వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో పాల్గొనేందుకు వివిధ ప్రపంచ దేశాలు ఇప్పటికే తమ తమ జట్లను ప్రకటించాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ టోర్నీకి ఉగ్రవాదుల నుండి ముప్పు ఏర్పడనుంది.

ఉగ్రదాడి బెదిరింపుల ఈ నేపథ్యంలో వెస్టిండీస్ క్రికెట్ బోర్డు అప్రమత్తమైంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు వెస్టిండీస్ క్రికెట్ బోర్డు (డబ్ల్యూసిబి) సిఇఒ జానీ గ్రేవ్ స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ కప్‌కు హాజరయ్యే ప్రతీ ఒక్కరి భద్రతే మా తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఇందు కోసం కట్టుదిట్టమైన ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామని వెల్లడించారు. నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం ప్రో-ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) మీడియా వర్గాలు క్రీడా కార్యక్రమాలపై హింసను ప్రేరేపించే ప్రచారాలను ప్రారంభించాయన్నారు. ఇందులో ఆఫ్ఘనిస్తాన్-పాకిస్థాన్ బ్రాంచ్, ఐఎస్-కె నుండి వీడియో సందేశాలు ఉన్నాయని వివరించారు. దీంతో ఒక సమగ్రమైన, బలమైన భద్రతా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ కప్ ముప్పును ఎదుర్కొనేందుకు కారికామ్ మరియు భద్రతా ఏజెన్సీలు రంగంలోకి దిగాయని పేర్కొన్నారు.

బార్బడోస్ ప్రాంతీయ భద్రతా అధికారులు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న ఈ టి20 వరల్డ్ కప్ ఈవెంట్‌కు వచ్చిన బెదిరింపులను పర్యవేక్షిస్తున్నారని తేల్చిచెప్పారు. కాగా వెస్టిండీస్‌లోని అంటిగ్వా, బార్బుడా, బార్బడోస్, గయానా, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్ అండ్ గ్రెనడైన్స్, ట్రినిడాడ్, టొబాగోలలో ఈ టీ 20 ప్రపంచ కప్ టోర్నీ సంబంధించి మ్యాచ్‌లు జరుగుతాయి. అయితే అమెరికాలోని ఫ్లోరిడా, న్యూయార్క్, టెక్సాస్ లలో జరగనున్న టీ 20 ప్రపంచ కప్ మ్యాచ్ లకు మాత్రం ఎలాంటి ముప్పు వాటిల్లే సూచనలు లేవు.



# ఐపిఎల్ నుండి మయాంక్ ఔట్

**న్యూఢిల్లీ:** అత్యంత వేగవంతమైన బౌలింగ్‌తో సంచలనం సృష్టిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌లోని యువ పేసర్ మయాంక్ యాదవ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుండి అనూహ్యంగా వైదొలిగాడు. పొత్తి కడుపునకు గాయం కావడంతో మయాంక్ ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజనుకు దూరమయ్యాడని లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ ప్రధాన కోచ్ జస్టిస్ లాంగర్ వెల్లడించాడు. ఈ సారి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో 4 మ్యాచ్‌లు ఆడిన మయాంక్ 7 వికెట్లు పడగొట్టాడు. అయితే రెండు మ్యాచ్‌ల్లో మాత్రం అతడు తన కోటా ఓవర్లను పూర్తి చేయలేకపోయాడు. గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఒక ఓవర్ వేశాక పక్కన ఉన్న ఎముకల గాయంతో తప్పుకున్నాడు. నాలుగు వారాల పునరావాసం తర్వాత మళ్లీ జట్టులోకి వచ్చాడు. అయితే ముంబై ఇండియన్స్‌తో ఇటీవల జరిగిన మ్యాచ్‌లో మయాంక్ మళ్లీ గాయపడ్డాడు. మరోపక్క అత్యంత స్పీడ్ బౌలర్‌గా సంచలనాలు నమోదు చేస్తున్న మయాంక్‌పై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) దృష్టిసారించింది. 21 ఏళ్ల ఈ బౌలర్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇప్పటికే తన పేసర్ల కాంట్రాక్టు జాబితాలో చేర్చింది. అయితే తరచూ గాయాల బారిన పడుతున్న అతడిని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో చేర్చించి ప్రత్యేకంగా పునరావాస చర్యలు చేపట్టాలని భావిస్తోంది. గాయాల నుండి కోలుకుని ఫిట్‌నెస్ సాధిస్తే జూన్-జూలై నెలల్లో ఆస్ట్రేలియాలో పర్యటించే ఇండియా ఎ జట్టుకు ఎంపికచేయాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తద్వారా నవంబరు నెలలో ఆసిస్‌లో పర్యటించే భారత్ జట్టులోనూ మయాంక్‌ను చేర్చనుంది.

# ఒక్కో ప్లేయర్‌కు రూ.3 కోట్లు భారీ నజరానా



## బంపర్ ఆఫర్ ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు

**న్యూఢిల్లీ:** తమ దేశ క్రికెట్ ఆటగాళ్లను భారీ ప్రోత్సహకాలను అమలు చేయడం ద్వారా ట్రోఫీలను చేజిక్కించుకోవాని పాకిస్థాన్ భావిస్తోంది. ఇందులో భాగంగా పాక్ క్రికెట్ బోర్డు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ట్రోఫీని సాధిస్తే భారీ నజరానా టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు ట్రోఫీని దక్కించుకుంటే అందులోని ప్లేయర్లు ఒక్కొక్కరికి లక్ష డార్ల భారీ బహుమతిని ఇవ్వనున్నట్లు వెల్లడించింది. దీని ప్రకారం ఒక్కో ఆటగాడికి 3 కోట్ల రూపాయలు అందుకోనున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఈ విషయాన్ని వెల్లడించాడు. క్రికెట్ వేదికపై పాకిస్థాన్ టైటిల్ గెలవడం కంటే తమకు డబ్బు ఎక్కువ కాదని స్పష్టం చేశారు. గడ్డాఫీ స్టేడియం లాహోర్‌లో జాతీయ స్క్వాడ్‌తో తాజాగా జరిగిన సమావేశంలో చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఈ రివార్డులపై ప్రకటన చేశారు. మైదానంలో తమ పోరాట పటిమను ప్రదర్శించాలని ఆటగాళ్లను కోరారు. టి-20 ప్రపంచ కప్ టోర్నీలో ఆటగాళ్లు ఒత్తిడికి లోనుకాకుండా దృఢ సంకల్పంతో పాకిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని నఖ్వీ ధీమా వ్యక్తం చేశాడు. కొంత మంది ఆటగాళ్లు అద్భుతమైన విజయాలను అభినందిస్తూ టి-20 మ్యాచ్‌లలో 3000 పరుగులను రేర్‌ఫీట్ సాధించినందుకు మొహమ్మద్ రిజ్వాన్‌కు, అదే విధంగా టి-20 ఫార్మాట్‌లో 100 వికెట్లు సాధించినందుకు ఫాస్ట్ బౌలర్ నసీమ్ షాకు మొహ్సిన్ నఖ్వీ ప్రత్యేక గ్రీన్ షర్టులను బహుకరించారు. కాగా పాకిస్థాన్ ఇటీవల్ న్యూజిలాండ్‌తో సిరీస్‌ను 2-2తో ముగించుకున్న సంగతితెలిసిందే. త్వరలో ఇంగ్లాండ్‌సిరీస్‌కు సిద్ధమవుతోంది. అలాగే జూన్ 1 నుండి వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న టి-20 వరల్డ్ కప్-2024 టోర్నీకి ఇప్పటికే అన్ని జట్లు దాదాపు తమ వరల్డ్ కప్ జట్లను కూడా ప్రకటించాయి. అయితే పాకిస్థాన్, శ్రీలంక క్రికెట్ బోర్డులు ఇంకా తమ తమ జట్లను ప్రకటించాల్సి ఉంది.

# భారత్ రెజ్లర్ పునియాపై సస్పెన్షన్ వేటు



**న్యూఢిల్లీ:** ప్రముఖ రెజ్లర్ బజరంగ్ పునియాకు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) షాకిచ్చింది. డోపింగ్ పరీక్షకు శాంపిల్ ఇవ్వని కారణంగా అతడిపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్‌కు ముందు మార్చి 10వ తేదీన నేషనల్ యాంటీ డోపింగ్‌ఏజెన్సీ పునియా మూత్ర నమూనాలను సేకరించాలని కోరింది. కానీ అందుకు పునియా నిరాకరించడంతో అతడిపై క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. తదుపరి నిర్ణయం వెలువడే వరకూ అతడు ఏ ఈవెంట్లలో పాల్గొన కుండా సస్పెండ్ చేస్తున్నట్లు యాంటీ డోపింగ్ ఏజెన్సీ స్పష్టం చేసింది. ఇదే సమయంలో దీనిపై ఈ నెల 7వ తేదీ వరకూ స్పందించాలని బజరంగ్ పునియాకు అల్టిమేటం జారీ చేసింది. కాగా దీనిపై పునియా ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ తాను డోపింగ్‌టెస్టుకు శాంపిల్‌ఇచ్చేందుకు ఎప్పుడూ నిరాకరించలేదన్నాడు. అయితే యాంటీ డోపింగ్ పరీక్షకు వాడుతున్న కిట్లు గడువు ముగిశాయని తెలిపాడు. ముందు వాటిపై ఏచర్యలు తీసుకున్నారో చెప్పాలని తాను యాంటీ డోపింగ్ ఏజెన్సీ అధికారులను కోరాని తెలిపారు. ఆ తర్వాత తనను పరీక్షించమని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. దీనిపై తమ న్యాయవాది త్వరలోనే సమాధానమిస్తారని పునియా వివరణ ఇచ్చారు. కాగా నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ విధించిన సస్పెషన్ నేపథ్యంలో ఒలింపిక్స్‌కు బరిలో దిగుతారా లేదా అనేది సందిగ్ధంగా మిగిలింది.

# ఇండీజీన్ ఐపిఒ షురూ..

**ముంబై, మే 6:** ఆరోగ్య సంరక్షణ రంగంలోని సంస్థల కు సాంకేతిక సేవలు అందిం చే ఇండీజీన్ లిమిటెడ్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. రూ.1,842 కోట్లు సమీకరించేందుకు సిద్ధమైంది. మే 8న పబ్లిక్ ఇష్యూ ముగియనుంది. ధరల శ్రేణి రూ.430-452గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు రూ.14,916తో కనీసం 33 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో రూ.760 కోట్ల విలువ చేసే కొత్త షేర్లను జారీ చేస్తున్నారు. మరో రూ.1,082 కోట్లషేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద విక్రయిస్తున్నారు. పబ్లిక్ ఇష్యూలో 50శాతం షేర్లను అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేశారు. ఈ కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.549 కోట్లు సమీకరించింది. రూ.452 ధర వద్ద 1.21 కోట్ల షేర్లను విక్రయించింది. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుతను రుణ చెల్లింపులు, మూలధన అవసరాలు, గత కొనుగోళ్ల బకాయిలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇండీజీన్‌ను 1998లో స్థాపించారు. ఈ కంపెనీ బయోఫార్మా, బయోటెక్, వైద్య పరికరాల తయారీ రంగంలోని క్లినికల్ ట్రయల్స్, నియంత్రణాపరమైన అంశాలు, ఫిర్యాదులు, అమ్మకాల వంటి విభాగాల్లో కంపెనీలకు తోడ్పాటునందిస్తుంది. 2023 మార్చిలో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.2,203 కోట్లుగా ఉంది. ఆదాయం రూ.2,364 కోట్లు, పన్నేతర లాభం రూ.266 కోట్లుగా నమోదైంది.



# లాభాల్లో సెన్సెక్స్, నష్టాల్లో నిఫ్టీ

**ముంబై, మే 6:** ఉదయం భారీ లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు ఇంట్రాడేలో ఒడుదుడుకుల తర్వాత ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 17పాయింట్ల స్వల్ప లాభంతో 73,878.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 33.15 పాయింట్లు నష్టపోయి 22,442.70 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 28 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 273 పాయింట్లను కోల్పోయాయి. ముగింపు సమయంలో నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ 2.76శాతం పెరిగింది. ఇదే క్రమంలో నిఫ్టీ పిఎస్‌యుబ్యాంకు ఇండెక్స్ 3.66 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 2.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ సూచి 1.75శాతం నష్టపోయాయి. ఎన్‌ఎస్ఇలో బ్రిటానియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ టిఐఎమ్, సన్‌ఫార్మా, అపోలో హాస్పిటల్స్, అపోలో హాస్పిటల్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐబ్యాంకు, టాటా స్టీల్,జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా కన్స్యూమర్, ఎయిర్ టెల్, విప్రో, హెచ్‌డిఎఫ్‌షి బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకు కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో టైటాన్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోల్ ఇండియా, బిపిసిఎల్, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్, ఎన్‌టి పిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఒఎన్‌జిసి, హిండాల్కో, గ్రాసిమ్ ఇండియా, హీరో మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌టి, రిలయన్స్, బజాజ్ ఫిన్ సర్వ్, పవర్ గ్రిడ్, బజాజ్ ఆటో, డాక్టర్ రెడ్డీస్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# 55% పెరిగిన ఇండియన్ బ్యాంకు నికరలాభం




**ముంబయి, మే 6:** ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంకు మార్చి నెలతో ముగిసిన త్రైమాసికంలో లాభాలు 55శాతం పెరిగినట్లు ప్రకటించింది. నాలుగో త్రైమాసికంలో 2247 కోట్ల రూపాయలు నికరలాభం ఆర్జించింది. బ్యాంకు అంతకుముందు ఏడాది ఇదే కాలానికిగాను 1447 కోట్లు మాత్రమే నికరలాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం బ్యాంకుపరంగా చూస్తే 16,887 కోట్ల వరకూ ఉంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 14,238 కోట్లు మాత్రమే రాబడులు సాధించింది. ఇక నికరవడ్డీ ఆదాయం తొమ్మిది శాతం పెరిగి 6015 కోట్లకు చేరింది. అంతకు ముందు ఏడాది 5508 కోట్లతో పోలిస్తే 9శాతం పెరిగిందని బ్యాంకు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను బ్యాంకు నికరలాభం 53శాతం పెరిగి 8063 కోట్లుగా ఉంది. గత ఏడాది లాభాలు 5282 కోట్లు మాత్రమే ఉంటే ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. మొత్తం రాబడులు కూడా 63,482 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది 52,085 కోట్లు మాత్రమే ఆర్జించిందని తేలింది. బ్యాంకు నికర లాభాలు గణనీయంగా పెరగడంతో ఇండియన్ బ్యాంకు షేర్లు కూడా ట్రేడింగ్‌లో దూకుడు చూపించాయి. బిఎస్ఇలో ట్రేడింగ్ ముగిసే నాటికి 1.44శాతం పెరిగి 535.75 రూపాయలుగా కొనసాగాయి.

# నియామకాలు తగ్గించిన కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ

**ముంబై, మే 6:** భారత ఐటి సేవల రంగంపై చాలా మంది యువత ప్రస్తుతం కోటిఆశలతో ఎదురుచూస్తున్నారు. కొత్త ఉద్యోగ నియమాకాలు మళ్లీ ప్రారంభం కావాలని భావిస్తున్నారు. అయితే తాజాగా డేటా మాత్రం షాకింగ్ వివరాలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఐటి సేవల రంగంలోని ప్రధాన కంపెనీలైన కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ ఉద్యోగుల నియామకాలను భారీగా తగ్గించేశాయి. రెగ్యులేటరీ ఫైలింగ్స్ డేటా ప్రకారం సదరు కంపెనీలు నియమించబడిన మొత్తం ఉద్యోగుల సంఖ్య 2022 తో పోలిస్తే 2023లో ప్రపంచవ్యాప్తంగా 1,51,607 తగ్గింది. రెండు కంపెనీల ఉద్యోగుల్లో ఎక్కువ మంది భారతదేశంలోనే పనిచేస్తున్నారు. అంటే ఈ వార్త నేరుగా భారతీయ టెక్కీలపై ప్రభావాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. రెండు కంపెనీలు సంయుక్తంగా ఇండియాలో 4 లక్షల మంది టెక్కీలున నియమించుకుంటాయి. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న కాగ్నిజెంట్ 2022లో మొత్తంగా 1,32,000 మంది ఉద్యోగులను నియమించుకుంది. ఇదేక్రమంలో ఫ్రెంచ్ ఐటి కన్సల్టెన్సీ సంస్థ క్యాప్‌జెమినీ మొత్తం 1,40,789 మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంది. ఇదే విధంగా 2023లో కంపెనీల రిక్రూట్‌మెంట్ సరళిని గమనిస్తే కాగ్నిజెంట్ కేవలం 60వేల మందిని నియమించుకోగా, క్యాప్‌జెమినీ 61,182 మంది టెక్కీలను మాత్రమే నియమించుకుంది. రెండు కంపెనీలు సంయుక్తంగా 1,51,607 మందిని అంతకుముందు యేడాది కంటే తక్కువగా నియమించుకు న్నాయి. 2024 మార్చి త్రైమాసికంలో కాగ్నిజెంట్‌లో ఉద్యోగుల సంఖ్య 7,100 తగ్గి 3,44,400కి పడిపోయింది. ఇక ఇదే క్రమంలో భారతీయ ఐటి సేవల కంపెనీలను పరిశీలిస్తే, టాప్ టెక్ కంపెనీలైన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో మార్చితో ముగిసిన కాలానికి 2022 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సుమారు 70వేల మంది టెక్కీలను తక్కువగా నియమించుకున్నాయని వెల్లడైంది. 2023లో కాగ్నిజెంట్ ఉద్యోగులను ఇళ్లకు పంపిచేందుకు పరిహారం రూపంలో 115 మిలియన్ డాలర్లను వెచ్చించింది. అలాగే ఫెసిలిటీలను రద్దు చేసుకున్నందుకు 114 మిలియన్ డాలర్లను వెచ్చించినట్లు వెల్లడించింది. ఇదే క్రమంలో టెక్ కంపెనీలు జనరేటివ్ ఏఐ వినియోగం వల్ల కంపెనీలు ఫ్రెషర్ల లేదా లెవెల్ వన్ ఉద్యోగులను తక్కువగా నియమించుకునేలా చేసింది.




# నిరాశపరచిన ఇ-టూవీలర్స్ విక్రయాలు..

**ముంబై, మే 6:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విక్రయాలు ఏప్రిల్ నెలలో నిరాశపరిచాయి. దేశ వ్యాప్తంగా మార్చి నెలలో 1,37,146 యూనిట్లు రోడెక్కితే, గత నెలలో ఈ సంఖ్య సగానికంటే క్షీణించి 64,013 యూనిట్లకు పరిమితమైంది. సబ్సిడీ మొత్తం తగ్గడం, కొన్ని ప్రముఖ మోడళ్ల ధర పెరగడం ఈ క్షీణతకు కారణం. ఎన్నికల సీజన్ కావడం కూడా ప్రభావం చూపిందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. 2023 ఏప్రిల్‌లో కస్టమర్ల చేతుల్లోకి వెళితే ఈ-టూవీలర్ల సంఖ్య 66,873 యూనిట్లు. 2024 జనవరి, ఫిబ్రవరిలోప్రతినెలా 82 వేల యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. ఫేమ్-2 సబ్సిడీ అందుకోవడానికి మార్చి నెల చివరిది కావడం కూడా 1,37,146 యూనిట్ల గరిష్ట అమ్మకాలకు దోహదం చేసింది. కంపెనీలు మోడల్‌ను బట్టి రూ.4వేలతో మొదలుకుని రూ.16వేల వరకు ధరలను పెంచడం విశేషం. అయితే నూతన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024 ఏప్రిల్ 1 నుంచి జులై 31 వరకు అమల్లో ఉంటుంది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహానానికి గరిష్టంగా రూ.10వేలు, ఈ-రిక్షా, ఈ-కార్ట్‌కు రూ.25వేలు, ఈ-ఆటోకు రూ.50వేలు సబ్సిడీఆఫర్‌చేస్తారు. ఇక ఏప్రిల్ ఈ-టూవీలర్ల విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్, టివిఎస్ మోటార్ కో, బజాజ్‌ఆటో, ఏథర్‌ఎనర్జీ, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ టాప్‌లో నిలిచాయి.



# వాణిజ్యం

## నిమిషాల్లో రూ.800 కోట్లు లాస్!

**ముంబై, మే 6:** భారత్ స్టాక్ మార్కెట్లో అతిపెద్ద పెట్టుబడిదారుల్లో ఝున్‌ఝున్‌వాలా కుటుంబం ప్రముఖమైనది. అందుకే రాకేష్ ఝున్‌ఝున్ వాలా మరణించినప్పటికీ, వారి కుటుంబ పోర్ట్ ఫోలియోను చాలామంది ఇప్పటికే ఫాలో అవుతుంటారు. ఇప్పుడు పెట్టుబడి బాధ్యతలను ఆయన భార్య రేఖాచూసుకుంటున్నారు. రాకేష్ ఝున్‌ఝున్‌వాలా ఉన్నప్పటి నుంచి పెట్టుబడులు ఎక్కువగా టాటాలకు చెందిన టైటాన్ కంపెనీ షేర్లలో ఉండేవి. అయితే తాజాగా గతవారం చివరిలో టైటాన్ స్టాక్ తన మార్చి త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ప్రకటించింది. దీంతో సోమవారంమార్కెట్లు ప్రారంభం కాగానే టైటాన్ కంపెనీ షేర్లు ఏకంగా 5శాతం క్షీణతను నమోదు చేశాయి. మార్కెట్ అంచనాలను నాలుగో త్రైమాసికంలో కంపెనీ అందుకోవడంతో విఫలం అవ్వడంతో స్టాక్ పతనానికిగురైంది. దీంతో రేఖా ఝున్‌ఝున్‌వాలాకు ఏకంగా నిమిషాల్లోనే రూ.805 కోట్ల భారీ నష్టం వాటిల్లింది. ఆమె పెట్టుబడి సంపద వందల కోట్లలోతగ్గిపోయింది. వివరాల్లోకి వెళితే, మార్చి 31, 2024 నాటికి ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీకి టైటాన్ కంపెనీలో 5.35 శాతం వాటాలున్నాయి. శుక్రవారం మార్కెట్లో టైటాన్ క్లోజింగ్ ప్రైస్ ప్రకారం వీటి మార్కెట్ విలువ దాదాపు రూ.16,792 కోట్లుగా ఉంది. సోమవారం షేర్ ధర పతనం కారణంగా టైటాన్ మార్కెట్ క్యాప్ ఏకంగా శుక్రవారం ఉన్న రూ.3,13,868 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.2,98,815 కోట్లకు పడిపోయింది. సోమవారం ఇంట్రాడేలో టైటాన్ షేర్ ధర 5.18 శాతం మేర క్షీణతతో బిఎస్ఇలో ఒక్కోటి రూ.3,352.25కి పడిపోయింది. టైటాన్ జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాలను పరిశీలిస్తే, జ్యుయెలరీ వ్యాపారంలో కొనసాగుతున్న కంపెనీ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 7శాతం పెరిగి రూ.786 కోట్లకు చేరుకుంది. ఇదే క్రమంలో త్రైమాసికంలో కంపెనీ ఆదాయంవార్షిక ప్రాతిపదికన 17శాతం వృద్ధితో రూ.10,047 కోట్లుగా నమోదైంది. పసిడి, వెండిధరలు విపరీతమైన పెరుగుదల క్రమంలో జ్యుయెలరీ వ్యాపారంలో బలహీనమైన డిమాండ్ వాతావరణం, తీవ్రమైన పోటీ వినియోగదారుల ఆఫర్‌ల కారణంగా ఆభరణాల వ్యాపారం మార్జిన్‌లు తగ్గుదలకు దారితీసినట్లు ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ అభిప్రాయపడింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.